www.prajapaksham.in

# ప్రజాపక్షం

ప్రతి అక్షరం ప్రజల కోసం

7th ANNIVERSARY 22nd October, 2025

PRAJAPAKSHAM ★★★

## శుభాకాంక్షలు

పాఠకులు, ప్రకటనకర్తలు, ఏజెంట్లు, శ్రేయోభిలాషులకు 'ప్రజాపక్షం' దీపావళి శుభాకాంక్షలు.

## సెలవు

దీపావళి సందర్భంగా 'ప్రజాపక్షం' కార్యాలయానికి సోమవారం సెలవు. మంగళవారం పత్రిక వెలువడదు. పునర్దర్శనం బుధవారం.

- ఎడిటర్

సంపుటి 08, సంచిక: 319 | సోమవారం | 20-10-2025 | కరీంనగర్ Published from: Karimnagar, Hyderabad, Khammam, Mahabubnagar పేజీలు: 12+4+8 | వెల రూ. 5.00
















# నాలుగు రోడ్ల కూడలిలో నేటి బాల సాహిత్యం!

సాహిత్యతత్వాన్ని పరిశీలించి చూస్తే ప్రాచీన సాహిత్యంలో బాలసాహిత్య లక్షణాలే అధికం. 'బాల సాహిత్యంలో ఒక కథ, ఆ కథలో పిల్లల మనస్తత్వాని కనుకూలమైన అద్భుత సన్నివేశాలు, చివరి కందులో ఒక నీతి ఉండాలి. దాదాపు మన ప్రాచీన కావ్యాలన్నీ అద్భుత గాథా నిలయాలే. అన్నీ చివరికేదో ఒక నీతిని బోధించేవే. మన ప్రాచీన కావ్యాలను చాలా మటుకు కొద్ది మార్పులతో పిల్లలకు పాఠ్య గ్రంథాలుగా ప్రవేశపెట్టవచ్చు' అంటారు ప్రముఖ సాహితీ విమర్శకుడు నూతలపాటి గంగాధరం (వేకువ మాసపత్రిక, జనవరి మార్చి, 1971). ఇది బాలసాహిత్యం గురించి 1971 నాటికి సాహితీ రంగంలో ఉన్న భావన అయి ఉండవచ్చు. 'ఇంటర్నేషల్ కంపానియన్ ఎన్సైక్లోపీడియా అఫ్ చిల్డ్రన్స్ లిటరేచర్ ప్రకారం బాలసాహిత్య ప్రక్రియ హద్దులు స్థిరంగా ఉండే అవకాశం లేదు. అవి సరిగ్గా కనిపించనంత అస్పష్టంగా ఉంటాయి. ఇందుకు ఉదాహరణగా హారీ పోర్టర్ ధారావాహిక ప్రచురణలు ఉదాహరిస్తుంది ఎన్సైక్లోపీడియా. ఎందుకంటే ఎవరిని అడిగినా హారీ పోర్టర్ నవలలు పిల్లలకోసం అనే చెబుతారు. కానీ, ఆ నవల పెద్దవాళ్లలోనే బహుళ ప్రాచుర్యం పొందింది. దాదాపుగా 1971 నాటికి చందమామ, బాలమిత్ర, బొమ్మరిల్లు బుజ్జాయి వంటి మాసపత్రికలే తెలుగు రాష్ట్రాలలో రాజ్యమేలుతున్నాయి. ఇవి ప్రాసంగికంగా పిల్లల సాహిత్యమని చాలా మంది భావించినా, నిజానికి ఈ మాస పత్రికలకు ప్రధాన పాఠకులు పెద్దవాళ్ళే. వీటిలో కథలు తొంభై శాతం పెద్దల పాత్రలు, సంభాషణలతో నిండి ఉంటుంది. కానీ, నూతలపాటి గంగాధరం అన్నట్టు అద్భుత సన్నివేశాలు, చివరి సన్నివేశంలో నీతి ప్రత్యేకంగా చెప్పకపోయినా చెప్పినట్టుండటం వంటివి బాలసాహిత్య లక్షణాలుగా పరిగణలోకి తీసుకొంటే ఈ పత్రికలు 'బాల సాహిత్యం' కిందికి వస్తాయి. ఇంకా పాత్రల మనస్తత్వం, రసపోషణలో ఆర్ద్రతతో సహా నవరసాల వంటివాటికి ప్రాధాన్యతనిచ్చేవి నాటి పత్రికల్లో కథలు. కథల్లో పాత్రల స్వరూప స్వభావాలు ఆవిష్కారం అయ్యేవి. కథ పండేది. అందుకు కారణం ప్రధాన సాహిత్యంలో అద్భుతమైన కథాకథనం నడిపిన కొడవటిగంటి కుటుంబరావు ఆ పత్రికలోని కథలన్నీ పైన చెప్పిన కథాలక్షణాల పరిధిలోనే నడిపేవారు కాబట్టి.ఆఖరుకు భిన్నప్రాంతాలనుంచి కథలు పంపే రచయితల భాషను కూడ ఆయన సంస్కరించి, కొండకచో కొన్ని తిరగ రాసి చందమామ పుస్తకం/పత్రికంతా ఒక్కరే రాశారా అన్నట్టు సిద్ధం చేసేవారు ప్రతినెలా. దాదాపు అప్పట్లో బాలమిత్ర, బొమ్మరిల్లు కూడ ఇదే సంప్రదాయాన్ని పాటించేవి. అంటే ప్రధాన సాహిత్యంలో ఉండే కథా లక్షణాలన్నీ బాలసాహిత్య కథలకు నాడు వర్తింపజేసే వారు. గేయాలుగా చెప్పినా, పద్యాలుగా చెప్పినా ఒక నాలుగు దశాబ్దాల క్రితం బాలసాహిత్యానికి 'సాహిత్య సౌందర్యం' ఉండేది. కథ చదివిన తరువాత ఆ కథ మనకు చిరకాలం జ్ఞప్తిలో ఉండటం, ఒకరకమైన రసభావన కలిగించి, ఆ భావనను మళ్ళీ శ్రోతలకు, బంధు మిత్రులకు చెప్పుకొనేట్లు ఉండేవాకథలు. ముఖ్యంగా చందమామ మాసపత్రిక కథలు తెలుగు నాటను ఒక ఊపు ఊపై అంటే ఆశ్చర్యమేమీ లేదు. చందమామలో, బాలమిత్రలో, బొమ్మరిల్లులో కథలు ప్రాచీన సాహిత్యంలోలా, పంచతంత్రంలోలా జంతువుల చుట్టూ, దయ్యాల చుట్టూ, రాజుల చుట్టూ పరిభ్రమిచడం ఎక్కువగా ఉండేవి. నేటికీ ఆ సంప్రదాయమే కొనసాగుతున్నది. పురస్కారాలు కూడా ఇటువంటి కథల పుస్తకాలకే ఎక్కువ వస్తున్నాయి.

ఈ పత్రికలలోనే కాకుండా, ఇతర వార, మాస పత్రికలలో కూడా మునిమాణిక్యం నరసింహారావు (నాన్నా, పులి వచ్చింది), తల్లావఝుల శివశంకర శాస్త్రి (గాదె), కొప్పరపు నారాయణ మూర్తి (ఇవేం చదువులు) వంటి వారు పిల్లలే ఇతివృత్తంగా కథలు రాశారు. అవి కూడా 'బాలసాహిత్యం' కిందికే వస్తాయి. తల్లిదండ్రులు, అధ్యాపకులు, విద్యార్థుల సమస్యలు త్రికోణం నేపథ్యంలో వస్తున్న కథలు నేటికీ తక్కువే. ఇది నేటి బాలసాహిత్యంలో కొట్టొచ్చినట్టు కనపడే పెద్ద లోపం. నేడు కేంద్ర సాహిత్య అకాడమి 'బాలసాహిత్య' పురస్కారానికి 9 నుంచి 16 సంవత్సరాల లోపు పిల్లలకు వర్తించే కథల, గేయాల, పద్యాల, నవలా పుస్తకాలనే పరిగణలోకి తీసుకొంటున్నది. అంటే కేంద్రస్థాయిలో బాలసాహిత్యానికి ఒక వయో పరిమితి నిర్ణయించినట్టు కనబడుతుంది. ప్రత్యేకించి చెప్పకపోయినా ఈ వయోపరిమితి పెట్టటం రచయితల రచనలు ఈ వర్గాన్ని ఎంచుకొనే ఉండాలని శాసించినట్టే ఉంది. కానీ, వాస్తవ పరిస్థితి వేరు. తెలుగు రాష్ట్రాలలో రెండు రాష్ట్రాలు కలిపి సుమారు 200కు పైగా బాల సాహితీ రచయితలున్నారు. వీరిలో కొందరు ఇప్పటికే దాదాపు వేయి కథలు రాసున్నారు. 70వ దశకంలో చందమామ, బాలమిత్ర, బొమ్మరిల్లు, ఆ తరువాత వచ్చిన 'పాఠశాల', 'మా బడి' వంటి పత్రికల నుంచి నేటి వరకూ ఉన్న ప్రతి పత్రికకు వారు రాశారు, రాస్తున్నారు. ఇందులో అన్ని వయస్సుల పిల్లల కథలున్నాయి. వీరిలో కొంతమంది ప్రధాన సాహిత్యం కథలు, వ్యాసాలూ రాస్తూనే బాలసాహిత్యం కూడ రాస్తున్నారు. కొందరు బాలసాహిత్య వేత్తలు గేయాలు, పద్యాలు, కొందరు కథలు, గేయాలు వంటి రెండు లేక మూడు ప్రక్రియల్లో బాలసాహిత్య రచయితలుగా ప్రసిద్ధులు. అన్నింటికీ మించి కొందరు బాలసాహిత్యంలో నవలలూ రాస్తున్నారు. కలువ కొలను సదానందతో ఆరంభమైన ఈ ద్వంద సృజన చంద్రశేఖర ఆజాద్ వరకూ అప్రతిహతంగా సాగుతూనే ఉంది. వీరిద్దరికీ కేంద్ర సాహిత్య అకాడమీ బాలసాహిత్య పురస్కారాలు లభించాయి. మాచిరాజు కామేశ్వర రావు, సంగంభట్ల రామకృష్ణయ్య, డా ఎంఎం హరికిషన్, డా.గంగిశెట్టి శివకుమార్, డా నారంశెట్టి ఉమామహేశ్వర రావు, ఆర్సి కృష్ణ స్వామి రాజు వంటి అనేకమంది బాలసాహిత్య కారులు నవల, కథలు రెండూ రాసి ఉన్నారు. విజయ శేఖర రెడ్డి, కూచిమంచి నాగేంద్ర, కెవి లక్ష్మణ రావు, కృష్ణా రావు, కళ్లేపల్లి ఏడుకొండలు, కళ్లేపల్లి తిరుపతి రావు లాంటివారు కథారచనలో అందవేసిన చేయి. బాల సాహిత్య పురస్కారగ్రహీత చదువులబాబు కథలు, కళ్లేపల్లి ఏడుకొండలు గేయాలు రెండింట ఉన్నారు.

బాలసాహిత్య రంగంలో రచయిత్రులకేమీ కొదువలేదు. రమణమ్మ, ఆకెళ్ళ సుబ్బలక్ష్మి, పురిమళ్ళ సునంద, కన్నెగంటి అనసూయ, డి సుజాతాదేవి, కే.వి. సుమలత ఇలా ఎందరో రచయిత్రులు అద్భుత రచనలు చేస్తున్నారు. వీరిలో కన్నెగంటి అనసూయ, డి సుజాతాదేవి గార్లకు కేంద్ర సాహిత్య బాల సాహిత్య పురస్కారం లభించింది. ఇదిలా ఉంటే ఇవాళ బాలసాహిత్య పరిధిని విస్తృతం చేస్తూ కొందరు బాలసాహితీ వేత్తలు నూతన ప్రక్రియలు, మార్గాలు కూడా అన్వేషించారు. అందులో ఒకటి 36 ఏళ్ల వయస్సు పరిమిత అక్షర జ్ఞానం ఉండే పిల్లలకు కోసం ద్విత్వాక్షరాలు లేకుండా కథలు, గేయాలు సృజిస్తున్నారు. ఇందుకోసం కొంతమంది ఉపాధ్యాయులు ప్రత్యేక కార్య శాలలు కూడా నిర్వహిస్తున్నారు. కొందరు బాలసాహిత్య రచయితలు అటు 38 సంవత్సరాల లోపు పిల్లలకు కథలు, ఇటు 9 నుంచి 16లోపు పిల్లలకూ కథలు సృజిస్తున్నారు. చొక్కాపు వెంకట రమణ అయితే ప్రత్యేకంగా రూపొందించిన కార్డులద్వారా నిముషానికి ఒక బాలల కథ చెప్పే ఒక ప్రక్రియ బహుళ ప్రచారంలోకి తెచ్చారు. బాలసాహిత్యంలో చొక్కాపు రమణ కృషికి 2015లో ఆయనకు కేంద్ర సాహిత్య అకాడమీ 'బాలసాహిత్య' పురస్కారం ఇచ్చి సన్మానించింది. ఇక్కడ ప్రధాన సమస్య ఏమిటంటే 3 నుంచి 8 సంవత్సరాల పిల్లల సాహిత్య సృజన (గేయాలు, పద్యాలు, కథలు) చేస్తున్న వారికి ఏ గుర్తింపు ఉండదు. ఈ ప్రక్రియలో కొంతమంది ఉపాధ్యాయులు శిక్షణ పొందుతూ, అద్వితీయంగా ముందుకు సాగుతూ పుస్తకాలను ప్రకటిస్తున్నా అవి పాఠ్యాంశాలుగానే ప్రభుత్వం, అకాడమీలు పరిగణించే ప్రమాదం పొంచి ఉంది. అయితే ఈ విధమైన కథా సృజన తెలంగాణాలో విస్తృతంగా ఉంది. పత్తిపాక మోహన్, గరిపిల్ల అశోక్, పెందోట వెంకటేశ్వర్లు, వడ్డేపల్లి వెంకటేష్ (ఈయన చిత్రకారుడు, బాలసాహిత్య రచయిత), గద్వాల సోమన్న, ఆంధ్రాలో కిలపర్తి దాలినాయుడు వంటి వారు చాలా తీవ్రంగా 3 నుంచి 8 మధ్య పిల్లలకు చిట్టి చిట్టి కథలు, గేయాలు సృజించే వారిలో ఉన్నారు. అయితే ద్విత్వాక్షరాలు లేకుండా 3 నుంచి 8 వయస్సు పిల్లలకు కథలు, గేయాలు రాసి చదివించటం, రాయించటం శాస్త్రీయమన్నదే ప్రధాన చర్చ. ఎందుకంటే ఏ భాషైనా ముందు మాటలు వినటం ద్వారానే మనిషికి నేర్చుకోవటం ఆరంభం అవుతుంది. మనం పసిపిల్లలతో మాటాడే మాటల్లో ద్విత్వాక్షరాలు లేకుండా మాట్లాడగలమా? అలా చేయటం 'వినటం', ఆ తరువాత 'మాట్లాడటం' అని చెప్పే 'లాంగ్వేజ్ లెర్నింగ్ థియరీ'కి విరుద్ధం కాదా? దాదాపుగా మన తెలుగు నాట సాధారణ గృహిణి తన పసికందులతో ప్రేమతో మాట్లాడుతూ, పిల్లలతో తమకం చెందుతూ 'ద్విత్వాక్షరాలను', 'సంయుక్తాక్షరాలను' లేకుండా మాట్లాడుతుందని, భావించ గలమా? ఇరుగు పొరుగూ కూడా అలా మాట్లాడగలుగుతారా? అయినా ఈ రంగంలో ప్రయత్నం ఆరంభమైంది. అది ఎంతవరకూ సహజం, సాధ్యం అన్నది తరగతిగది, ఇల్లు వేదికగా నిరూపించాల్సి ఉంది. ఇక బాల సాహిత్యంలో ఇటీవల వచ్చిన కొత్త పోకడ ఏమిటంటే పాఠశాల పిల్లలతో కథా రచన చేయించి, ఆ కథలను పుస్తకంగా, సంపుటిగా తేవటం. పిల్లలో సృజన అదంతట అదే రావాలన్నది ఒకప్పటి మాట. ఇప్పుడు పాఠ శాలలో పనిచేస్తున్న బాల సాహిత్యవేత్తలు, తమ తరగతి పిల్లలతో కథలు రాయించి, పత్రికలకు పంపిస్తున్నారు. అంతటితో ఆగక ఆ కథలను సంపుటాలుగా వేయించి మార్కెట్లోకి వదులుతున్నారు. ప్రధాన రచయితలుగా 70 ఏళ్ళనుంచి కథలు, గేయాలు, పద్యాలు రాస్తున్న రచయితలు రెండు రాష్ట్రాలలో వందల్లో ఉంటే, ఇప్పుడు ఈ పాఠశాల పిల్లలుకూడా పుస్తకాలు వేసి, పోటీలలో పాల్గొంటే బాలసాహిత్య విస్తృతి ఏ పరిధికీ, నిర్వచనానికి అందకుండా మరీ జఠిలమవుతుందేమో! నేడు ఉపాధ్యాయుడే తన విద్యార్థి రాసిన కథల సంపుటితో పురస్కారానికి పోటీపడే పరిస్థితి వస్తే ఈ ఆదర్శం ఎలా పరిణమిస్తుంది? కథ అనేది ఒక సామాజిక ప్రక్రియని దానిలో సమాజం, మనస్తత్వ శాస్త్రం, రసపోషణ (లిటరరీ ఏస్థెటిక్స్) కూడ ఉంటాయని ఆ వయస్సు వారికి అవగాహన ఉంటుందా? ఏది ఏమైనా బాలసాహిత్య కథా విస్తృతి అనియంత్రితంగా పెరిగిన మాట వాస్తవం. అయినా, శాస్త్రీయత సాధించటంలో ఇంకా చర్చలు మొదలు కాలేదు. ఆ విధంగా అది ఇంకా నాలుగు రోడ్ల కూడలిలోనే ఉందన్నది వాస్తవం.

**– ఆచార్య డా.కొప్పరపు నారాయణమూర్తి**
**7671909759**

# సాహితీ వీరాంగన ఇస్మత్ చుగ్తాయ్



సామాజిక రుగ్మతలపై ఆలోచనల అగ్ని నెగళ్లు వెలిగించిన సాహిత్య వీరాంగన ఇస్మత్ చుగ్తాయ్ (21 ఆగస్టు 1915–24 అక్టోబర్ 1991). ఉర్దూ సాహిత్యంలో ఆ పేరు ఒక విప్లవం. ఆమె కథలు, నవలలు, వ్యాసాలు సాహిత్య రూపంలో ఎగసిపడిన విప్లవ జ్వాలలు. మహిళల ఆలోచనలు, అభిరుచులు, కోరికలు, వారి వ్యక్తిత్వం గురించి మాట్లాడటమే ఒక పాపంలా ఉన్న కాలంలో ఆమె ప్రతి అక్షరం అంధకారాన్ని చీల్చిన వెలుగైంది. ఆమె రాసిన ప్రతి వాక్యం ఒక నిర్భీతి ప్రకటన. ఆమె కలం స్త్రీని కేవలం తల్లి, భార్య లేదా గృహిణిగా కాకుండా స్వతంత్ర ఆలోచనతో ఉన్న మనిషిగా చూపింది. అందుకే ఆమెను ఉర్దూ సాహిత్యంలో 'స్త్రీ స్వాతంత్ర్య స్వరం' అని పిలుస్తారు. ఇస్మత్ బదాయూన్ (ఉత్తర ప్రదేశ్)లో జన్మించింది. ఒక సంస్కారవంతమైన ముస్లిం కుటుంబంలో పెరిగింది. కానీ ఆ కుటుంబంలోని స్త్రీల స్థితి, సామాజిక కట్టుబాట్లు ఆమె మనసులో తిరుగుబాటును నింపాయి. చిన్నప్పటి నుంచే ఆమెకు చదువు మీద ఆసక్తి. ఆమె మొదటగా బిఎ, బిఇడి పూర్తి చేసినముస్లిం మహిళల్లో ఒకరు. విద్యే ఆమెను మానసికంగా బలంగా నిలబెట్టింది. 'చదువుకున్న మహిళ ప్రపంచాన్ని భయపెట్టుతుంది, ఎందుకంటే అప్పుడు ఆమె మౌనంగా ఉండ లేదు' అంటారు ఇస్మత్. చిన్నతనంలోనే కలం పట్టిన ఆమె, ఏనాడూ వెనుదిరిగి చూడలేదు. ఎవరికీ భయపడ లేదు. తన అభిప్రాయాలను ప్రకటించడంలో ఎన్నడూ వెనకడుగు వేయలేదు. ఉర్దూ సాహిత్యంలో ప్రగతిశీల ఉద్యమం చెలరేగిన కాలం కావడంతో, ఆమెలో కూడా 'సాహిత్యం సామాజిక మార్పుకు ఆయుధం కావాలి' అనే ఆలోచన చిగురించింది. ఆ ఆలోచనే ఆమెకు మార్గదర్శకమైంది. ఆమె రచనల్లో 'లిహాఫ్' కథ ఉర్దూ సాహిత్యంలో అగ్నిబాంబులా పేలింది. ఈ కథలో ఒక బాలిక కళ్లలోంచి ఒక ఉన్నత కుటుంబ స్త్రీ జీవితాన్ని చూపించింది. ఆ కథలో సమాజం దాచిపెట్టిన స్త్రీల లైంగిక నిరాశ, ఆత్మహీనత, మహిళా అనుబంధం గురించి వివరించింది. చాలా మంది ఆమెను అశ్లీల రచయిత్రిగా ముద్ర వేశారు. కేసులు నమోదయ్యాయి. కానీ, కోర్టులో కూడా ఆమె తన వాదనను బలంగా వినిపించింది. ఏ ఒక్క అక్షరాన్నీ మార్చేది లేదని స్పష్టం చేసింది. 'నేను నిజం రాసాను. అది మీకు అసౌకర్యంగా ఉంటే, అది మీ సమస్య, నా దోషం కాదు' అని తెగేసి చెప్పింది. ఆమె కేసు గెలిచింది. అసంబద్ధమైన సంప్రదాయాలపై ఆమె ఆలోచన నెగ్గింది. యావత్ మహిళా లోకం విజయోత్సవం జరుపుకుంది. మహిళలకు తమ శరీరంపై హక్కు ఉందనే అభిప్రాయాన్ని ఉర్దూ సాహిత్యంలో తొలిసారి వ్యక్తం చేసిన ఘనత ఇస్మత్కే దక్కుతుంది. ఆమె రచనలు కేవలం లైంగికత గురించి కాదు. అవి స్త్రీ మనస్సు, గౌరవం, సామాజిక బంధనాలపై ఒక లోతైన అధ్యయనం. ప్రతి రచనలోనూ స్త్రీ మానసిక స్వేచ్ఛ కేంద్రంగా ఉంటుంది. మగవారి ఆధిపత్యం, పితృస్వామ్యం, వర్గ భేదాలు, మత కపటత వంటి దుర్మార్గాలను ఆమె ఎదిరించింది. నిలదీసింది. ప్రశ్నించింది. 'లిహఫ్', 'తెఢ్రీ లకీర్', 'గౌరవ్' తదితర రచనల్లో ఆమె జీవితంలోని అనుభవాల తోపాటు, స్త్రీలపై ఉన్న అన్యాయం, సామాజిక ద్వంద్వ నీతులు అన్నీ స్పష్టంగా కనిపిస్తాయి. సజ్జాద్ జహీర్, అహ్మద్ అలీ, మున్షీ ప్రేమ్చంద్, కృష్ణచందర్, రాజేంద్ర సింగ్ బేడీ వంటి ప్రగతిశీల రచయితలతో కలిసి ఇస్మత్ పనిచేసింది. వీరంతా సాహిత్యాన్ని సామాజిక బాధ్యతగా చూసిన వారే. అనేకానేక వేదికలపై ఇస్మత్ అణగారిపోతున్న మహిళల పక్షాన నిలిచింది. అణచివేతలకు గురవుతున్న మహిళల స్వరంగా ప్రతిధ్వనించింది. ఆమె నిర్భయత్వం ప్రతి రచనలోనూ పాఠకులను పలకరిస్తుంది. ఆమె భాష, దుస్తులు, ఆలోచనలు.. అన్నీ మత పరిధులను దాటాయి. కపటత్వం తెలియదు కాబట్టి, నిష్కర్షగా మాట్లాడేది. కేవలం రచయిత్రిగానే ఆగిపోకుండా, ఆమె సినిమా రంగంలోకి కూడా అడుగుపెట్టారు. స్క్రీన్ రైటర్గా పనిచేశారు. భర్త షౌకత్ హుసైన్ కైఫీతో కలిసి అనేక చిత్రాల్లో పనిచేశారు. 1980 దశకంలో ఆమె ఆరోగ్యం క్షీణించింది. కానీ కలం ఆగలేదు. ఆమె చివరి రచనలు జీవితంపై ఉన్న నిరాశ, అనుభవాల తాత్వికతను ప్రతిబింబించాయి. 1991లో ఇస్మత్ మరణించింది. కానీ ఆమె కలం నుంచి జాలువారిన రచనలు ఇప్పటికీ ప్రేరణనిస్తునే ఉంటాయి. అవి మహిళా స్వరానికి ప్రతీకలుగా, ధైర్య తరంగాలుగా గోచరిస్తాయి. తమ కోరికలను గురించి రాయడానికి మహిళల్లో ఉన్న భయాన్ని ఆమె తుడిచివేసింది. సామాజిక వాస్తవాలను చూపించింది. భారతీయ సమాజంలోని వర్గ, మత, లింగ వివక్షలను ఆమె రచనలు బహిర్గతం చేశాయి. రచనా భాషలో నూతనత్వాన్ని ప్రవేశపెట్టింది. పుస్తక భాష కాకుండా మాట్లాడే భాషలో రాయడం ఆమె ప్రత్యేకత. సాహిత్యంలో స్త్రీ దృక్కోణానికి ఇస్మత్ దారి చూపింది. ఆమె రచనలు తర్వాతి తరాల రచయిత్రులకు ప్రేరణనిస్తున్నాయి. ఆమె ప్రస్తావించిన స్త్రీ స్వేచ్ఛ, లైంగికత, సామాజిక పక్షపాతం వంటి ఎన్నో రుగ్మతలు ఇప్పటికీ సమాజంలో ఉన్నాయి. 'సమాజం స్త్రీకి తగిలించిన బంధనాల వెనుక భయం దాగి ఉంది. ఆ భయాన్ని స్త్రీలు గుర్తించగలిగితే, ప్రపంచం మారుతుంది' అనే ఆమె అభిప్రాయం అక్షర సత్యం. ఇస్మత్ ఒక సాహిత్యకారిణి అనే చట్రానికి పరిమితం చేయడం అసాధ్యం. అమె అంతకంటే ఎంతో ఎక్కువ. ఆమె ఆలోచనలు.. రచనలు రగిలించిన అగ్ని ఇప్పటికీ స్త్రీల మనసుల్లో వెలుగుతునే ఉంది. భయంలేకుండా రాయడం, ఆలోచించడం, జీవించడమే అసలైన స్వాతంత్ర్యంగా ఇస్మత్ స్పష్టం చేసింది. సాహితీ ప్రపంచంపై తనదైన ముద్ర వేసింది.

**– సత్యశ్రీ**

ఈ వారం కవితలు

## దీపావళి కాంతులు

చెడుపైన మంచి గెలిచిన రోజు
అజ్ఞానాంధకారాన్ని తొలిగిస్తూ
జ్ఞాన కాంతులు విరజిమ్మే దీపాలు
విజయానికి సంకేతమౌతూ
కాకరపువ్వొత్తులు వికసించే రోజు
నింగిని తాకుతూ చీకటిని చీల్చి
గెలుపు వెలుగుల ఆకాశబాణాలు
హర్షిస్తూ అలంకారమైన రోజు

అసుర సంహారంతో భువిని కాపాడి
ధర్మాన్ని గెలిపించిన దివ్యమైన రోజు
ముంగిళ్ళు ముగ్గుల హంగులతో
చిరు దివ్వెల కాంతి పుంజములతో
లక్ష్మి నడయాడే శుభ గడియల రోజు
కోవెలలో కొండంత భక్తి పారవశ్యం
సంగీత నాదమై నర్తించే రోజు



సాంప్రదాయపు పొంగుల పరవళ్ళుతో
దేదీప్యమానంగా అలరారే రోజు
కామ క్రోధ లోభ మోహ మద మచ్చరాన్ని
విజ్ఞానపు ఖడ్గంతో ఖండిస్తూ
మానవతకు పురుడు పోసే మంచి రోజు
రాక్షసత్వాన్ని తరిమి కొడుతూ
ఆత్మ శుద్ధికి అంకురార్పణం చేసే
అసలు సిసలైన చక్కటి రోజు

దీపావళి విజయ కాంతులు
ఆహ్లాదకరమైన జీవిత గమనానికి
బాటలు వేస్తూ ధైర్యాన్ని కలిగించే రోజు
ఈ నరకచతుర్దశి లోకానికి ఒక పాఠం
రాక్షసుల పాలిట గుణపాఠం
మనలో మలినమనే చెడును తుంచి
జీవన జ్యోతిగా వెలిగే దీపావళి రోజు

**– నరెద్దుల రాజారెడ్డి**

## ముసలవ్వ

బుర బుర పండిన పండు
పిల్లకాయల కోసం పరితపిస్తున్నది
ఎండిన ఆకు
వెన్నుపూస వంగి పోయి
బొక్కలు చీకిపోయి
నరాలు తేలినా
కన్న బిడ్డల కడుపు విచారిస్తున్నది

వయసు భారమై
కడుపుల పేగులు కాటికైనా
నొప్పుల రాగాలు పలికినా
బిడ్డల మీదే పానమంతా

ఆకాశమంత ప్రేమను
కోడిగుడ్డంత అన్నంగా కలిపి
గోరు ముద్దలు పెట్టిన అవ్వ
గోటితో విసిరే నాలుగు గింజల కోసం
ఎదురుచూస్తున్నది



అవ్వంటే....
ఇంటి పెద్ద దర్వాజా
కూరాటి కుండ
పెద తాంబాలం
అవ్వను మరిస్తే
ఇల్లు మబ్బుమబ్బే..

**– బొల్లం బాలకృష్ణ**

# గజ్జెల మల్లారెడ్డిపై 'మోనోగ్రాఫ్'

తెలుగు అభ్యుదయ కవులలో రెండవ తరం కవి, గేయానికి గజ్జెకట్టి ఆడించిన కవి, శంఖారావం, మల్లారెడ్డి గేయాలు, చంద్రహాసం వంటి అభ్యుదయ కావ్యాలు రాసినకవి, మాటకచేరి, అక్షింతలు అనే కాలమ్స్ రాసిన పాత్రికేయ రచయిత, అభ్యుదయ రచయితల సంఘం పునర్నిర్మాణంలో కృషిచేసిన కవి, కమ్యూనిస్టు పార్టీ నిర్మాణంలో చురుకుగా పనిచేసినక్రియాశీలి, అనేక పత్రికలకు సంపాదకుడు, డా.గజ్జెల మల్లారెడ్డి మీద కేంద్ర సాహిత్య అకాడమీ ప్రచురణ కోసం రాచపాలెం చంద్రశేఖర రెడ్డి రచించిన 'మోనోగ్రాఫ్' ఇప్పుడే విడుదలైంది. 142 పేజీల ఈ పుస్తకం వెల 100 రూపాయలు. ఇది అమెజాన్ లభిస్తుంది. మల్లారెడ్డిని తలచుకోగానే 'తెలుగు నాట భక్తి రసం తెప్పలుగా పారుతోంది. డ్రైనేజీ స్కీములేక దేంజరుగా మారుతోంది' అనే ఖండిక గుర్తుకు వస్తుంది. మనస్సాక్షి పేరుతో ఆయన స్వీయచరిత్ర చదివితే ఆయన జీవితం పోరాటం అర్థమౌతుంది. చెరబండరాజు లాగే మల్లారెడ్డి కూడా వందేమాతరం కవిత రాశారు. నిర్మొహమాటం ఆయన లక్షణం. సమకాలీన రాజకీయాలను కరుకుగా కవిత్వీకరించడంలో మల్లారెడ్డి గారు ఆరితేరినవారు. నిర్మొహమాటమి ఆయన జీవలక్షణం. ఆయన భాషా సంపద ఆయన సొంతం. ఆయన అవసాన దశలో ఆరోగ్య సమస్య వచ్చింది. ఆ సమయానికే రష్యాలో వామపక్ష ప్రభుత్వం పడిపోయింది. ప్రపంచీకరణ ప్రపంచాన్ని చుట్టుముట్టింది. కల్తీలేని భౌతికవాదిగా బతికిన మల్లారెడ్డి అవసాన దశలో ఆధ్యాత్మికవాదిగా మారారు. వివేకానందుని కవితలను యతిగీతిగా అనువదించారు. గౌతమ బుద్ధుని ధమ్మపదంను అనువదించారు. మఖ్దూం ఉర్దూ కవితలను కూడా అనువదించారు.

## చదవాల్సిన పుస్తకం


# విజ్ఞాన గవాక్షాలు... 'చందమామ' కథలు




బాల సాహిత్యానికి పునాదులు వేసిన పుస్తకాల్లో ''చందమామ'' ది అగ్రస్థానం. ఈ మాస పత్రిక గురించి తెలియని వారు అరుదు. అందులోని కథలు ఎన్నో విధాలుగా నిజ జీవితంలో ఉపయోగపడతాయి. 'చందమామ' ఒక పిల్లల పత్రికగా 1947 జూలైలో మొదలయింది. ఈ పత్రికలో కథలు సరళమైన, ఆకట్టుకునే భాషలో ఉంటాయి. మంచితనం, నీతి, నిజాయితీ వంటి విలువలను ప్రదర్శిస్తాయి. ఆదర్శవంతమైన జీవితానికి మార్గం చూపెడతాయి. ఈ కథలు పిల్లలకు కూడా అర్థమయ్యే విధంగా, చిన్న చిన్న పదాలు, సరళమైన వాక్య నిర్మాణంతో ఉంటాయి. 'చందమామ'లో బేతాళ కథలది ప్రత్యేక శైలి. ఇందులో విక్రమార్కుడు శవాన్ని భుజాన వేసుకుని వ్యాకరణాత్మక కథలు చెప్తూ, ప్రతిప్రశ్నకు జవాబు చెప్పలేకపోతే శిక్షలు తప్పవు అన్న గిష్టముతో కథలు కొనసాగేవి. ఈ కథలు పిల్లలకు మంచి శైలి పరిచయం చేయడమే కాకుండా, ఆలోచనాత్మక ప్రశ్నలతో వారి మేధస్సును ప్రేరేపిస్తాయి. పురాణాలు, ఇతిహాసాల నుంచి అరేబియా కథలు, సింధ్ బాద్ సాహస యాత్రల వరకు బహుముఖంగా విస్తరించాయి. రంగులలో అద్భుతమైన బొమ్మలు, కథా మళ్లింపు ధారావాహికలుగా పాఠకుల ఆసక్తిని కొనసాగించేవి. పిల్లలకి మంచి భాషా పరిజ్ఞానం, అనేక ప్రజ్ఞాపూర్వక విలువలను అందించిన పత్రికగా 'చందమామ'ను పేర్కొంటారు. ఈ కథలు పిల్లలలో ఊహాశక్తి, నీతి బుద్ధిని పెంపొందించడంలో, మంచీచెడు గురించి అవగాహన ఇవ్వడంలో కీలకపాత్ర పోషించాయి. కాబట్టి 'చందమామ' కథలు అనేకాక సాంకేతిక మార్పుల మధ్య కూడా, ఒక సాంస్కృతిక దివిటీగా నిలిచి, వెలుగులు పంచుతాయి. గతంలోనే కాదు.. ఇప్పుడు కూడా 'చందమామ' కథల ఆవశ్యకత ఎంతో ఉంది. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, టెక్నాలజీ ఆధారిత వినోదాలు పెరిగినా, పిల్లలు మానవీయ విలువలు, నీతులు నేర్చుకోవడానికి, ఆలోచనాత్మక అభివృద్ధికి ఈ కథలు కీలక పాత్ర పోషిస్తాయి. 'చందమామ' కథలు పిల్లలకు సరళమైన, ఆసక్తికర భాషలో సంస్కారాన్ని నేర్పిస్తాయి. సాంస్కృతిక విలువలను అందిస్తాయి. ఇవి వారి ఓర్పు, సృజనాత్మకత, మంచితనాన్ని పెంపొందించేందుకు సహాయపడతాయి. మరోవైపు, ఆధునిక జీవనశైలిలో భారతీయ సంప్రదాయాలు, పురాణాలు, ఇతిహాసాలు మరింత దూరంగా పోతున్నా, 'చందమామ' కథలు గత వైభవాన్ని, ఘనమైన విలువలను పిల్లలకు చేరవేస్తూ, వాటిని సంరక్షిస్తున్నాయి. ఆన్లైన్, వీడియో ఆధారిత వినోదం లోపల సాంస్కృతిక భావాలను నిలుపుకోవడానికి ఈ కథలు వంతు సాయం చేస్తాయి. పిల్లల్లో మానవత్వం, న్యాయం, ధైర్యం వంటి విలువలను అంకురార్పణ చేయటం, భవిష్యత్ తరాలకు సాంస్కృతిక వారసత్వం అందజేయటం, మానసిక వికాసానికి దారి చూపటం వంటి కారణాలతో, ఈ తరంలో వీటి ఆవశ్యకత ఎంతో ఉంది. పిల్లల మానసిక, సాంస్కృతిక దిశలో సమతౌల్యాన్ని 'చందమామ' కథలు అందిస్తాయి. పిల్లల జీవితంలో మంచి మార్గదర్శకంగా నిలిచే ఈ కథల ప్రాముఖ్యం ఈ సమాజంలో ఇంకా మరింత పెరిగింది. 'చందమామ' కథల ద్వారా పిల్లలకు అనేక ప్రయోజనాలు లభిస్తాయి. ఇవి పిల్లల భాషా సామర్థ్యాన్ని పెంపొందించడంలో సహాయపడతాయి. 'చందమామ' కథలు సులభమైన, అందమైన తెలుగు భాషలో ఉంటాయి కాబట్టి, పిల్లలు చక్కటి భాషా పరిజ్ఞానం పొందగలుగుతారు. 'చందమామ' కథలు మంచి నీతి, నైతికతను అందిస్తూ పిల్లల మనస్తత్వంలో సానుకూల మార్పులు తీసుకొస్తాయి. ఈ కథలు మనసు, ధైర్యం, నిజాయితీ, సత్యం వంటి విలువలను ప్రభావవంతంగా బోధిస్తాయి. 'చందమామ' కథలు పిల్లల ఊహాశక్తి, సృజనాత్మకతను ప్రేరేపిస్తూ, వారి మేధస్సును వెలుగులోకి తీసుకొస్తాయి. కథలోని పాత్రలతో మమేకమవుతూ, పిల్లలు కథలు ద్వారా కొత్త దిక్కులు, ఆలోచనలు అభివృద్ధి చేసుకుంటారు. చివరగా, 'చందమామ' కథలు పిల్లల్లో సామాజిక విలువలు, సాంస్కృతిక భావాలను నేర్చుకోవడం ద్వారా వారి వ్యక్తిత్వాన్ని సమగ్రంగా పెంచుతాయి. దైనందిన జీవితంలో మంచి నిర్ణయాలు తీసుకోవడానికి ఉపకరిస్తాయి. ఈ విధంగా 'చందమామ' కథలు పిల్లల బోధనా, మానసిక, సాంస్కృతిక వికాసాలకు కీలకమైన వనరు అవుతున్నాయి. ఇంతటి అద్భుత చరిత్రగల 'చందమామ' కథల ఐదు సంకలనాలను నవచేతన పబ్లిషింగ్ హౌస్ ప్రచురించింది. మార్కెట్లో ఉంది. ఇలాంటి పుస్తకాలను ఆదరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

### బొమ్మలతో భాగవత కథ..

భాగవతంపై పట్టుగల ఇద్దరు ప్రముఖ తెలుగు రచయితలు, దాశరథి కృష్ణమాచార్య, డాక్టర్ సి. నారాయణ రెడ్డి కలిసి పిల్లల కోసం రాసిన 'బొమ్మల బాల భాగవతం' ఏ తరంవారికైనా చదవాల్సిన పుస్తకం. చాలకాలంగా ఎన్నో పురాణాలు, ఇతిహాసాలు మాదిరిగానే భాగవతాన్ని కూడా ఎవరికి వారు ఇష్టం వచ్చినట్టు మార్చేస్తున్నారు. హాలీవుడ్ సినిమాలను పోలిన అభూత కల్పనలతో, భావగత స్వరూపాన్ని మార్చేస్తున్నారు. ఫలితంగా ఏది నిజమో, ఏది అబద్ధమో తెలియని పరిస్థితి. కొన్ని దశాబ్దాగా జరుగుతున్న ఈ దుర్మార్గానికి తెరవేయాల్సిన అవసరం ఉంది. భాగవతంలో ఉన్న విషయాలను యథాతథంగా అందించాల్సిన బాధ్యత రచయితలపై ఉంది. అలాంటి కీలక బాధ్యతను దాశరథిగా అందరికీ సుపరచితుడైన దాశరథి కృష్ణమాచార్య, సినారెగా సుప్రసిద్ధుడైన సి.నారాయణ రెడ్డి తమ భుజాలపై వేసుకున్నారు. పిల్లలను దృష్టిలో ఉంచుకొని, వారికి వాస్తవాలను సులభంగా అర్థమయ్యే భాషలో రాశారు. బొమ్మలు కూడా జత కలవడంతో, ఈ పుస్తకం ప్రత్యేకతను సంతరించుకుంది. కథా ప్రారంభం, పరీక్షిత్తుకు మరణ శాపం నుంచి మొదలై గజేంద్ర మోక్షం కథతో ముగిసే ఈ పుస్తకం ప్రతి ఒక్కరూ చదవడమేకాదు, తమ పుస్తకాలయాల్లో భద్రంగా దాచుకోవాలి. భావి తరాలకు అందించాలి.




ప్రతులకు

**నవచేతన పబ్లిషింగ్ హౌస్ గిరిప్రసాద్ భవన్, బండ్లగూడ (నాగోల్) జిఎస్ఐ (పోస్ట్), హైదరాబాద్: 500068. (నవచేతన బుక్ హౌస్ అబిడ్స్, సుల్తాన్ బజార్, బండ్లగూడ (నాగోల్) హైదరాబాద్, హన్మకొండ, కరీంనగర్, నల్లగొండ, ఖమ్మం శాఖల్లోనూ లభిస్తుంది).**




www.prajapaksham.in

# ప్రజాపక్షం

ప్రతి అక్షరం ప్రజల కోసం

PRAJAPAKSHAM ★★★




సంపుటి 08, సంచిక: 319 | సోమవారం | 20-10-2025 | కరీంనగర్ Published from: Karimnagar, Hyderabad, Khammam, Mahabubnagar పేజీలు: 12+4+8 | వెల రూ. 5.00

## ఎమ్మెల్యేగా పోటీ చేసే వయస్సు

# 21 ఏళ్లకు తగ్గించాలి



### అందుకు రాజ్యాంగం సవరణచేయాల్సిన అవసరం ఉంది

- ఈ విషయమై త్వరలో శాసనసభలో తీర్మానం చేస్తాం
- పార్లమెంట్ ఎన్నికల తరహాలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లోనూ బిజెపి, బిఆర్ఎస్ కుట్ర
- రాజీవ్‌గాంధీ సద్భావన యాత్ర సంస్మరణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- సల్మాన్ ఖుర్షీద్‌కు రాజీవ్‌గాంధీ సద్భావన అవార్డు ప్రదానం

### తప్పులకు తావివ్వొద్దు

శిక్షణ పొందిన సర్వేయర్లకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హెచ్చరిక

భూ యజమానుల హక్కులు కాపాడాలని సూచన 06

ప్రజాపక్షం/హైదరాబాద్

శాసనసభ్యుడిగా పోటీచేసే వయసును 21 ఏళ్లకే కుదించేలా రాజ్యాంగ సవరణ చేయాల్సిన అవసరం ఉన్నదని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అన్నారు.ఈ విషయమై త్వరలోనే శాసనసభలో తీర్మానం చేస్తామన్నారు. 21ఏళ్లకు కుదించే అంశంపైన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ(సిడబ్ల్యుసి)లో కూడా తీర్మానం జరిగేలా చూడాలని సిడబ్ల్యుసి సభ్యులు, కేంద్ర మాజీ మంత్రి సల్మాన్‌ను సిఎం కోరారు. గత పార్లమెంట్ ఎన్నికల తరహాలోనే ప్రస్తుతం జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బిజెపి,బిఆర్ఎస్ కుట్రకు పాల్పడుతున్నాయని, ఆ రెండు పార్టీల మధ్యచీకటి ఒప్పందాలు ఉన్నాయని, ఈ కుట్రలను తెలంగాణ సమాజం తిప్పి కొట్టాలని కోరారు. బిసి రిజర్వేషన్లను పెంచకపోవడానికి, పేదలకు సహాయం అందించకపోవడానికి బిజెపి, బిఆర్ఎస్‌లే కారణమని ఆరోపించారు. హైదరాబాద్‌లోని చార్మినార్ వద్ద ఆదివారం జరిగిన 'రాజీవ్ గాంధీ సద్భావన యాత్ర సంస్మరణ కార్యక్రమానికి తరువాయి 6లో

## బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో

# వారసత్వ జోరు



ప్రముఖ రాజకీయ నేతల కుమారులు, కుమార్తెలు, భార్యలు, సన్నిహిత బంధువులకూ పెద్దపీట

సామాన్య పార్టీ కార్యకర్తలు, నాయకులకు టికెట్ల కేటాయింపులో 'మొండిచెయ్యి'

**పాట్నా :** 'ఊరంతా ఒకదారి ఉలిపికట్టేది ఒక దారి' అన్న చందంగా దర్శనమిస్తోంది బిహార్ ఎన్నికల రాజకీయం. బిహార్ రాజకీయ రంగంలో వంశ పారంపర్యపార్టీలు ఆధిపత్యం చెలాయిస్తున్నాయి. అభ్యర్థులలో గణనీయమైన సంఖ్యలో కుమారులు, కుమార్తెలు, భార్యలు, సన్నిహిత బంధువులు లేదా స్థిరపడిన రాజకీయపార్టీల దగ్గరి బంధువులు ఉన్నారు. రాజకీయాలలోకి రాజకీయ వంశపారంపర్య వారసులు ప్రవేశించే విషయంలో బిహార్‌లోని ఏ పార్టీ కూడా ఈ ప్రాతిపదికన నైతికంగా ఉన్నతమైన స్థానాన్ని పొందలేదని నిపుణులు చెబుతున్నారు. 243మంది సభ్యులు ఉన్నటువంటి బిహార్ శాసనసభలో నవంబర్ 6న, నవంబర్ 11న రెండు విడతలుగా ఎన్నికలు జరుగబోతున్నాయి. నవంబర్ 4న ఎన్నికల ఫలితాలు వెల్లడించబడతాయి. వివిధ రాజకీయ పార్టీల నుంచి పోటీచేస్తున్న ప్రముఖ కుమారులు, కూతుళ్ళు, భార్యలలో రాఘోపూర్ నుండి రాష్ట్రీయ జనతాదళ్ (ఆర్‌జెడి)కు చెందిన తేజస్వీయాదవ్ (ఆర్‌జెడి పార్టీ అధినేత లాలూప్రసాద్ యాదవ్ చిన్నకుమారుడు) తారాపూర్ నియోజకవర్గం నుండి బిజెపికి చెందిన సమ్రాట్ చౌదరి (మాజీ మంత్రి శకుని చౌదరి కుమారుడు), రఘునాథ్‌పూర్ నుండి ఆర్‌జెడికి చెందిన ఒసామా షాహేబ్ (గ్యాంగ్స్టర్ నుండి రాజకీయ నాయకుడిగా మారిన దివంగత మహ్మద్ షాబుద్దీన్ కుమారుడు) ఉన్నారు. ససారం నియోజకవర్గం నుంచి రాష్ట్రీయ లోక్ మోర్చా (ఆర్ఎల్ఎం)కు చెందిన స్నేహలత (పార్టీ చీఫ్ ఉపేంద్ర కుష్వాహ భార్య), ఝూంఝార్‌పూర్ స్థానం నుండి బిజెపికి చెందిన నితీశ్ మిశ్రా (మాజీ ముఖ్యమంత్రి జగన్నాథ్ మిశ్రా కుమారుడు), ఇమాంగంజ్ నియోజకవర్గం నుండి హిందుస్థానీ అవామ్ మోర్చా (సెక్యులర్) పార్టీ కి చెందిన దీప మాంజీ తరువాయి 6లో

## వారంతా విప్లవ ద్రోహులే

- లొంగిపోయినవారిపై మావోయిస్టు పార్టీ మండిపాటు
- పార్టీలో పనిచేస్తూ విప్లవ ప్రతిఘాత శక్తిగా వ్యవహరిస్తున్నారని అభయ్ పేరిట లేఖ విడుదల



**ప్రజాపక్షం/ ఖమ్మం :** మావోయిస్టు కేంద్ర కమిటీ పోలిట్ బ్యూరో సభ్యుడు సోను,దండకారుణ్య స్పెషల్ జోనల్ కమిటీ సభ్యుడు వివేక్, సభ్యురాలు దీప మొత్తం 61 మంది అక్టోబర్ 14న ఆయుధాలతో లొంగిపోయారని వీరంతా విప్లవ ద్రోహులని మావోయిస్టు పార్టీ పేర్కొంది. పార్టీలో పనిచేస్తూ విప్లవ ప్రతిఘాత శక్తిగా వ్యవహరిస్తున్నారని లేఖలో ఆరోపించారు. పార్టీ అధికార ప్రతినిధి అభయ్ పేరిట మావోయిస్టు పార్టీ లేఖను విడుదల చేసింది. 2011నుంచి విప్లవోద్యమం గడ్డు స్థితిని ఎదుర్కొంటుందని అప్పటి నుంచి మల్లోజుల వేణుగోపాల్ అలియాస్ సోనులో బలహీనతలు బయటపడుతూ వచ్చాయని 2020 డిసెంబర్‌లో జరిగిన దండకారుణ్య సమావేశంలో స్వీయ లోపాలతో కూడిన ఒక నివేదికను తరువాయి 6లో



## విద్యపై రాజీలేదు

- అంతర్జాతీయ ప్రమాణాలతో నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యం
- డిప్యూటీ సిఎం మల్లు భట్టివిక్రమార్క
- బోనకల్‌లో యంగ్ ఇండియా స్కూల్ నిర్మాణ పనుల పరిశీలన 03



## 'నో కింగ్స్ ఇన్ అమెరికా'

ట్రంప్‌కు వ్యతిరేకంగా 70 లక్షలమంది ప్రదర్శనలు

**వాషింగ్టన్:** అమెరికాలో డోనాల్డ్ ట్రంప్ పరిపాలనను వ్యతిరేకిస్తూ లక్షలాదిమంది ప్రజలు వీధుల్లోకి వచ్చి నిరసన ప్రదర్శనల్లో పాల్గొన్నారు. రాచరికం వద్దు, ప్రజాస్వామ్యం కావాలి అంటూ ప్రదర్శకులు నినాదాలు చేశారు. దేశవ్యాప్తంగా 70 లక్షలమంది ప్రజలు వివిధ ప్రాంతాల్లో ఈ ప్రదర్శనల్లో పాల్గొన్నట్లు "నో కింగ్స్ ఇన్ అమెరికా" నిర్వాహకులు ప్రకటించారు. ఒక్క న్యూయార్క్ నగరంలోనే లక్షమంది ప్రదర్శనలో పాల్గొన్నారు. ఐతే ఈ ప్రదర్శనలను అడ్డుకునేందుకు అనేక రాష్ట్రాలలో ట్రంప్ ప్రభుత్వం వందల సంఖ్యలో నేషనల్ గార్డ్స్‌ను మోహరించింది. ప్రదర్శనల సమయంలో హెలికాప్టర్లను, డ్రోన్లను నిఘా పెట్టారు. తాము శాంతియుతంగా ఈ ప్రదర్శనలు నిర్వహించినట్లు ఆర్గనైజర్స్ ప్రకటించారు. "అమెరికాలో ఎవరూ రాజులు లేరు", "ఇది రాచరిక వ్యవస్థ కాదు", అమెరికాలో ఎక్కడా నియంతృత్వపాలనలేదు", "నియంతలకు అమెరికాలో స్థానం లేదు" అని నినాదాలు చేస్తూ అమెరికావ్యాప్తంగా తరువాయి 6లో

## రియాజ్‌ను ప్రాణాలతో పట్టుకున్నాం

- కానిస్టేబుల్ హత్య నిందితుడి ఎన్‌కౌంటర్ జరగలేదు
- నిజామాబాద్ సిపి సాయి చైతన్య వెల్లడి

ప్రజాపక్షం/నిజామాబాద్



కానిస్టేబుల్ ప్రమోద్‌ను చంపిన పాత నేరస్థుడు రియాజ్‌ను ప్రాణాలతో పట్టుకున్నామని నిజామాబాద్ సిపి సాయి చైతన్య తెలిపారు. నిందితుడిపై ఎలాంటి కాల్పులు జరపలేదు, నిజామబాద్‌లో ఎలాంటి ఎన్‌కౌంటర్ జరగలేదని స్పష్టం చేశారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలో శుక్రవారం రాత్రి పాత నేరస్థుడు రియాజ్‌ను తీసుకొస్తున్న క్రమంలో సిసిఎస్ కానిస్టేబుల్ ప్రమోద్‌ను కత్తితో దాడి చేసి హతమార్చాడు. అనంతరం అక్కడి నుంచి పరారయ్యాడు. దీంతో తరువాయి 6లో






# హైడ్రాలో 'ఆట' విడుపు



## క్రికెట్‌తో హైడ్రా సిబ్బంది రిలాక్స్



ప్రజాపక్షం/హైదరాబాద్ : హైదరాబాద్ మహానగరంలో ప్రభుత్వ భూముల ఆక్రమణలపై ఉక్కు పాదం మోపుతున్న హైడ్రా కాస్త రిలాక్స్ అయింది. నగర ప్రజలకు మెరుగైన జీవనాన్ని అందించడానికి నిత్యం శ్రమించే హైడ్రా సిబ్బంది క్రికెట్ ఆటతో కాస్త సేదతీరారు. వర్షాకాలం వరద కష్టాలు తీర్చడంలో తలమునకలైన హైడ్రా క్రికెట్ ఆడి సందడిగా గడిపింది. వర్షాలు తగ్గుముఖం పట్టడంతో క్రికెట్ ఆటతో ఎంజాయ్ చేశారు. ప్రభుత్వ భూములు, పార్కులు, చెరువులు, నాలాలు, రహదారులతో పాటు ప్రజావసరాల ఉద్దేశించిన స్థలాలను కాపాడడంలో క్షణం తీరిక లేకుండా ఉన్న హైడ్రా సిబ్బంది క్రికెట్ ఆటలో బ్యాటుతో సిక్స్‌ఆర్‌ల వర్షం కురిపించారు. ఫతుల్లాగూడాలోని హైడ్రా క్రీడామైదానంలో ఫ్లడ్ లైట్ల కాంతిలో హైడ్రా క్రికెట్ ఆట సందడిగా సాగింది. బౌలింగ్‌లో పిడుగులాంటి బాల్స్ వేసి వికెట్లు పడగొట్టారు. హైడ్రాలో అసెట్స్ ప్రొటెక్షన్, డిజాస్టర్ మేనేజ్‌మెంట్ విభాగాలు రెండు జట్లుగా రంగంలో దిగి నువ్వా నేనా అనే విధంగా క్రికెట్‌లో పోటీ పడ్డాయి. ఈ జట్లకు హైడ్రా కమిషనర్ ఏ.వి. రంగనాథ్, అదనపు కమిషనర్ ఎన్. అశోక్ కుమార్, హైడ్రా అదనపు డైరెక్టర్ వర్ల పాపయ్య, హైడ్రా అదనపు కమిషనర్ అడ్మిన్ ఆర్. సుదర్శన్ నాయకత్వం వహించారు. వీరి నేతృత్వంలోని క్రికెట్ జట్లు నువ్వ నేనా అనేట్టు పోటీ పడ్డాయి. హైడ్రా అదనపు కమిషనర్ అడ్మిన్ సుదర్శన్ బౌలింగ్ చేయాగా రంగనాథ్, అదనపు డైరెక్టర్ వర్ల పాపయ్య చక్కటి సమన్వయంతో బ్యాటింగ్ చేసి భారీగా పరుగులు చేశారు. హైడ్రా అదనపు కమిషనర్ అశోక్ కుమార్ అంపైరింగ్ చేశారు. హైడ్రా పిఆర్‌ఓ వేణుగోపాల్ నాయుడు క్రికెట్ కామెంట్రీ ఆటగాళ్లతో పాటు ప్రేక్షకుల్లో ఉత్సాహాన్ని నింపింది. శనివారం అర్ధరాత్రి వరకు జరిగిన క్రికెట్ ఆటలో హైడ్రాలో పని చేస్తున్న సిబ్బంది మొత్తం సేదదీరింది. చక్కటి సమన్వయంతో కలసికట్టుగా పని చేసేందుకు క్రీడలు దోహదం చేస్తాయని రంగనాథ్ అభిప్రాయం వ్యక్తం చేశారు.




































# జనరల్
STATE & REGIONAL NEWS

## దేశ భద్రతకు ముప్పు కలిగిస్తే ఊరుకోం

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** దేశ భద్రతకు ముప్పుగా పరిగణించే వాళ్లు ఎవరైనా సరే కేంద్ర ప్రభుత్వం నుంచి తప్పించుకోలేరని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ హెచ్చరించారు. దేశ అంతర్గత భద్రత విషయంలో రాజీలేదన్నారు. ఎక్స్‌లో బండి సంజయ్ ట్వీట్ చేశారు. ప్రజాస్వామ్యం పేరుతో ప్రసంగాలు చేస్తూ, ఒకవైపు మావోయిస్టుల సాయుధ నెట్‌వర్క్‌లకు మద్దతు ఇస్తున్నవారు వెంటనే తమ సంబంధాలు తెంచుకోవాలన్నారు. లేనిపక్షంలో వారి బండారం బయటపడటం ఖాయమన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా మార్గదర్శకత్వంలో కేంద్ర సంస్థలు మావోయిస్ట్ నెట్‌వర్క్ వద్దే ఆగవని, అవి నీతి, నేరాలు, తీవ్రవాద సంబంధాలను కాపాడే వ్యవస్థ మొత్తం వెలికితీసి కఠినంగా అణచివేస్తాయన్నారు. వీరిపై కరుణ లేకుండా కఠిన చర్యలు తీసుకోబోతున్నాయని తెలిపారు. తప్పువైపు నిలబడే వారెవరైనా సరే, పడిపోక తప్పదన్నారు. ఎవరైనా సరే, ఎంత పెద్దవారైనప్పటికీ, దేశ భద్రత విషయంలో మావోయిస్టుల వైపు నిలబడితే క్షమించేది లేదన్నారు.

# యాదవులు నమ్మకానికి మారుపేరు

హైదరాబాద్ అభివృద్ధిలో యాదవులు సహకరించాలి

సిఎం రేవంత్ రెడ్డి



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** యాదవ సమాజం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులోనూ, అభివృద్ధిలోనూ విశేష పాత్ర పోషించిందని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ ఇందిరా పార్కు ఎదురుగా ఉన్న ఎన్‌టిఆర్ గ్రౌండ్స్‌లో శ్రీకృష్ణ సదర్ సమ్మేళన్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన సదర్ సమ్మేళన కార్యక్రమానికి సిఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ యాదవ సోదరులు నమ్మకానికి మారుపేరు అన్నారు. పదేళ్ల అధికారంలో ఉన్న బిఆర్‌ఎస్ సదర్ ఉత్సవాన్ని పండుగగా గుర్తించలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక సదర్ ఉత్సవాన్ని రాష్ట్ర పండుగగా ప్రకటించామన్నారు. ప్రతి సంవత్సరం నిధులు మంజూరు చేస్తున్నామని సిఎం రేవంత్ రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ యాదవులకు సంక్షేమం, రాజకీయ రంగాల్లో అవకాశాలు కల్పించామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో యాదవులది అత్యంత కీలకమైన పాత్ర అన్నారు. వారికి మరిన్ని అవకాశాల కోసం పార్టీ పెద్దల దృష్టికి తెస్తామని చెప్పారు. కొన్నిసార్లు ఆలస్యమైనా సరే, అవకాశాలు తప్పకుండా ఇస్తామని భరోసా ఇచ్చారు. మీ సమస్యలు ఏవైనా ఉంటే ప్రభుత్వం వద్దకు రండి, వాటి పరిష్కారం నా బాధ్యత అని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ అభివృద్ధిలో యాదవ సోదరుల సహకారం ఎంతో అవసరమని, సహకారం ఎప్పటిలాగే కొనసాగాలని కోరుకుంటున్నా అని సిఎం అన్నారు. మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి, హరియాణా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్, మాజీ ఎంపి అంజన్ కుమార్ యాదవ్, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు పాల్గొన్నారు.

### దీపావళి శుభాకాంక్షలు తెలిపిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి


**ప్రజాపక్షం/హైదరాబాద్ :** దీపావళి పర్వదినం సందర్భంగా రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. రెండేళ్ల ప్రజా పాలనలో ప్రజల జీవితాల్లో చీకట్లు తొలగిపోయాయని, అన్ని వర్గాల సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం కొత్త వెలుగులు నింపిందన్నారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే ఈ వెలుగుల పండుగను రాష్ట్ర ప్రజలందరూ ఆనందోత్సాహాలతో నిర్వహించుకోవాలన్నారు.
దీపాల కాంతులతో ప్రతి ఇంటా సుఖసంతోషాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. పర్యావరణానికి హాని కలగకుండా, ప్రమాదాలకు తావు లేకుండా చిన్నా పెద్దలందరూ జాగ్రత్తలు పాటిస్తూ సురక్షితంగా పండుగ జరుపుకోవాలని సిఎం విజ్ఞప్తి చేశారు.

# గీత కార్మికులు సిద్ధం కావాలి

వృత్తి సమస్యలపై సమశీల పోరాటాలకు

తెలంగాణ రాష్ట్ర గీతపనివారల సంఘం అధ్యక్షుడు బొమ్మగాని ప్రభాకర్ పిలుపు

రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా గీత పనివారల సంఘం 68వ వార్షికోత్సవాలు



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** అనేక పోరాటాలతో సాధించుకున్న గీత కార్మికుల హక్కులను అమలు చేయడంలో ప్రభుత్వాలు ఘోరంగా విఫలమవుతున్నాయని తెలంగాణ రాష్ట్ర గీత పనివారల సంఘం అధ్యక్షుడు బొమ్మగాని ప్రభాకర్ అన్నారు. గీతపనివారలకు న్యాయంగా దక్కాల్సిన వృత్తిపరమైన హక్కుల కోసం సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర గీత పనివారల సంఘం 68వ వార్షికోత్సవాలు ఆదివారం రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా జరిగాయి. హైదరాబాద్ ఎల్.బి.నగర్‌లోని సంఘం రాష్ట్ర కార్యాలయం ధర్మభిక్షం భవన్‌లో వార్షికోత్సవ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా గీత పనివారల సంఘం జెండాను బొమ్మగాని ప్రభాకర్ ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర సమన్వయ కార్యదర్శి బి.నాగభూషణం, ఉపాధ్యక్షుడు కెవిఎల్, కార్యదర్శి మారగోని ప్రవీణ్ కుమార్ గౌడ్, గ్రామీణ వికాస బ్యాంక్ ఉద్యోగుల సంఘం మాజీ ప్రధాన కార్యదర్శి కారింగుల భిక్షం హాజరయ్యారు. అనంతరం గీత పనివారల సంఘం రంగారెడ్డి జిల్లా సమితి ఆధ్వర్యంలో సరూర్‌నగర్‌లోని భగత్‌సింగ్ నగర్ కమ్యూనిటీ హాల్లో జరిగిన వార్షికోత్సవ సభలో బొమ్మగాని ప్రభాకర్ మాట్లాడారు. 1957 అక్టోబర్ 19, 20 తేదీలలో ఉమ్మడి ఖమ్మం జిల్లా గార్లలో జరిగిన మహాసభలో సంఘం వ్యవస్థాపకుడు బొమ్మగాని ధర్మభిక్షం ఆధ్వర్యంలో గీత పనివారల సంఘం ఏర్పడిందని గుర్తు చేశారు.
68 సంవత్సరాల చరిత్రలో గీత పనివారల సంఘం అనేక పోరాటాలతో హక్కులు సాధించిందని తెలిపారు. వ్యవస్థాపక అధ్యక్షుడు బొమ్మగాని ధర్మభిక్షం నేతృత్వంలో జరిగిన పోరాటాల ద్వారా హర్రాజు విధానం రద్దు చేయించి, సహకార వ్యవస్థను సాధించిందని చెప్పారు. చెట్టుపై నుండి పడి మరణించిన గీత కార్మికులకు ఎక్స్‌గ్రేషియా, సహకార సంఘాలకు వన పెంపకం కోసం ప్రభుత్వ భూమి, గీత కార్మికులకు పెన్షన్, గ్రూపు విధానం రద్దు వంటి అనేక విజయాలను సాధించిందన్నారు. పాలకులు వృత్తికి ప్రకటించిన పథకాలకు నిధులు కేటాయించకపోవడంతో న్యాయమైన హక్కులు అమలు కావడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఎక్స్‌గ్రేషియా బకాయిలు పేరుకుపోయాయని, వన పెంపకానికి పూర్తిస్థాయిలో భూమి కేటాయించలేదన్నారు. వృత్తి ఆధునీకరణకు నిధులు విడుదల చేయకుండా, శిక్షణ ఉపాధి కేంద్రాలను ఏర్పాటు చేయకపోవడం శోచనీయమని ఆవేదన వ్యక్తం చేశారు. అనేక మంది గీత కార్మికులు చెట్టుపై నుండి పడిపోయి, అంగవైకల్యంతో కుటుంబాలను పోషించలేని పరిస్థితుల్లో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వృత్తిలో ప్రమాదాలకు గురైన గీతపనివారలకు ప్రభుత్వం వెంటనే పరిహారం చెల్లించాలని బొమ్మగాని ప్రభాకర్ డిమాండ్ చేశారు. అనేక పోరాటాలతో సాధించిన హక్కులను ప్రభుత్వం అమలు చేయాలన్నారు. న్యాయమైన హక్కుల అమలు కోసం గీతపనివారలు సమరశీల పోరాటాలకు సంసిద్ధులు కావాలని బొమ్మగాని ప్రభాకర్ పిలుపునిచ్చారు. కార్యదర్శి ప్రవీణ్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ సభలో నాయకులు నాగభూషణం, కెవిఎల్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పి.రాములు, నాయకులు బాల్‌రాజు గౌడ్, సిపిఐ సరూర్‌నగర్ మండల కార్యదర్శి బాతరాజు, నరసింహ, సిపిఐ మాజీ సర్పంచ్ ఆర్. గోపాల్, ఇస్మాయిల్ జెన్ను యాలాద్రి, పాపయ్య గౌడ్ ప్రసంగించారు. ఈ సందర్భంగా గీత పనివారల సంఘం వ్యవస్థాపకులు, ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు, మాజీ ఎంపి బొమ్మగాని ధర్మభిక్షం విగ్రహాన్ని హైదరాబాద్ ట్యాంక్ బండ్‌పై ఏర్పాటు చేయాలని, సూర్యాపేట జిల్లాకు ఆయన పేరు పెట్టాలని వక్తలు డిమాండ్ చేశారు.

## సెంట్రల్ జోన్‌లో 212 డ్రంకన్‌డ్రైవ్ కేసులు

25 మందికి జైలు శిక్ష: ఎసిపి బి.మోహన్‌కుమార్

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** ట్రాఫిక్ నియమాల ఉల్లంఘనలను అరికట్టడానికి హైదరాబాదు నగర ట్రాఫిక్ పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టింది.ఈ నేపథ్యంలో సెట్రల్ జోన్ ట్రాఫిక్ ఎసిపి బి.మోహన్‌కుమార్ ఆధ్వర్యంలో శనివారం ట్రాఫిక్ సెంట్రల్ జోన్ పరిధిలోని అబిడ్స్, చిక్కడపల్లి, సైఫాబాద్, గాంధీనగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ల పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనఖీలు చేశారు. ఈ తనిఖీల్లో 212 మంది మట్టుబడ్డారు. వీరందరని కోర్టులో హాజరుపర్చగా 187 మందికి ఒక్కొక్కరికి రూ. 3,100 చొప్పున జరిమానా విధించగా మరో 25 మందికి జైలు శిక్షతో పాటు రూ. 99,900 జరిమానా విధించింది. మొత్తం రూ. 6,79,600 జరిమానా కోర్టు విధించింది. సెల్ ఫోన్ డ్రైవింగ్ కేసులలో 147 మంది నిందితులను కోర్టుకు హాజరుపర్చగా వీరిలో ప్రతి ఒక్కరికి రూ. 1,100 చొప్పున జరిమానా విధించింది. మైనర్ డ్రైవింగ్ కేసులలో కూడా ఏడుగురు నిందితులు హాజరై, ప్రతి ఒక్కరికి రూ. 2,100 చొప్పున జరిమానా విధించబడింది. మొత్తం రూ. 14,700 జరిమానాగా కోర్టు ద్వారా విధించబడింది.




**తెలంగాణ పర్యాటక శాఖ ఆధ్వర్యంలో ఆదివారం చార్మినార్ నుంచి చౌమొహల్లాప్యాలెస్ వరకు నిర్వహించిన హెరిటేజ్ వాక్‌లో శిక్షణలో ఉన్న 159 మంది ఐపిఎస్,ఐఎఎస్,ఐఎఫ్ఎస్ అధికారులు పాల్గొన్నారు.**

## వందేళ్ల ఉత్సవాన్ని
# అట్టహాసంగా జరుపుకుందాం

ప్రజల కోసం పనిచేసేది సిపిఐ ఒక్కటే

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని




**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** ఖమ్మం కేంద్రంగా జరిగే భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయ శతాబ్ధి ఉత్సవాల ముగింపు వేడుకను అట్టహాసంగా జరుపుకుందామని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎంఎల్‌ఎ కూనంనేని సాంబశివ రావు అన్నారు. కె.సారయ్య అధ్యక్షతన పాల్వంచ పట్టణంలో జిల్లా కార్యవర్గం, కౌన్సిల్ సమావేశం ఆదివారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన కూనంనేని మాట్లాడుతూ శతవసంత ఉత్సవాలకు 40 దేశాల ప్రతినిధులు తరలిరానున్నట్లు చెప్పారు. ఈ ఉత్సవముగింపు సభ ఓ చారిత్రాత్మక ఘట్టంగా మిగిలిపోతుందని, ఖమ్మం గుమ్మం ఎరుపెక్కేలా ప్రతీ కార్యకర్త నడుం బిగించాలని చెప్పారు. సిపిఐ పోరాటాలు, ఉద్యమాలను ప్రజల్లో విస్తృతంగా తీసుకెళ్లాలని, అన్ని వర్గాల ప్రజలకు సిపిఐ వందేళ్ల చరిత్ర, త్యాగాలను వివరించాలని సూచించారు. కమ్యూనిస్టుల పని అయిపోయిందని అంటున్న వారి నోళ్లు మూతబడేలా ఉత్సాహపూరిత వాతావరణంలో ఈ వేడుక ఉండబోతుందన్నారు.
ప్రపంచ వ్యాప్తంగా కమ్యూనిస్టు రాజ్యాలు వస్తున్నాయని, ప్రజలు, పాలకులు సైతం కమ్యూనిస్టులను కోరుకుంటున్నారని, అనంతరం సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బాగం హేమంత రావు మాట్లాడుతూ కేంద్రంలోని మోదీ ప్రభుత్వం కులాలు, మతాల పేరుతో ప్రజలను విడదీస్తూ రాజకీయ పబ్బం గడుపుకుంటోందని ఆరోపించారు. అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె.సాబీర్ పాషా మాట్లాడుతూ జిల్లా రాజకీయ పరిస్థితులను వివరించి శతవసంత ఉత్సవాల జయప్రథం కోసం లక్ష్యాలను సభ్యులకు నిర్దేశించారు. సిపిఐ నూరేళ్ల ముగింపు ఉత్సవ విశేషాన్ని గ్రామగ్రామానికి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.
ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాధం, కల్లూరి వెంకటేశ్వర రావు, రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు మిర్యాల రంగయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు, పట్టణ కార్యదర్శులు, జిల్లా సమితీ సభ్యులు ప్రజాసంఘాల బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.




## సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి ఒకే కూలీ రేట్లు ఇవ్వాలి

ఎఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.బాల్‌రాజ్

**ప్రజాపక్షం/కరీంనగర్‌సిటీ :** రాష్ట్రవ్యాప్తంగా ఐకెపి కోఆపరేటివ్ సొసైటీ సెంటర్స్‌లలో పనిచేస్తున్న వాటిలో హమాలీ కార్మికులందరికీ ప్రభుత్వం ప్రత్యేకమైన బోర్డు ఏర్పాటు చేసి హమాలందరికీ ఒకే రకమైన కూలీ రేట్లు ఇవ్వాలని ఎఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.బాల్ రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం కరీంనగర్ నగరంలోని బద్దం ఎల్లారెడ్డి భవన్‌లో జిల్లా ఐకెపి కోఆపరేటివ్ సొసైటీ సెంటర్స్ హమాలీ కార్మిక సంఘం జిల్లా జనరల్ బాడీ సమావేశం అధ్యక్షుడు నెల్లి రాజేశం అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన బాల్‌రాజ్ మాట్లాడుతూ సంవత్సరానికి రెండుసార్లు మాత్రమే పని ఉండే హమాలీ కార్మికులు చాలీచాలని కూలీలతో తమ కుటుంబాలను పోషించుకుంటూ అటు ప్రభుత్వానికి, ఇటు రైతులకు మేలు చేస్తున్నారని పేర్కొన్నారు. హమాలీల కష్టానికి తగ్గ ఫలితం దక్కడం లేదని, రోజురోజుకూ నిత్యావసర వస్తువుల ధరల పెరిగిపోతున్నాయని వాపోయారు. హమాలీల కూలీ రేట్లు మాత్రం పెరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ మాట్లాడుతూ కార్మికుల, కర్షకుల సంక్షేమం, వారి హక్కుల పరిరక్షణ కనీస వేతనాల కోసం పోరాటాలు నిర్వహించే ప్రతి కార్మికులకు సిపిఐ అండగా ఉంటుందన్నారు. శ్రమకు తగ్గ ఫలితం ఉండాలంటే కార్మికులంతా ఐక్యంగా ఉండాలని, స్థానిక కార్మికుల పొట్టలు కొట్టే ఇతర రాష్ట్రాల కార్మికులకు ఎవ్వరూ పని కల్పించకూడదని, జిల్లా వ్యాప్తంగా ఐకెపి సొసైటీ సెంటర్స్‌లలో పనిచేసే హమాలీ కార్మికులందరికీ ఎక్కడ ఎప్పుడు ఎలాంటి ఆపద వచ్చినా సిపిఐ ముందుండి వారి కోసం పోరాడుతుందని పేర్కొన్నారు. ఎఐటియుసి జిల్లా అధ్యక్షుడు కటికరెడ్డి బుచ్చన్న యాదవ్, జిల్లా ఐకెపి కోఆపరేటివ్ సొసైటీ సెంటర్స్ హమాలీ కార్మికుల సంధఘం జిల్లా అధ్యక్షుడు నెల్మలి రాజేషం, ప్రధాన కార్యదర్శి కటిరెడ్డి బుచ్చన్న యాదవ్, ఏఐటియుసి జిల్లా కార్యదర్శి పిట్టల సమ్మయ్య, హమాలీ కార్మిక సంఘం జిల్లా నాయకులు జంగం లింగయ్య, ఒజ్జ కొమురయ్య, మొగిలిపాలెం మల్లేశం, నాళం భూమయ్య, గంగుల ఐలయ్య, పినిశెట్టి రాజు, గుర్తిరి శ్రీనివాస్, శాతరాజు సంపత్, బోయిని సంజీవ్, మెరుగు కొమురయ్య, గజ్జె అంజయ్య, సాగంటి రాజు తదితరులున్నారు.

# ప్రజా సేవకు ప్రతీక పోలీసు వృత్తి

రేపు 'పోలీసు అమరవీరుల సంస్మరణ దినం'

**ప్రజాపక్షం/హైదరాబాద్:** దేశం నేడు శాంతి, భద్రత, అభివృద్ధి పథంలో నడుస్తోంది అంటే, దాని వెనుక ఉన్న అజ్ఞాత వీరులు మన పోలీసు అధికారులు, సిబ్బంది. వారు సమాజం నిద్రలో ఉన్నప్పుడు జాగృతంగా ఉంటారు. ప్రజల భద్రత కోసం, చట్టసమాధానం కోసం తమ ప్రాణాలను సైతం అర్పించే ఈ వృత్తి నిజంగా సేవకు ప్రతీక. పోలీసు అమరవీరుల సంస్మరణ దినం అక్టోబర్ 21, 1959 నుండి జరుపుకుంటున్నాము. ఆరోజు లడఖ్‌లోని హాట్ స్ప్రింగ్స్ వద్ద ఎస్ఐ కరణ్ సింగ్ నేతృత్వంలోని సిఆర్‌పిఎఫ్ గస్తీ బృందాన్ని చైనా దళాలు మెరుపుదాడి చేశారు.తీవ్ర పరిస్థితులు ఉన్నప్పటికీ, పది మంది జవాన్లు ధైర్యంగా పోరాడి అమరులైనందున ఆ రోజును స్మరించుకుంటూ పోలీసు అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా పలు కార్యక్రమాలు న్విహించుకుంటున్నాము. ఇందులో భాగంగా తెలంగాణలో ఈ నెల 21 నుంచి 31 వరకు రాష్ట్ర వ్యాప్తంగా అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలు జరపాలని డిజిపి శివధర్‌రెడ్డి ఆదేశించారు. అక్టోబర్ 21 పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా మనం ఆ త్యాగాలను స్మరించుకోవాలి. దేశ ప్రజల రక్షణ కోసం తమ ప్రాణాలను త్యాగం చేసిన పోలీస్ సిబ్బందిని స్మరించుకోవడానికి ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న పోలీసు అమరవీరుల దినోత్సవం జరుపుకుంటారు. ఈ రోజు పోలీస్ విభాగం మాత్రమే కాదు, దేశ ప్రజలందరికీ గౌరవ దినంగా నిలుస్తుంది. దేశ రక్షణ కోసం, అంతర్గత భద్రత కోసం ప్రాణాలను ధారపోసిన ప్రతి పోలీసు అధికారి మన జాతీయ గౌరవానికి ప్రతిరూపం. వారి కుటుంబాలు నేడు మన సమాజానికి నిశ్శబ్ద స్ఫూర్తి స్తంభాలు. పోలీసు వృత్తి కేవలం ఉద్యోగం కాదు



అది బాధ్యత, సాహసం, త్యాగం కలగలిపిన ఒక మిషన్. రాత్రింబవళ్లు విధుల్లో నిమగ్నమై ఉండే ఈ సిబ్బంది ఎదుర్కొనే ఒత్తిడి, ప్రమాదాలు, సామాజిక అపార్థాలు మనకు పూర్తిగా అర్థం కావు. కానీ ఒక సత్యం మాత్రం స్పష్టంగా ఉంటుంది. పోలీసు త్యాగం లేకుండా ప్రజాస్వామ్యం సజీవంగా ఉండదు. అమరవీరుల దినోత్సవం కేవలం పూలమాలల దినం కాదు.
ఇది పోలీస్ వ్యవస్థను బలోపేతం చేయాలనే సంకల్పం తీసుకునే రోజు కావాలి. శిక్షణ, సాంకేతికత, సంక్షేమం, సిబ్బంది మానసిక ఆరోగ్యం వంటి అంశాల్లో మరింత శ్రద్ధ అవసరం. ఎందుకంటే సురక్షితమైన పోలీసు బలగమే సురక్షితమైన సమాజానికి మూలం. ప్రజలు కూడా ఈ రోజు పోలీసుల త్యాగానికి కృతజ్ఞత తెలియజేయాలి. వీరమరణం పొందిన కుటుంబాలను సమాజం గుర్తించాలి, గౌరవించాలి. పోలీసు వ్యవస్థపై విశ్వాసం పెరిగే దిశగా మనందరం ఆలోచించాలి.

# విద్యపై రాజీలేదు

- అంతర్జాతీయ ప్రమాణాలతో నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యం
- డిప్యూటీ సిఎం మల్లు భట్టివిక్రమార్క
- బోనకల్‌లో యంగ్ ఇండియా స్కూల్ నిర్మాణ పనుల పరిశీలన



**ప్రజాపక్షం/బోనకల్**

తెలంగాణలో ఏర్పడ ప్రజా ప్రభుత్వంలో విద్యపై రాజీ లేదని, అంతర్జాతీయ ప్రమాణాలతో నాణ్యమైన విద్యను అందించడమే మా లక్ష్యమని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, స్థానిక శాసనసభ్యులు మల్లు భట్టివిక్రమార్క అన్నారు. మధిర నియోజకవర్గం బోనకల్ మండలం లక్ష్మీపురం గ్రామంలో నిర్మాణ దశలో ఉన్న యంగ్‌ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌ను ఆయన పరిశీలించారు. యంగ్ ఇండియా స్కూల్‌ను అనుసంధానం చేస్తూ నిర్మించే రహదారులపై అధికారులతో చర్చించారు. యంగ్ ఇండియా స్కూల్ కోసం సూచించిన ప్లాన్ ప్రకారం నిర్మాణాలు జరగాలని, అన్ని వసతులతో కూడిన సౌకర్యాలను ఏర్పాటు చేయాలన్నారు. నిర్మాణం కోసం ఉపయోగించే మెటీరియల్ విషయంలో కూడా ఎక్కడ రాజీ పడొద్దని చెప్పారు. నిర్మాణ పనుల్లో మరింత వేగాన్ని పెంచాలని అందుకు అవసరమైన కూలీలను వెంటనే ఏర్పాటు చేసుకోవాలని గుత్తేదారులకు సూచించారు. యంగ్ ఇండియా స్కూల్ నిర్మాణ దశలో ఉన్న పునాదులను దగ్గరుండి పరిశీలన చేశారు. నిర్మాణ దశలో ఉన్న పాఠశాల ప్రాంగణాన్ని కలియ తిరుగుతూ అధికారులతో కలిసి పరిశీలన చేశారు. విద్య అనేది భవిష్యత్ తరాలకు మనం అందించే ఒక అతి పెద్ద ఆస్తి అని తెలిపారు. తెలంగాణ బిడ్డలకు అంతర్జాతీయ స్థాయిలో నాణ్యమైన విద్యను అందించాలని సంకల్పంతో ప్రజా ప్రభుత్వంలో ఇంటి గ్రేటెడ్ పాఠశాలకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. విద్య విషయంలో ప్రజా ప్రభుత్వం ఎక్కడ రాజీ పడబోదని భట్టి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట జిల్లా కలెక్టర్ అనుదీప్, ఆర్‌డిఓ నర్సింహారావు, జిల్లా విద్యాశాఖ అధికారులు, పలు శాఖల అధికారులు, మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సిఎంకు విమర్శించటం తప్ప రైతులపై ప్రేమ లేదు

రైతుల సమస్యలు రేవంత్‌రెడ్డికి కన్పించటం లేదా ?

మాజీ మంత్రి హరీష్‌రావు



**ప్రజాపక్షం/ సిద్దిపేట :** సిఎం రేవంత్‌రెడ్డికి బూతులు, ప్రతిపక్షాలపై తిట్లపై ఉన్న సోయి రైతులపై ప్రేమ లేదని మాజీ మంత్రి హరీష్‌రావు విమర్శించారు. రేవంత్‌రెడ్డికి తిట్ల మీద ధ్యాస తప్ప.. పత్తి, మొక్క జొన్న రైతులు తిప్పలు పడుతున్ను కన్పించటం లేదా హరీష్‌రావు ప్రశ్నించారు. కాంగ్రెస్ సర్కార్ యుద్ధ ప్రాతిపదికన కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని డిమాండ్ చేశారు. సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం మాచాపూర్‌లో ధాన్యం ఆరపెట్టిన రైతులతో హరీష్‌రావు ముచ్చటించారు. ధాన్యాన్ని పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అధిక వర్షాలు పడి ఇప్పటికే పత్తి రైతులు దిగుబడి తగ్గి నష్టం ఉన్న పత్తిని కొనగ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు మరింత నష్టం చేస్తుందన్నారు. పత్తి మద్దతు ధర 8వేల 100 ఉంటే ప్రభుత్వం కొనక దళారులను రైతులను 5వేల 900లకు అమ్ముకుంటున్నారన్నారు. ఈ ప్రభుత్వం పత్తి రైతులకు క్వింటాల్‌కు 2వేల రూపాయలకు నష్టం కలిగిస్తుందన్నారు. రాష్ట్రంలో 6లక్షల ఎకరాల మొక్కజొన్న సాగు జరిగిందన్నారు.
మొక్కలు మార్కెట్లో పెట్టుకొని రైతులు పడిగాపులు కాస్తున్నారన్నారు. ఇప్పటికి 30శాతం నుండి 40 శాతం వరకు రైతులు దళారులకు అమ్ముకుంటున్నారన్నారు. ప్రభుత్వం ఇచ్చే మద్దతు ధర 2420 రూపాయలకు దళారులకు అమ్ముకోవటం వల్ల క్వింటాల్‌కు 500 రూపాయలు నష్టం వస్తుందన్నారు. ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల ఎకరానికి రైతులకు 10 వేల నష్టం వస్తుందన్నారు. బిఆర్‌ఎస్ ప్రభుత్వంలో సకాలంలో రైతుల మొక్కలు కొన్నామన్నారు.
మొక్కలు చేతికందిన ఫలితం దక్కటం లేదన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి ప్రతిపక్షాలపై నోరుపారేసుకోవటం తప్ప రైతులకు పట్టింపు లేదన్నారు. ఈకార్యక్రమంలో బిఆర్‌ఎస్ నేతలు మాణిక్యరెడ్డి, కాముని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రపంచం
WORLD NEWS

## కక్ష్యలోకి విజయవంతంగా మూడు పాకిస్థాన్ ఉపగ్రహాలు

**బీజింగ్:** పాకిస్థాన్ రీమోట్ సెన్సింగ్ ఉపగ్రహం సహా మూడు ఉపగ్రహాలను చైనా వాహక నౌక విజయవంతంగా నిర్దేశిత కక్ష్యలోకి ప్రవేశపెట్టింది. వాయువ్య చైనాలోని కమర్షియల్ ఇన్నొవేషన్ పైలట్ జోన్ నుండి చైనాకు చెందిన లిజియాన్–1వై 8 వాహకనౌక ఈ ఉపగ్రహాలను నింగిలోకి తీసుకువెళ్ళి విజయవంతంగా నిర్దేశిత కక్ష్యల్లో ప్రవేశపె



ట్టింది. బీజింగ్ కాలమానం ప్రకారం ఆదివారం ఉదయం 11.33 గంటలకు ఈ వాహకనౌక నింగిలోకి దూసుకువెళ్ళింది.ఈ మూడింటిలో ఒకటి ప్రెస్–2 రీమోట్ సెన్సింగ్ శాటిలైట్‌కాగా, మిగిలినవి రెండూ ఎయిర్‌శాట్–03, ఎయిర్ శాట్–04 ఉపగ్రహాలు.

## గాజాస్ట్రిప్‌లో హమాస్ స్థావరాలపై
# ఐడిఎఫ్ దాడులు : నెతన్యాహూ ఆదేశం

**జెరూసలెం:** హమాస్ కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించిందని ఆరోపిస్తూ దక్షిణ గాజాలో ఇజ్రాయెల్ ఆదివారం గగనతల దాడులకు పాల్పడింది. దీనికి కొనసాగింపుగా ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజిమన్ నెతన్యాహూ ఒక ప్రకటన చేస్తూ, గాజాలో హమాస్‌ను కఠినంగా అణచివేస్తామని ప్రకటించారు.హమాస్ దాడులకు వ్యతిరేకంగా గాజా స్ట్రిప్‌లో ఉగ్రవాదుల స్థావరాలను లక్ష్యంగా చేసుకుని తమ రక్షణబలగాలు, భద్రతావిభాగం కఠిన చర్యలు తీసుకుంటాయని చెప్పారు. హమాస్ దాడుల తర్వాత రక్షణమంత్రి కట్జ్, ఇతర అధికారులతో నెతన్యాహూ సమావేశం జరిపి గాజా స్ట్రిప్‌లో హమాస్ ఉగ్రవాదుల స్థావరాలే లక్ష్యంగా దాడులు చేయాలని ఆదేశించారు.మరోవైపు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కూడా హమాస్‌కు ఒక హెచ్చరిక జారీ చేశారు. గాజాలో కాల్పుల విరమణ ఒప్పందాన్ని హమాస్ ఉల్లంఘించినట్లు తమకు విశ్వసనీయమైన సమాచారం లభించిందని అమెరికా విదేశాంగమంత్రిత్వశాఖ ప్రకటించింది. పాలస్తీనియన్లపై గనుక హమాస్ ఒకవేళ దాడులు చేస్తే చాలా తీవ్రమైన పరిణామాలు సంభవిస్తాయని, అది శాంతి ఒప్పందాన్ని పూర్తిస్థాయిలో ఉల్లంఘించినట్లే కాగలదని హెచ్చరించింది. ఐతే హమాస్ ఎలాంటిదాడులు చేసిందన్న విషయంపై ఇతర వివరాలు తెలియలేదు.
ఈనెల 11వ తేదీన కాల్పుల విరమణ ఒప్పందం అమలు



లోకి వచ్చినప్పటినుండీ ఇజ్రాయెల్ సైన్యం ఇప్పటివరకూ ఉల్లంఘనలకు పాల్పడుతూ హింసాత్మక చర్యలు కొనసాగిస్తూనే ఉంది. తాజాగా ఆదివారం కూడా ఇజ్రాయెల్ దళాలు దక్షిణ గాజా రఫాలో శాంతి ఒప్పందాన్ని ఉల్లంఘించి గగనతల దాడులు చేసింది. ఐడిఎఫ్ స్వయంగా ఈ విషయం చెప్పింది. తమ బలగాలపై హమాస్ దాడులు చేసిందని, సైనికులను గాయపరచిందని అందుకు ప్రతిగా దాడులు చేశామని ఐడిఎఫ్ తెలిపింది. కాగా గడచిన 24 గంటల్లో ఎనిమిది మంది పాలస్తీనియన్లను ఇజ్రాయెల్ చంపిందని గాజా పాలనాధికారులు ప్రకటించారు. అదేవిధంగా తాము ఎలాంటి కాల్పుల ఉల్లంఘనకు పాల్పడలేదని, ఇజ్రాయెల్ తప్పుడు ప్రచారం చేస్తోందని, దానికి అమెరికా వత్తాసు పలుకుతోందని హమాస్ విమర్శించింది. కాల్పుల విరమణ ఒప్పందానికి తాము పూర్తిగా కట్టుబడి ఉన్నామని మరోసారి హమాస్ ఉద్ఘాటించింది. గడచిన తొమ్మిదిరోజుల్లో ఇజ్రాయెల్ సైన్యం ఇప్పటివరకూ 43 హింసాత్మక చర్యలకు, కాల్పుల ఘటనలకు పాల్పడి ఒప్పందాన్ని ఉల్లంఘించిందని, 38 మంది పాలస్తీనియన్లను చంపిందని తెలిపింది. ఈ హింసలో 143 మంది గాయపడ్డారు. అదేవిధంగా ఇజ్రాయెల్ ప్రభుత్వం ఇప్పటివరకూ జైళ్ళనుండి 150 మంది ఖైదీల మృతదేహాలను విడుదల చేసిందని, వీరిలో 25 మంది మృతదేహాలను గుర్తించి వారి వారి కుటుంబాలకు అప్పటించినట్లు గాజా ఆరోగ్యశాఖ ఆదివారం ప్రకటించింది.

### మరో రెండు మృతదేహాలు స్వాధీనం చేసిన హమాస్

**టెల్‌అవీవ్:** హమాస్ మరో రెండు మృతదేహాలను ఇజ్రాయెల్‌కు స్వాధీనం చేసింది. దీంతో ఆదివారం సాయంత్రం వరకూ 12 మంది బందీల మృతదేహాలను అప్పగించినట్లయింది. ఇంకా హమాస్ వద్ద మరో 16 నిర్జీవులైన బందీలు ఉన్నారు. ఐతే ఆదివారం రాత్రి పొద్దుపోయే సమయానికి మరో రెండు మృతదేహాలను కూడా స్వాధీనం చేస్తామని హమాస్ హామీ ఇచ్చింది. ఈ మృతదేహాలను వెలికితీయడంలో చాలా సమస్యలు ఎదురవుతున్నాయని, తమకు ఆధునిక యంత్ర పరికరాలు కావాలని హమాస్ డిమాండ్ చేస్తుండగా, బందీల మృతదేహాలు ఎక్కడున్నాయో హమాస్‌కు తెలుసుననీ, కావాలనే ఉద్దేశపూర్వకంగా మృతదేహాలను స్వాధీనం చేయకుండా జాప్యం చేస్తోందని ఇజ్రాయెల్ ప్రభుత్వం విమర్శిస్తున్నది. అమెరికా,ఖతార్, టర్కీ మధ్యవర్తిత్వంలో ట్రంప్ ప్రతిపాదించిన 20 అంశాల శాంతి ప్రణాళికకు అనుగుణంగా గడచిన 13వ తేదీన 20 మంది ఇజ్రాయెలీ సజీవ బందీలను హమాస్ స్వాధీనం చేయడంతో గాజాలో యుద్ధానికి ప్రధానకారణం దాదాపు పరిష్కారమైంది. ఇజ్రాయెల్ కూడా 2000 మంది పాలస్తీనియన్లను జైళ్ళ నుండి విడుదల చేసింది. వీరిలో 150 మంది ఖైదీల మృతదేహాలు కూడా ఉన్నాయి. నిర్జీవులైన బందీలందరినీ అప్పగిస్తే తప్ప రఫా క్రాసింగ్‌ను తెరిచేదిలేదని, గాజాలోకి పూర్తిస్థాయిలో ఆహార సరఫరాలను అనుమతించేదిలేదని ఇజ్రాయెల్ సైన్యం షరతు విధించింది. దీంతో గాజాలోకి ఒప్పందం ప్రకారం రోజుకు 600 లారీలలో ఆహారం, మానవతా సహాయం రావాల్సి ఉండగా కేవలం 300 లారీలనే ఇజ్రాయెల్ సైన్యం అనుమతిస్తున్నది.

## నేటి నుండి చైనా కమ్యూనిస్టుపార్టీ వార్షిక ప్లీనరీ



**బీజింగ్:** చైనా కమ్యూనిస్టుపార్టీ కీలక వార్షిక సమావేశాలు సోమవారం నుండి మూడు రోజులపాటు బీజింగ్‌లో జరుగుతాయి. రాబోయే ఐదు సంవత్సరాలకుగాను చైనా 15 వ పంచవర్ష ప్రణాళికపై ప్రధానంగా చర్చలు జరుగుతాయి. ట్రంప్ అనుసరిస్తున్న వాణిజ్య విధానం, చైనాపట్ల ప్రదర్శిస్తున్న వైఖరిని కూడా ప్రతినిధులు చర్చిస్తారు. చైనా కమ్యూనిస్టుపార్టీ సెంట్రల్ కమిటీ 20వ ప్లీనరీ సమావేశాలుగా వీటిని పిలుస్తారు. 2022లో ఈ సెంట్రల్ కమిటీ ఎన్నికైనప్పటినుండీ ఈ వార్షిక సమావేశాలు జరగడం వరుసగా ఇది నాలుగోసారి. చైనా కమ్యూనిస్టుపార్టీలో 10 కోట్లమంది సభ్యులు (100 మిలియన్ సభ్యులు) ఉన్నారు. నేషనల్ కాంగ్రెస్, సెంట్రల్ కమిటీ అనే అత్యున్నతమైన రెండు పార్టీ విభాగాలను ఈ సభ్యులు ఎన్నుకుంటారు. ఇందులో నేషనల్ కాంగ్రెస్ ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి సమావేశం అవుతుంది. ఈ ఐదేళ్ళలోనూ సెంట్రల్ కమిటీ తన కార్యకలాపాలు నిర్వహిస్తుంది. దేశానికి సంబంధించిన కీలక నిర్ణయాలు చేసేందుకు ప్రతి సంవత్సరం ప్లీనరీ సమావేశాలు జరుగుతాయి. ప్రస్తుత సెంట్రల్ కమిటీలో 200 మంది సభ్యులున్నారు. వీరంతా వివిధ రాష్ట్రాలకు చెందిన కమ్యూనిస్టు పార్టీ శాఖల నాయకులు. వీరిలో చాలామంది గవర్నర్లు, మంత్రులు ఉంటారు. ప్రస్తుతం సమావేశమయ్యే ఈ ప్లీనంలో 370 మంది సభ్యులు ఉన్నారు. ఈ సమావేశంలో సెంట్రల్ కమిటీ పొలిట్ బ్యూరో తయారు చేసిన వర్క్ రిపోర్టును విని చర్చిస్తారు. 15వ పంచవర్ష ప్రణాళికకు సంబంధించిన ప్రతిపాదనలను ప్రధానంగా చర్చిస్తారు.చైనావ్యాప్తంగా అనేక ప్రాంతాల నుండి క మ్యూనిస్టుపార్టీ శాఖలకు ప్రాతినిధ్యం వహిస్తూ ప్లీనంలో పాల్గొంటారు. ఈనెల 23వ తేదీ వరకూ సమావేశాలు జరుగుతాయి. జాతీయ అభివృద్ధికి సంబంధించిన కీలకమైన బృహత్తర ప్రణాళికకు ఒక రూపం ఇస్తారు.

## వారసత్వ జోరు

(3వ పేజీ తరువాయి)

(కేంద్ర మంత్రి జితన్ రాం మాంజీ కోడలు), మోర్వా నియోజకవర్గం నుంచి జన్‌సూరజ్‌కు చెందిన జాగృతి ఠాకూర్ (ప్రముఖ సోషలిస్ట్ నాయకుడు కర్పూరీ ఠాకూర్ మనవరాలు) బెల్హార్ స్థానం నుంచి నామినేషన్ పత్రాలు దాఖలు చేసిన చాణక్య ప్రసాద్ రంజన్ (జనతా దళ్ (యు) కు చెందిన బంకా లోక్‌సభా నియోజకవర్గం ఎంపి గిరధారి ప్రసాద్ యాదవ్ కుమారుడు) ఎన్నికల బరిలో ఉన్నవారిలో ఉన్నారు. వీరితో పాటు గయ్‌ఘాట్ నుంచి పోటీచేస్తున్న జనతాదళ్ (యు)కు చెందిన కోమల్ సింగ్ (రాంవిలాస్ పాశ్వాన్ యొక్క లోక్ జన్‌శక్తి పార్టీ (ఎల్‌జెపి)కి చెందిన ఎంపి వీణాదేవి), అంతేకాకుండా జెడి (యు)కు చెందిన చేతన్ ఆనంద్ (పార్టీ ఎంపి లవ్లీ ఆనంద్ కుమారుడు) నబీనగర్ నియోజకవర్గం నుంచి, బాంకీపోర్ నుంచి నితిన్ నబిన్ ( దివంగత బిజెపి నేత నబిన్ కిశోర్ సిన్హా కుమారుడు), దిగా స్థానం నుంచి సంజీవ్ చౌరసాయి (బిజెపి నేత గంగా ప్రసాద్ చౌరాసియా కుమారుడు), షాహ్‌పూర్ నియోజకవర్గం నుంచి రాహుల్ తివారీ ( ఆర్‌జెడి ప్రముఖుడు శివానంద్ తివారీ కుమారుడు), షాహ్‌పూర్ స్థానం నుండి రాఖేష్ ఓఝా ( దివంగత బిజెపి నాయకుడు విశ్వేశ్వర్ ఓఝా), మొకామా నియోజకవర్గం నుంచి వీణాదేవి (ఇటీవలే ఆర్‌జెడిలో చేరిన సురాజ్‌భన్ సింగ్ భార్య), లాల్ గంజ్ నుంచి శివానీ శుక్లా ( ఆర్‌జెడిలో బలమైన నాయకుడు మున్నాశుక్లా కూతురు) ఉన్నారు. రాజవంశాలు రాజకీయాలలోకి రావడం గురించి విద్యార్థి వికాస్, అసిస్టెంట్ ప్రొఫెసర్ (ఎకనామిక్స్), ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ స్టడీస్ (పాట్నా)కు చెందిన ఎ.ఎన్. సిన్హా 'పిటిఐ'తో మాట్లాడుతూ 'రాజవంశాలు రాజకీయాలలోకి ప్రవేశించే విధానం చూస్తే అన్ని రాజకీయ పార్టీలు సైద్ధాంతిక కట్టుబాట్లు, రాజ్యాంగ విలువలు, ప్రజాస్వామిక సూత్రాలను కనీసం పట్టించుకోవడం లేదనిపిస్తుంది' అని చెప్పారు. 'గత 77సంవత్సరాలుగా విద్యకు ప్రాధాన్యత ఇవ్వని ఫలితంగా రాజకీయాలలోకి ప్రవేశించే వంశపారంపర్య నాయకులకు వ్యతిరేకంగా ప్రజలు తమ గొంతుకలను వినిపించాల్సిన అవసరం ఎంతైనా ఉంది' అని ఆయన అన్నారు. బిహార్‌లోని ఏపార్టీ కూడా రాజవంశాలు రాజకీయాలలోకి వచ్చేంత వరకూ నైతికంగా ఉన్నతంగా చెప్పుకోలేదని సిన్హా తెలియజేశారు. 'బిహార్‌లోని గ్రామీణ జనాభా విద్యా స్థాయి తాజా కుల సర్వే ప్రకారం, బిహార్‌లో కేవలం 14.71 శాతం మంది మాత్రమే 10వ తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణులయ్యారు. వారు రాజకీయంగా కాదు, అందుకే రాజకీయ పార్టీలు తక్కువ చదువుకోని వారి ప్రయోజనాన్ని పొంది రాజవంశాలు ఎన్నికల బరిలోకి దిగడానికి అనుమతిస్తాయి' అని వికాస్ జోడించారు. ఆర్‌జెడి రాష్ట్ర శాఖ అధికార ప్రతినిధి మృత్యుంజయ్ తివారీ 'పిటిఐ'తో మాట్లాడుతూ ఒక సాధారణ పార్టీ కార్యకర్త ఎన్నికలలో పోటీ చేయడం గురించి ఆలోచించలేదని అన్నారు. అదే సమయంలో, సాధారణ పార్టీ కార్యకర్తలకు ప్రధాన గ్లామర్ ఇవ్వకపోవడం ప్రతీ భారతీయ ఎన్నికల్లోనూ అంతర్భాగంగా మారిందన్నారు. అభ్యర్థి రాజకీయ పార్టీల నిధులను అదుపులేకుండా ఉపయోగించడం వల్ల ఎన్నికల వేదికను అసమానంగా మార్చాయని ఆయన చెప్పారు.'ప్రజలకు సేవ చేసే విషయంలో సమర్థులు, నిబద్ధత కలిగిన నాయకులు, కార్యకర్తలకు మాత్రమే ప్రాముఖ్యత ఇవ్వబడుతుంది' అని బిహార్ బిజెపి అధికార ప్రతినిధి నీరజ్‌కుమార్ 'పిటిఐ'తో అన్నారు.

## ఢాకా విమానాశ్రయంలో అగ్ని ప్రమాదం

**ఢాకా:** ఢాకా విమానాశ్రయంలో శనివారం మధ్యాహ్నం జరిగిన భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. ఇంపోర్టుల కాంప్లెక్స్‌లో జరిగిన ఈ అగ్ని ప్రమాదంలో ఒక బిలియన్ డాలర్లు విలువైన సరుకు దగ్ధమైందని బంగ్లాదేశ్ వస్త్ర ఉత్పత్తిదారులు, ఎగుమతిదారుల సంఘం (బిజిఎంఇఎ) ఆదివారం ప్రకటించింది. ఈ భారీ అగ్నిప్రమాదంలో శనివారం విమానాశ్రం నుండి ప్రయాణికుల రాకపోకలు స్తంభించాయి. దాదాపు ఏడు గంటలకుపైగా అగ్నిమాపక బృందాలు కష్టపడి మంటలను అదుపులోకి తీసకువచ్చాయి. ఈ అగ్ని ప్రమాదం వల్ల కీలకమైన కార్గో విలేజ్‌కు ఎలాంటి నష్టం వాటిల్లలేదని అధికారులు చెప్పారు. ఈ ప్రమాదంలో ఎక్కువగా వస్త్రాలే దగ్ధమయ్యాయి. బంగ్లాదేశ్ గార్మెంట్ వ్యాపారులు ప్రతిరోజూ 600 టన్నుల డ్రై కార్గోను ఎగుమతి చేస్తూ ఉంటారు. సీజన్ ఎక్కువగా ఉన్న సమయాల్లో ఈ ఎగుమతులు రోజులు 1200 టన్నుల మేరకు కూడా జరుగుతూ ఉంటాయి. నావికాదళం, వైమానికదళాలకుచెందినఅగ్నిమాపకబృందాలు మంటలను అదుపుచేశాయి.

## వారంతా విప్లవ ద్రోహులు

(3వ పేజీ తరువాయి)

ప్రవేశ పెట్టారన్నారు. దానిని కేంద్ర కమిటీ తోసిపుచ్చిందన్నారు. కగార్ దాడిలో పార్టీ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావు మరణించిన తర్వాత సోనులో నిర్మాణ బలహీనతలు, శత్రువు ముందు మోకరిల్లేలా చేశాయన్నారు. నిజాయితీ కలిగిన విప్లవకారులు విప్లవోద్యమం క్లిష్ట పరిస్థితిలో ఉన్నప్పుడు చరిత్రను, వర్తమానాన్ని, భవిష్యత్తును విశ్లేషిస్తారని కానీ సోను అలా చేయలేదని ఆయన విడుదల చేసిన ప్రకటన పార్టీ పంథాకు వ్యతిరేకంగా ఉందని లేఖలో తెలిపారు. బూర్జువా పార్టీకి, విప్లవ పార్టీకి మధ్య ఉన్న వైరుధ్యాన్ని సోను గుర్తించ లేదన్నారు. సోను లొంగిపోవడం పార్టీకి నష్టమేనని కానీ ఈ పరిస్థితి సుదీర్ఘ కాలం ఉండబోదన్నారు. ఎవరైనా ప్రాణ భీతి ఉన్నవారు లొంగిపోవచ్చు కానీ పార్టీకి , ప్రజలకు చెందిన ఆయుధాలను శత్రువుకు అప్పగించకూడదని కోరుతున్నాం. ఇది విప్లవ ద్రోహమే అవుతుందని ఇటువంటి శక్తులకు శిక్ష తప్పదని లేఖలో హెచ్చరించారు. విప్లవోద్యమ పురోగమనం కోసం ఆత్మవిశ్వాసంతో, ధైర్యసాహసాలతో ముందుకు సాగాలని లేఖలో పేర్కొన్నారు.

## ప్రాణాలతో పట్టుకున్నాం

(3వ పేజీ తరువాయి)

పోలీసులు రెండు రోజులుగా నిందితుడి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ఆరో ఠాణా పరిధిలోని సారంగాపూర్ శివారు ప్రాంతంలోని ఓ షెడ్డులో రియాజ్ తలదాచుకున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. అటుగా వెళ్లిన పోలీసులను చూసి రియాజ్ పారిపోయే ప్రయత్నం చేయగా.. ఆసిఫ్ అనే వ్యక్తి అతన్ని పట్టుకోవడానికి యత్నించాడు. దీంతో రియాజ్ కత్తితో ఆ వ్యక్తిపై దాడి చేశాడు. వెంటనే పోలీసులు రియాజ్‌ను చుట్టిముట్టి అదుపులోకి తీసుకున్నారు. గాయపడిన నిందితుడిని పోలీసులు ప్రభుత్వాసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.




# తప్పులకు తావివ్వొద్దు

### శిక్షణ పొందిన సర్వేయర్లకు సిఎం రేవంత్‌రెడ్డి హెచ్చరిక
### భూ యజమానుల హక్కులు కాపాడాలని సూచన

**ప్రజాపక్షం/హైదరాబాద్:**భూయజమానుల హక్కులను కాపాడి, భూ సరిహద్దులను నిర్ణయించే అధికారాన్ని శిక్షణ పొందిన సర్వేయర్లపైన పెట్టబోతున్నానమని, అందరూబాధ్యతగాపనిచేయాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి సూచించారు. ఈ క్రమంలో తప్పులకు తావిస్తే ప్రజలు 'మీ'తో పాటు ప్రభుత్వంపైన కూడా తిరగడబే అవకాశాలు ఉన్నాయని హెచ్చరించారు. ధరణి చట్టాన్ని అడ్డం పెట్టుకుని ఆదిపత్యం చేలాయించి, భూమిని దోచుకోవాలనుకున్న దొరలకు ఎన్నికల్లో ప్రజలు గుణపాఠం చెప్పి, వారిని బంగాళాఖాతంలో విసిరిపడేశారని అన్నారు. తమ (కాంగ్రెస్) విజయానికి అనేక కారణాలు ఉండొచ్చని, కానీ వారి ('బిఆర్‌ఎస్) ఓటమికి ప్రధాన కారణం మాత్రం ధరణజ అనే భూతం అని చెప్పారు. శిక్షణ పొందిన సర్వేయర్లకు హైదరాబాద్‌లోని శిల్పకళా వేదికలో సిఎం రేవంత్ రెడ్డి ఆదివారం లైసెన్సులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, మేయర్ విజయలక్ష్మి ఎంఎల్ఎలు అరికెపూడిగాంధీ, సామ్యూల్,రాంమోహన్ రెడ్డి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ధరణి అనే భూతాన్ని పెంచి పోషించి, భూమిపైన ఆధిపత్యంచేలాయించాలని ఒక కుటుంబం, రాజకీయ పార్టీ అనుకున్నదని, అందుకే వారికి గుణపాఠం చెప్పి, భూమికి విముక్తి కలిగించాలని తెలంగాణ ప్రజలు నిర్ణయించారని వివరించారు. కన్నతల్లి లాంటి భూమిపైన ఆదిపత్యం చేలాయించాలని ఎవరైనా అనుకుంటే, సామన్యుడు కూడా తిరగబడే చరిత్ర తెలంగాణ ప్రాంతానికి ఉన్నదన్నారు. తమ సైన్యం, ప్రతినిధులు 'మీరేనని' తెలంగాణ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.దేశ జిడిపిలో తెలంగాణ వాటా ప్రస్తుతం 5 శాతంగా ఉందని, దీనిని 10 శాతానికి చేరాలన్నారు. 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని సిఎం పునరుద్ఘాటించారు.

### త్వరలో గ్రూప్ - 3,4 నియామకపత్రాలు అందజేస్తాం

త్వరలో గ్రూప్ 3,4అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేస్తామని సిఎం రేవంత్ రెడ్డి హామీనిచ్చారు. గత ప్రభుత్వం నోటిఫికేషన్లు ఇవ్వలేదని,ఇచ్చినాపరీక్షలుపెట్టలేదని, ఒకవేళ పరీక్షలు పెట్టిన ప్రశ్నపత్రాలు జిరాక్స్ సెంటర్లలో దొరికేవని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో టిజిపిఎస్‌సి పునరావాస కేంద్రంగా ఉండేదని, దందాలకు సెంటర్‌గా మారిందని, అందుకే టిజిపిఎస్‌సిని ప్రక్షాళన చేశామని వివరించారు. తమ ప్రభుత్వం వచ్చిన ఏడాదిలోనే 60 వేల ఉద్యోగాలు భర్తీ చేశామన్నారు. నిదులు, నియామకాలు, నీళ్లు అని అధికారంలోనికి వచ్చి పదేళ్లు అయినప్పటికీ పట్టించుకోలేదని ఆరోపించారు. కరీంనగర్‌లో వారి కుటుంబ సభ్యులు ఓడిపోతే తక్షణమే వారికి ఉద్యగం ఇచ్చారని చెప్పారు.

### శ్రమకు తగిన ఫీజులే తీసుకోండి

భూమి విషయంలో రైతుల నుంచి ఎక్కువ మొత్తంలో ఫీజులను వసూలు చేయవద్దని, శ్రమకు తగిన ఫీజును మాత్రమే తీసుకోవాలని, రైతు రాజు కావాలంటే సర్వేయర్లు కష్టపడాలని సిఎం రేవంత్ రెడ్డి సూచించారు. రైతుకుఅన్యాయంచేయాలని చూస్తే, అది మన కుటుంబ సభ్యులకే అన్యాయం చేసినట్టని అన్నారు. రైతే దేశానికి వెన్నెముక అని, అలాంటి రైతుకు అండగా ఉండాలన్నారు. ధరణి అనే చట్టం కొద్ది మంది దొరలకు చుట్టంగా మారిందని, ఈ ధరణి అనే దరిద్ర్యం ఒక ఎంఆర్‌ఒపై పెట్రోల్ పోసి తగులబెట్టారని, ఇబ్రహీంపట్నంలో ఒక జంట హత్యలకు కారణమైందని సిఎం గుర్తు చేశారు. సర్వేయర్లు తప్పు చేస్తే అది ప్రభుత్వాకి కూడా చెడ్డపేరు వస్తుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో సర్వేయర్లు కూడా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం అధికారంలోకి రాగానే తాము ధరణి భూతం నుంచి విముక్తి కల్పించామన్నారు. పదేళ్లుగా ఉద్యోగ నియామకాలపై గత పాలకులు నిర్లక్ష్యం వహించారని, ప్రజా ప్రభుత్వంలో ఉద్యోగ నియామక ప్రక్రియను చేపట్టి నిరుద్యోగుల కళ్లల్లో ఆనందం చూస్తున్నామని ఆయన చెప్పారు.

### యుద్ధం జరిగిందే భూమి ఆధిపత్యంపైన..

భూమిపైన ఆదిపత్యం చేలాయించి, భూములను ఆక్రమించుకోవాలని అనుకున్నప్పుడు నిటారుగా నిలబడి కోట్లాడిన చరిత్ర తెలంగాణ గడ్డకు ఉన్నదని సిఎం రేవంత్‌రెడ్డి అన్నారు. భూమి కోసమే తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం జరిగిందని, నల్లగొండ, వరంగల్ జిల్లాలో ఎర్ర జెండా ఎగిరిందని గుర్తు చేశారు. 'జల్ జంగల్ జమీన్' నినాదంతోనే కొమురంభీమ్ పోరాటం చేశారని, చాకలి ఐలమ్మకు చెందిన భూమిని ఆక్రమించుకోవాలని ప్రయత్నిస్తే ఆమె వీరనారిగా మారి తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తినిచ్చిందన్నారు. యుద్ధం జరిగిందే భూమిమీద ఆధిపత్యం కోసమని, తెలంగాణలో జరిగిన ప్రతీ పోరాటం కూడా భూమి చుట్టూనే జరిగిందని వివరించారు.

### ప్రజలకు వ్యతిరేకంగా పనిచేయకండి: మంత్రి పొంగులేటి

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రజలకు వ్యతిరేకంగా పని చేయకుండా, ప్రజాప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా చిత్తశుద్ధితో పనిచేయాలని సర్వేయర్లకు సూచించారు. హైదరాబాద్ దశాబ్దాల తరబడి తీవ్ర అసంతృప్తితో ఉన్న తెలంగాణ రైతాంగానికి లైసెన్స్ సర్వేయర్ల నియామకం రూపంలో రాష్ట్ర ప్రభుత్వం దీపావళి కానుకను అందించిందని అన్నారు. గత ప్రభుత్వం ధరణి పేరుతో చేసిన తప్పులను తమ ప్రభుత్వం సరిదిద్దే కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. బిసి,ఇబిసి, ఎస్‌సి,ఎస్‌టిలకు చెందిన సుమారుపది వేల మంది దరఖాస్తు చేసుకోగా, ఏడువేల మందికి శిక్షణ ఇచ్చామని వీరిలో 3456 మంది క్షేత్రస్థాయిలో శిక్షణ తీసుకున్నారని వివరించారు. భూములకు సంబంధించి 9.80 లక్షల దరఖాస్తులు వచ్చాయని, వీటిని తమ ప్రజా ప్రభుత్వం దశలవారీగా పరిష్కరిస్తోందన్నారు.

## 21 ఏళ్లకు తగ్గించాలి

(3వ పేజీ తరువాయి)

మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి సభాధ్యక్షత వహించగా, సిఎం రేవంత్ రెడ్డి, టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్‌గౌడ్, మంత్రులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, మాజీ ఎంపి వి.హనుమంత రావు, ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, హరికరవేణు గోపాల్, తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ చిన్నారెడ్డి, మాజీ కేంద్ర మంత్రి సల్మాన్ ఖుర్షీద్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సల్మాన్ ఖుర్షీద్‌కు 'రాజీవ్ గాంధీ సద్భావన అవార్డు'ను సిఎం రేవంత్ రెడ్డి ప్రదానం చేశారు. అంతకుముందు ఏర్పాటు చేసిన జాతీయజెండాను మహేష్ కుమార్‌గౌడ్ ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా సిఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ గాంధీ కుటుంబం దేశానికి స్ఫూర్తినిచ్చిందని, దేశం కోసం మూడు తరాలు ప్రాణాలర్పించిన చరిత్ర గాంధీ కుటుంబానిదని దేశ సమగ్రతను కాపాడేందుకు ఉక్కు మహిళ ఇందిరా గాంధీ ప్రాణాలు అర్పించారని, ఇందిర వారసత్వాన్ని కొనసాగిస్తూ రాజీవ్ గాంధీ కూడా దేశం కోసం ప్రాణాలర్పించారని వివరించారు. 18 ఏళ్లకే ఓటు హక్కును కల్పించి దేశ అభివృద్ధిలో యువతను భాగస్వామ్యం చేసిన మహనీయుడు రాజీవ్ గాంధీ అని అన్నారు. గాంధీ కుటుంబంతో సల్మాన్ ఖుర్షీద్‌కు ఉన్న అనుబంధం ఈనాటిది కాదని, మూడు తరాలుగా వారి కుటుంబం గాంధీ కుటుంబంతో కలిసి పని చేస్తోందన్నారు.గత 35 ఏళ్లుగా రాజీవ్ గాంధీ సద్భావన యాత్ర జరుగుతోందన్నారు. గాంధీ పదం భారతదేశానికి పర్యాయపదం అని అన్నారు. బ్రిటీషర్లపై పోరాడిన మహాత్మా గాంధీని వారు ఏమీ చేయలేకపోయారని, స్వాతంత్ర్యం వచ్చిన కొద్ది నెలల్లోనే మతతత్వ వాదులు గాంధీని పొట్టనపెట్టుకున్నారని సిఎం చెప్పారు. గాంధీని హత్య చేసిన వారు బ్రిటీషర్ల కంటే ప్రమాదకరమైన వ్యక్తులన్నారు. ఇందిరాగాంధీ వారసత్వం, త్యాగాలను రాజీవ్‌గాంధీ పుణికిపుచ్చుకున్నారని, దేశ సమగ్రతను కాపాడేందుకు ఆయన ఎంతో కృషి చేశారని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. మతసామరస్యం దెబ్బతీసి దేశాన్ని విచ్ఛిన్నం చేసేటపుడు రాజీవ్‌గాంధీ సద్భావన యాత్ర చేశారన్నారు.

### ఆ 22 శాతం బిఆర్‌ఎస్ ఓట్లు ఎవరికి చేరాయి..?

గత అసెంబ్లీ ఎన్నికల్లో 37 శాతం ఓట్లు సాధించిన బిఆర్‌ఎస్, నాలుగు నెలల తర్వాత జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో 15 శాతానికి పడిపోయిందని, ఆ 22 శాతం బిఆర్‌ఎస్ ఓట్లు ఎవరికి చేరాయని, ఎవరి మధ్యలో అవగాహన ఉన్నదని, ఎవరు ఎవరిని బలపరుస్తున్నారో అర్థం చేసుకోవాలని సిఎం అన్నారు. సల్మాన్ ఖుర్షీద్ మాట్లాడుతూ హైదరాబాద్‌తో తనకు సుదీర్ఘ అనుబంధం ఉన్నదని, ఇది మరింత బలపడుతోందన్నారు. పొలాల్లోని పండే ధాన్యం పైన హిందూ,ముస్లిం అని రాసి ఉండదని, వారి రక్తం కూడా వేర్వేరుగా ఉండదన్నారు.మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశం ఒక సెక్యూలర్ దేశంగా ఉండాలని, అన్ని మతాలు, కులాలు, జాతులు కలిసి మెలిసి ఉండాలని,సామాజిక న్యాయం ఉండాలని నిత్యం కాంగ్రెస్, గాంధీ కుటుంబం ఎల్లప్పుడూ ఆకాక్షించిందన్నారు. దేశాన్ని విచ్ఛిన్నం చేసి,మతాలను విభజించి, రాజకీయ లబ్ధి పొందేందుకు కేంద్రంలోని బిజెపి ప్రయత్నిస్తోందని మండిపడ్డారు. బిసి రిజర్వేషన్లకు 42 శాతానికి ఎవరు చిత్తశుద్ధి పనిచేస్తున్నారు?, ఎవరు చేయడం లేదో తెలంగాణ సమాజం ఆలోచించాలని సూచించారు.

## 'నో కింగ్స్ ఇన్ అమెరికా'

(3వ పేజీ తరువాయి)

లక్షలమంది ప్రజలు నిరసన ప్రదర్శనల్లో పాల్గొన్నారు. ప్రజలతోపాటు దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలలో ప్రతిపక్ష డెమొక్రటిక్‌పార్టీ నాయకులు ప్రదర్శనల్లో పాల్గొన్నారు. గడచిన 250 ఏళ్ళ దేశ చరిత్రలో లక్షలమందితో జరిగిన నిరసనలలో చాలా ప్రశాంతంగా జరిగిన ప్రదర్శనలుగా ఈరోజు చరిత్రలో నిలిచిపోతుందని ఒక ప్రదర్శకుడు వ్యాఖ్యానించారు. ఇటీవల రాయిటర్స్ సంస్థ నిర్వహించిన సర్వేలో కేవలం 40 శాతం ప్రజలు మాత్రమే అమెరికాలో ట్రంప్‌ను సమర్థిస్తున్నారు. 58 శాతం మంది వ్యతిరేకిస్తున్నారు.
''నో కింగ్స్ ఇన్ అమెరికా'' అని రాసి ఉన్న ప్ల కార్డులను ప్రదర్శకులు ప్రదర్శించారు. విచిత్ర వేషధారణలతో, డైనోసార్ తొడుగులు ధరించి, పెద్ద పెద్ద బ్యానర్లతో ప్రదర్శకులు అనేక ప్రాంతాలలో తమ నిరసన తెలియజేశారు. ముఖ్యంగా ట్రంప్ అనుసరిస్తున్న వలస వ్యతిరేక విధానాన్ని ప్రతిఘటిస్తూ ప్రదర్శనలు జరిగాయి. ఈ ఏడాది జనవరిలో ట్రంప్ అధికారంలోకి వచ్చినప్పటినుండీ తన అధ్యక్ష అధికారాల పరిధిని బాగా విస్తరించారు. తన పాలనకు శత్రువులనిపించేవారికి కూడా ప్రాసిక్యూట్ చేయాలని ఉన్నతస్థాయీ అధికారులకు ట్రంప్ అదేశాలు జారీ చేశారు. పాతకాలపు చట్టాలను కూడా ట్రంప్ వెలికితీసి అనేక రాష్ట్రాలపై ముఖ్యంగా డెమొక్రాట్లు అధికారంలో ఉన్న ప్రాంతాలపై కూడా తన పట్టుబిగించేందుకు ప్రయత్నాలు ప్రారంభించారు. సంక్షోభంలో ఉన్న దేశాన్ని సంస్కరించి తిరిగి ఒకదారిలో పెట్టేందుకు, దేశాన్ని పునర్నిర్మించేందుకు ఇలాంటి చర్యలు తీసుకోక తప్పదని ట్రంప్ తన విధానాలను సమర్థించుకోవడంతో ఆయనపై మరింత వ్యతిరేకత పెరుగుతోంది. దీంతో ఆయనకు వ్యతిరేకంగా అనేక కోర్టుల్లో కేసులు నమోదయ్యాయి.
ఫ్రీలాన్స్ జర్నలిస్టు, ఎడిటర్ బెత్ జాస్లోఫ్ మాట్లాడుతూ, దేశంలో ఫాసిజానికి వ్యతిరేకంగా తాను ఈ నిరసన ప్రదర్శనలో భాగస్వామినైనట్లు చెప్పారు.ట్రంప్ హయాంలో దేశంలో నియంతృతపాలన సాగుతోందని ఆమె విమర్శించారు. ప్రదర్శనలో పాల్గొన్న న్యూజెర్సీకి చెందిన రిటైర్డ్ ఎలక్ట్రానిక్ ఇంజనీరు మస్సిమో మాస్కోలీ (68) మాట్లాడుతూ, ''ప్రస్తుత పరిస్థితుల్లో దేశంలో మేం ప్రభుత్వాన్ని నమ్మలేం, న్యాయస్థానాన్ని నమ్మలేం, చట్టాన్ని నమ్మలేం, కార్యనిర్వాహక వ్యవస్థను, చట్టసభ కాంగ్రెస్‌ను కూడా నమ్మలేం, అందువల్ల వీటికి వ్యతిరేకంగా వీధుల్లోకి వచ్చాం'' అన్నారు. ట్రంప్ ప్రభుత్వం దేశంలో లక్షలమంది ప్రజల హెల్త్‌కేర్ నిధులలో కోత పెట్టిందని, లక్షలమంది వలస ప్రజలను అణచివేసిందని ఆయన విమర్శించారు.
న్యూయార్క్,వాషింగ్టన్ డి సి, చికాగో, మియామి, లాస్‌ఏంజెల్స్ సహా అనేక ప్రాంతాలలో లక్షలమంది ఈ నిరసన ప్రదర్శనల్లో పాల్గొన్నారు. న్యూయార్క్‌లోని ఐకానిక్ టైమ్స్ స్క్వేర్ ప్రాంతం వేలాదిమంది ప్రదర్శకులతో కిక్కిరిసిపోయింది. టైమ్‌స్క్వేర్ సెవెన్త్ ఎవెన్యూలో 20,000 మంది ప్రదర్శకులు నిరసనలో పాల్గొన్నారు. వారి నినాదాలతో ఆ ప్రాంతం దద్దరిల్లింది. న్యూయార్క్‌లో 1,00,000 మంది ప్రదర్శకులు వివిధ ప్రాంతాల్లో ప్రదర్శనలు చేశారని, ఐతే వారిలో ఎవ్వరినీ అరెస్టు చేయలేదని నగర పోలీసు అధికారులు చెప్పారు. దేశంలో రాజ్యాంగం ఒక ప్రత్యామ్నాయం కాదు, రాజ్యాంగమే అత్యున్నతమైనది, రాజ్యాంగబద్ధ పాలన కావాలి అంటూ ప్రదర్శకులు నినాదాలు చేశారు. ట్రంప్ గడచిన తొమ్మిదినెలలకాలంలో పాలనను వ్యతిరేకిస్తూ వివిధ కోర్టుల్లో అనేక కేసులు నమోదయ్యాయి. ఈ కేసులలో దాదాపు తీర్పులన్నీ ఆయనకు వ్యతిరేకంగా వచ్చినవే. న్యాయస్థానాలు ఆయనకు వ్యతిరేకంగా వ్యాఖ్యలు చేస్తూ స్టేలు జారీ చేసిన కేసులు అనేకం ఉన్నాయి. ట్రంప్ టారిఫ్‌ల విధానాన్ని, వలస ప్రజల వ్యతిరేక విధానాన్ని పలు దేశాలు ప్రతిఘటిస్తున్నాయి. టారిఫ్‌లు విధించడంలో పొరుగుదేశాలపట్ల మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలని, గౌరవంగా వ్యవహరించాలని అనేక దేశాలు కోరుతున్నాయి. ఈ విషయంలో చైనా చాలా బాహాటంగా ట్రంప్‌కు నిరసన తెలియజేసింది. ఐతే ఈ ప్రదర్శనలు ప్రారంభం కాకముందునుండే ట్రంప్ అనుచరులు, ఆయన మిత్రులు ఈ ''నో కింగ్స్ ఇన్ అమెరికా'' ఉద్యమాన్ని విమర్శించడం ప్రారంభించారు. వామపక్ష తీవ్రవాద ఆంటిఫా ఉద్యమకారులతో ఈ ప్రదర్శకులకు సంబంధాలు ఉన్నాయని ట్రంప్ భజనపరులు ఆరోపణలు ప్రారంభించారు. వీటిని ''అమెరికాను ద్వేషించే ప్రదర్శనలు''గా ట్రంప్ సమర్థకులు అభివర్ణించారు.

## మట్టిలో మాణిక్యాలను వెలికి తీయాలి

**ప్రజాపక్షం/మంగపేట:** మండలంలో నిరుపంగా ఉన్నా భూములు ఎన్నో ఉన్నవి వాటిని రెవెన్యూ అధికారులు వెలికి తీయాలి. ఆ భూములను క్రీడా ప్రాంగణాలుగా తీర్చిదిద్దాలి అని బిజెపి మండల మీడియా ఇంచార్జి ఎంబటి నవీన్ అన్నారు. హైదరాబాదులో ఒక ఆటో డ్రైవర్ కొడుకు మహమ్మద్ సిరాజ్ నేడు డిఎస్పి గా క్రీడా కోట ద్వారా ఉద్యోగాన్ని సాధించాడు. అదేవిధంగా అతని ఆదర్శంగా తీసుకొని గ్రామీణ యువత క్రీడలను నమ్ముకొని ఉద్యోగాలను సంపాదించే విధంగా యువత ఆలోచనలు మత్తు నుండి మంచి భవిష్యత్తు లక్ష్యం వైపు నడిపించే విధంగా ప్రభుత్వ విధానాలు ఆలోచనలు మెరుగుపడాలి అన్ని మండల కేంద్రాలతో పాటు గ్రామ క్షేత్రస్థాయిలలో కూడా క్రీడా ప్రాంగణాల ఏర్పాటుకు తెలంగాణ రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ సీతక్క ప్రత్యేక చొరవ తీసుకొని క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేయాలి.

## 42శాతం బిసి రిజర్వేషన్లపై బంద్ విజయవంతం పట్ల సిపిఐ కృతజ్ఞతలు

**ప్రజాపక్షం/మహబూబాబాద్ :** స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బంద్ లో భాగంగా మహబూబాబాద్ జిలాల కేంద్రంలో బంద్‌కు సహకరించిన ప్రతి ఒక్కరికి సిపిఐ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి బి.విజయసారథి కృతజ్ఞతలు తెలిపారు. బంద్‌కు సహకరించిన రాజకీయ పార్టీల ప్రతినిధులకు, ప్రజా సంఘాలకు, బిసి సంఘాలకు, బి సి బిడ్డలకు, వ్యాపార సంస్థలకు విద్యాసంస్థలకు ప్రభుత్వ, ప్రైవేటు ఆఫీసులందరికీ సిపిఐ పక్షాన ఆయన అభినందనలు తెలిపారు. బంద్‌ను విజయవంతం అవడంతో ఇప్పటికైనా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఆర్టికల్ 9లో చేర్చి బిసి రిజర్వేషన్లు కల్పించాలని, అందుకు రాష్ట్రానికి చెందిన కేంద్ర మంత్రులు కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని విజయసారథి డిమాండ్ చేశారు.

బిసిలకు రిజర్వేషన్లు కల్పించే వరకూ ఉద్యమం కొనసాగుతూనే ఉంటుందని, తక్షణమే 42శాతం బిసి రిజర్వేషన్లపై కేంద్రం స్పష్టత ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.

## మెరుగైన సేవలు అందించాలి



**ప్రజాపక్షం/నెక్కొండ:** ఉద్యోగులు నిర్లక్ష్యం వీడి వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాలని రిటైర్డ్ ఏఈ చల్ల రఘోత్తంరెడ్డి అన్నారు. ఆదివారం నెక్కొండలోని మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో జరిగిన గ్రామసభకు ముఖ్యఅతిథిగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్‌రెడ్డి హాజరయ్యారు. స్థానిక విద్యుత్ సమస్యలపై రిటైర్డ్ ఏఈ చల్ల రఘోత్తంరెడ్డి, ప్రస్తుత ఏఈ, విద్యుత్ సిబ్బందిని గట్టిగా నిలదీశారు. ప్రతీసారి జరుగుతున్న గ్రామసభకు ఏఈ హాజరు కాకపోవడం విచారకరమన్నారు. రోజు నెక్కొండలో 11 కేవీ ట్రిప్ పదే పదే జరుగుతుందని దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. గ్రామంలో మిడిల్ పోల్స్ డ్యామేజీగా ఉన్నాయని ఈ సమస్యను త్వరగా పరిష్కరించాలన్నారు. హైస్కూల్ సెంటర్‌లో నిత్యం ప్రజలు రద్దీగా తిరిగే ప్రాంతంలో ట్రాన్స్‌ఫార్మర్ ఎర్తెన్ వేయలేదన్నారు. చాలా ప్రాంతాలలో స్తంభాలు శిథిలావస్థలో ఉన్నాయని వీటిని త్వరగా మార్చాలన్నారు. గ్రామంలో విద్యుత్ సమస్యల్ని వెంటనే పరిష్కరించాలన్నారు. దీనిపై ఏఈ చిరంజీవి స్పందిస్తూ త్వరలోనే అన్ని సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. పంచాయతీ కార్యదర్శి దయ్యాల సదానందం, ఎమ్మార్పీఎస్ నాయకుడు వెంకటేశ్వర్లు, వినయ్, నేతుల సారంగపాణి, ఆశా వర్కర్లు, విద్యుత్ సిబ్బంది, పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## నర్సంపేట వ్యవసాయ మార్కెట్‌కు రెండు రోజులు సెలవు

**ప్రజాపక్షం/ నర్సంపేట :** నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కు సోమవారం, మంగళవారం రెండురోజులు సెలవులని నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈనెల 20వ తేదీ సోమవారం రోజున నరక చతుర్దశి, 21న మంగళవారం వారాంతపు సెలవు కావడంతో మార్కెట్‌కు రెండురోజులు సెలవు ప్రకటించడం జరిగిందని, రైతులుసోదరులు సరుకులను మార్కెట్‌కు తీసుకురావొద్దని సూచించారు. ఈనెల 22 నుండి మార్కెట్ యాధావిధిగా కొనసాగుతుందని, రైతులు సహకరించాలని కోరారు.

## అన్సాన్ పల్లి నూతన యూత్ కాంగ్రెస్ కమిటీ ఎన్నిక



**ప్రజాపక్షం/మల్హర్:** రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు ఆదేశాల మేరకు ఆదివారం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గద్దం క్రాంతి, భూపాలపల్లి జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మండల రాహుల్, మాజీ సర్పంచ్ గుగులోత్ జగన్ నాయక్‌ల ఆధ్వర్యంలో అన్సాన్ పల్లి యూత్ కాంగ్రెస్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అన్సాన్ పల్లి యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా కుడుముల శ్రీనివాస్ రెండో సారి ఎన్నికవగా ఉపాధ్యక్షులుగా అల్లూరి మధుకర్, ప్రధాన కార్యదర్శిగా నాసాని కుమార్, కార్యదర్శిగా జాలోత్ సమ్మయ్య, కోశాధికారిగా కాసర్ల రమేష్, అధికార ప్రతినిధిగా భూక్యా శ్రీనివాస్, ప్రచార కమిటీ కన్వీనర్‌గా బోయిని నవీన్, కార్యవర్గ సభ్యులుగా సజ్జల సురేష్, అల్లూరి రమేష్, ఇంజాపూరి శ్రీనివాస్, దూలం శ్రీనివాస్, సురేష్, రజనీకాంత్, తదితరులు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో మండలి మార్కెట్ కమిటీ డైరెక్టర్ దూలం సులోచన, పిఏసిఎస్ డైరెక్టర్ సర్వనాయక్, మాజీ ఎంపీటీసీ భూక్య స్వప్న రఘు, బూత్ కమిటీ అధ్యక్షులు నానుమాల కుమార్ నాయకులుపాల్గొన్నారు.

## ఏడుగురు పేకాట రాయులు అరెస్టు

**ప్రజాపక్షం/గోవిందరావుపేట :** చల్వాయి గ్రామంలో ఆదివారం పేకాట ఆడుతున్నారన్న నమ్మదగిన సమాచారంతో పస్రా ఎస్సై అచ్చ కమలాకర్ పేకాట స్థావరం పై దాడి చేయగా ఏడుగురు వ్యక్తులు పేకాట ఆడుతూ పట్టుబడినారు వారి వద్ద నుండి 73,020 రూపాయలు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి వారిని అరెస్టు చేసి స్టేషన్కు తరలించడం జరిగింది అనంతరం వారు మాట్లాడుతూ గ్రామాలలో పేకాట ఆడడం సరికాదని అది చట్టానికి విరుద్ధమని అన్నారు ఏ గ్రామంలోనైనా పేకాట రాయులు ఆడుతుంటే గ్రామంలో ఉన్న ప్రజలు ఎవరైనా మాకు సమాచారం ఇవ్వాలని లేదా ఫోన్ చేసి చెప్పాలని సూచించారు.

## పరిమితికి మించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు



**ప్రజాపక్షం/గోవిందరావుపేట:** పరిమితికి మించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు అని ఎస్ఐ అచ్చ కమలాకర్ అన్నారు. ఆదివారం వాహనాలు తనిఖీ చేస్తుండగా వాహనదారులకు ఎస్సై మాట్లాడుతూ వాహనాలు నడిపేటప్పుడు సీట్లకు మించి ఎక్కువ ప్రయాణికులను కూర్చోబెట్టరాదని అలా అయితే వాహనదారులకు ఎక్కువ ప్రయాణికులను కూర్చోబెడితే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ వాహనదారులకు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సదర్ సమ్మేళనంలో జనగామ యాదవ సంఘం నాయకులు

**ప్రజాపక్షం/జనగామ :** హైదరాబాద్‌లో శ్రీకృష్ణ సదర్ సమ్మేళనం ఆధ్వర్యంలో నిర్వహించిన సదర్ సమ్మేళనంలో సిఎం రేవంత్‌రెడ్డి పాల్గొని సదర్ సమ్మేళనం గురించి తెలియజేశారు. మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, మాజీ ఎంపి అంజన్ కుమార్ యాదవ్, ఈశ్వరమ్మ, ఎంపి అనిల్ కుమార్‌లు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అఖిల పక్ష యాదవ మహాసభ జిల్లా అధ్యక్షులు బనుక సిద్ధిరాజ్ యాదవ్, మార్కెట్ చైర్మన్ శివరాజ్ యాదవ్, నాయకులు రవీందర్ యాదవ్,తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ బలోపేతానికి కృషి

### ఎఐసిసి అబ్జర్వర్ నవజోత్ పట్నాయక్, నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



**ప్రజాపక్షం/ నర్సంపేట :** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రెండేళ్లు అయిన, ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ప్రజల అందించే సంక్షేమ పథకాలు ఎలాంటి రాజీలేకుండా ముందుకుసాగుతున్నామని, ప్రభుత్వ పథకాలపై గ్రామస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లి కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం ప్రతి కార్యకర్త కృషిచేయాలని ఎఐసిసి అబ్జర్వర్ నవజోత్ పట్నాయక్, నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిలు అన్నారు. వరంగల్ జిల్లా డిసిసి ఎన్నికల ప్రక్రియలో భాగంగా సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమాన్ని నర్సంపేట పట్టణంలోని సిటిజన్ క్లబ్ ఫంక్షన్ హాల్ ప్రాంగణంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల సమస్యల పట్ల నిబద్ధత కలిగిన నాయకులను సూచించాలని, డిసిసి అధ్యక్షుల ఎంపిక విధానంలో మీ పాత్ర కీలకంగా ఉంటుందని, నర్సంపేట నియోజకవర్గం లోని ఆరు మండలాలు, పట్టణ నాయకులు, కార్యకర్తలకు సూచించారు. మన ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాల్లో ఆర్థిక భారం ఉన్నప్పటికి ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీలను నెరవేరుస్తున్నామని, అయిన ప్రచారంలో వెనుకబడి ఉన్నామని, ఈకనైనా పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న ప్రతి పథకాన్ని వివరించాలన్నారు. ఈ సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమం ద్వారా పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా మనం వెళ్తున్నామన్నారు.

## ప్రాచీన వైద్యంతో మెరుగైన జీవన విధానం

### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**ప్రజాపక్షం/భూపాలపల్లి :** ప్రాచీన వైద్య పద్ధతుల ద్వారా ఆరోగ్యవంతమైన జీవన విధానాన్ని అలవర్చుకోవచ్చని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఆదివారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని సుభాష్ కాలనీ సింగరేణి స్టేడియంలో ధన్వంతరి వైద్య నారాయణ జయంతి ఉత్సవాలు నాయి బ్రాహ్మణ జిల్లా అధ్యక్షులు కురిమిళ్ళ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే జీఎస్సార్ హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వైద్య నారాయణ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, నాయి బ్రాహ్మణుల కులానికి మూలపురుషుడు వైద్య నారాయణ అని, ఆయన చూపిన వైద్య మార్గదర్శకాలతో సమాజం ఆరోగ్యపరంగా ముందుకు సాగవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## 23 వరకు వైన్స్ టెండర్ గడువు పెంపు

**ప్రజాపక్షం/హనుమకొండ :** మద్యం షాపులకు చివరి రోజు దరఖాస్తులు వేయాలనుకునేవారు వేయలేకపోయారు. 2021– 2023 సంవత్సరాల్లో మద్యం షాపులకు చివరి రోజున 50 శాతంగా దరఖాస్తులు వచ్చాయి.ఈ విషయాన్ని పరిగణలోకి తీసుకున్న ప్రొహిబిషన్ ఎక్సైజ్ కమిషనర్ సి. హరికిరణ్ దరఖాస్తుల గడువును ఈ నెల 23 వరకు పెంచుతున్నట్లు పేర్కొన్నారు.ఈనెల 23న జరగాల్సిన మద్యం షాపు డ్రా ను వాయిదా వేశారు. మద్యం షాపుల డ్రాను ఈనెల 27న కలెక్టర్లు నిర్వహిస్తారని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మొన్నటితో వైన్స్ టెండర్ల దరఖాస్తుకు గడువు ముగిసింది. అయితే మొన్న బీసీ బంద్ కారణంగా బ్యాంకులు బంద్ ఉండటంతో.. అశావాహులు నిర్ణీత సమయంలో దరఖాస్తులు సమర్పించలేకపోయారు. దీంతో వైన్స్ టెండర్లు వేయాలని ఆసక్తి ఉన్నవారు. తమ విజ్ఞప్తి ని పరిగణలోకి టెండర్లకు మరోసారి అవకాశం కల్పించాలని అన్ని జిల్లాలోని కలెక్టర్లను, ఎక్సైజ్ డిపార్ట్మెంట్ అధికారులను కోరారు. దీంతో వారు రాష్ట్ర ఎక్సైజ్ శాఖకు నివేదిక అందించారు. దీంతో ఆశావాహుల విజ్ఞప్తి మేరకు వైన్స్ టెండర్ల దరఖాస్తుకు మరో అవకాశం కల్పించారు. మద్యం షాపుల లైసెన్సుల కోసం దరఖాస్తులను ఈ నెల 23వ తేదీ వరకు స్వీకరించనున్నట్లు ఎక్సైజ్ శాఖ కమిషనర్ ప్రకటన విడుదల చేశారు. ఈ మేరకు అన్ని జిల్లాల అధికారులకు ఈ ఆదేశాలను ఇచ్చారు. దీంతో గత నోటిఫికేషన్ ప్రకారం ఈనెల 23న కలెక్టర్ల సమక్షంలో జరగాల్సిన డ్రా కార్యక్రమాన్ని వాయిదా వేశారు.23 వరకు వచ్చే ధరఖాస్తులతో కలిపి ఈ నెల 27వ తేదీన డ్రాలు ట నిర్వహించనున్నట్లు కమిషనర్ తెలిపారు. ఈ నిర్ణయంతో ఇప్పటి వరకు వచ్చిన ధరఖాస్తులతో పాటు మరింత మంది అశావాహులు ధరఖాస్తులు చేసుకునే అవకాశం కనిపిస్తుంది. అలాగే ప్రభుత్వానికి సైతం పెద్ద మొత్తంలో ఆదాయం కూడా పెరగనుంది.

# సజావుగా ధాన్యం కొనుగోలు ప్రక్రియ



**ప్రజాపక్షం/జనగామ :** ధాన్యం కొనుగోలుకు సంబంధించి ప్రతి సీజన్లో జిల్లా యంత్రాంగం రికార్డు సృష్టిస్తోందని, అదే స్ఫూర్తితో వానాకాలం సీజన్‌కి సంబంధించిన ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగేందుకు కార్యచరణ రూపొందించినటు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ధాన్యం కొనుగోలు చేసేందుకు జిల్లాలో 287 కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. ఇప్పటి వరకు 592 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశామని, వాటికి సంబంధించిన వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయడం పూర్తయిందన్నారు. ఏరోజుకారోజు ధాన్యం వెంటనే కొనుగోలు చేయాలని, వీలైనంత త్వరగా రైతుల ఖాతాలో నగదు జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు సూచించామన్నారు.

**దీపావళి శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

చీకట్లను తొలగించి వెలుగును అందించే పండుగ దీపావళి సందర్భంగాకలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ శుభాకాంక్షలు తెలిపారు. అందరి జీవితాలలో సరికొత్త వెలుగులను నింపే దీపావళి పండుగ సందర్భంగా కుటుంబ సభ్యులతో జిల్లా ప్రజలందరు సంతోషంగా సురక్షితంగా పండుగ జరుపుకోవాలని ఆకాంక్షిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.

## ఎంపి కావ్యకు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన మానసిక దివ్యాంగులు



**జాపక్షం/హనుమకొండ టౌన్ :** హనుమకొండ బాలసముద్రంలోని మల్లికాంబ మనోవికాస కేంద్రం చిన్నారులు ఆదివారం దీపావళి పండుగను పురస్కరించుకుని హనుమకొండ కనకదుర్గ కాలనీలోని ఎంపి క్యాంపు కార్యాలయానికి వచ్చి వరంగల్ ఎంపి డాక్టర్ కడియం కావ్యను కలిశారు. ఈ సందర్భంగా చిన్నారులు స్వయంగా తయారు చేసిన దీపాలను అందజేసి ఎంపీకి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. చిన్నారులను ఆప్యాయంగా పలకరించిన ఎంపీ డాక్టర్ కడియం కావ్య వారి ఆరోగ్యం, అభ్యాసం గురించి ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎంపి డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ, దీపావళి అనేది చీకటిని తొలగించి వెలుగును పంచే పండుగ మాత్రమే కాదు, మన హృదయాల్లో ప్రేమ, ఆనందం వెలిగించే ఉత్సవం అన్నారు. ప్రతి ఇంటిలో వెలుగు దీపమెలా ప్రకాశిస్తుందో, ప్రతి మనసులోనూ సానుభూతి, స్నేహం వెలగాలని ఈ పండుగ మనకు బోధిస్తుందన్నారు. ఈ రోజు మానసిక దివ్యాంగ చిన్నారులు అందజేసిన దీపాలు తన మనసులో ప్రత్యేక వెలుగుని నింపాయన్నారు. వారి చిరునవ్వులు నిజమైన దీపావళి వెలుగుల్లా అనిపిస్తున్నాయి అని అన్నారు. ప్రత్యేక అవసరాలున్న చిన్నారులు సమాజంలో సగౌరవంగా జీవించే వాతావరణం ఏర్పడేందుకు అందరూ తోడ్పడాలని ఎంపీ పిలుపునిచ్చారు. దివ్యాంగ చిన్నారులకు స్వీట్స్ తినిపించి దివాళి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్లికాంబ మనోవికాస కేంద్రం ఫౌండర్ రామలీల, ఈసీ మెంబర్ కళ్యాణ్, టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## దీపావళి శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్ రాహుల్ శర్మ



**ప్రజాపక్షం/భూపాలపల్లి:** జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ జిల్లా ప్రజలకు దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలందరూ ఆనందంగా, సురక్షితంగా దీపావళి పండుగను జరుపుకోవాలని ఆకాంక్షించారు. చిన్నారులు టపాసులు కాల్చే సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని, పెద్దలు పర్యవేక్షణలో ఉండాలని కలెక్టర్ సూచించారు. అగ్ని ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ దీపావళి వెలుగులు ప్రతి ఇంటికి సంతోషం, ఆరోగ్యం, ఆనందాన్ని నింపాలని కలెక్టర్ రాహుల్ శర్మ ఆకాంక్షించారు.

### ఘనంగా గీత పనివారల సంఘం..

# 68వ ఆవిర్భావ దినోత్సవం



**ప్రజాపక్షం/మహబూబాబాద్ :** మహబూబాబాద్ జిల్లా గార్ల మండలంలో తెలంగాణ రాష్ట్ర గీతా పనివారల సంఘం 68వ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. సీనియర్ నాయకులు తోడేటి కొమురయ్య గౌడ్ సంఘం జెండాను ఆవిష్కరించారు. జిల్లా అధ్యక్షులు దొంతు రామ్మూర్తి గౌడ్ జిల్లా కోశాధికారి నక్క నాగార్జున గౌడ్ హాజరై మాట్లాడారు గీత కార్మికులం తా ఒక్కతాటిపై కొచ్చి సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు అనంతరం సీనియర్ నాయకులు తెలంగాణ సాయుధ పోరాట యోధుడు తోడేటి కొమురయ్య గౌడ్‌ను శాలువాలతో సత్కరించారు. మంగ వెంకన్నగౌడ్, రాస మల్ల పెద్ద వెంకన్నగౌడ్, తో డేటి శ్రీనుగౌడ్, గాజుల కృష్ణగౌడ్, బొమ్మకంటి ఎల్లయ్య గౌడ్, తాళ్లపల్లి కృష్ణ గౌడ్, రాస మల్ల వీరన్న గౌడ్, పిట్టల ఉప్పలయ్య గౌడ్, మంగ శ్రీను గౌడ్, బొమ్మ కంటి వెంకన్న గౌడ్, కందునూరు ఈశ్వరయ్య గౌడ్, టి సత్యనారాయణగౌడ్, టి రవిగౌడ్, ఎం వెంకటరాజ్యం గౌడ్, ఎం రాంబాబు గౌడ్, తోడేటి కోటేష్‌గౌడ్, ఎం సమ్మయ్య గౌడ్, కోర సమ్మయ్య గౌడ్, కత్తి శివ గౌడ్,సమ్మయ్య గౌడ్, గట్టు శంకరన్న గౌడ్, కత్తి సంపత్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ ప్లేట్లు, గ్లాసులు వాడితే జరిమానా వేయాలి

### హరిత మిత్ర అవార్డు గ్రహీత ప్రకృతి ప్రేమికుడు దైద వెంకన్న



**ప్రజాపక్షం/మహబూబాబాద్:** ప్లాస్టిక్ ప్లెట్స్ గ్లాసులు వాడితే ఫంక్షన్‌హాళ్ళలో భారీ జరిమానా వెయ్యాలి హరిత మిత్ర అవార్డు గ్రహీత ప్రకృతి ప్రేమికుడు దైద వెంకన్న ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ప్రపంచాన్ని వణికిస్తున్న పెద్ద సమస్య ప్లాస్టిక్ భూతంమని దీని వల్ల కాలుష్యం పెరిగిపోయి భూగర్భ జలాలు కూడా భూమిలోకి ఇంకి పోవుడం లేదు వీటి వల్ల రానున్న రోజులల్లో తాగటానికి నీళ్లు కూడా దొరికే పరిస్థితి ఉండదని సర్వేలు చెపుతున్నాయని ఆయన పేర్కొన్నారు. ఇంతకు ముందు ఏదైనా ఫంక్షన్లు చేస్తే మోదుగు ఆకులతో కుట్టిన ఆకు విస్తరిలోనూ, అరటి ఆకులలో బోజనం పెట్టీ, టెంట్ హోస్ నుంచి స్టీల్ గ్లాసులు కిరాయికి తెచ్చి నీళ్ళు పోసేవారని, ఇలా చెయ్యడం వల్ల అనాడు ప్రజలు ఆరోగ్యంగా ఉండేవాళ్ళని తెలిపారు. ప్రస్తుతం లక్షల నుంచి కొట్లు వరకూ వెచ్చించి ప్లాస్టిక్ ప్లేట్స్‌లో బోజనంపెట్టీ, ప్లాష్టిక్ గ్లాసుల్లో నీళ్ళు పోసి ప్రజల అనారోగ్యానికి, క్యాన్సర్‌కు కారణం అవుతున్నారన్నారు. అంటే భోజనం పెట్టీ ఒక జబ్బు ను అంటకడుతున్నారు. అందుకే ప్లాస్టిక్ కవర్లు వాడేవారిపై పెద్ద మొత్తంలో జరిమానా వేయాలని ఆయన డిమాండ్ చేశారు. మున్సిపాలిటీలు సూర్యపేటను ఆదర్శంగా తీసుకొని ముందుకు పోతే బాగుంటుందని తెలిపారు లాక్ డౌన్ సందర్భంగా మహబూబాబాద్ లో చాలా మట్టుకు కవర్లు వాడలంటేనే భయ్యపడేవారని ఎందుకో తెలియదు గానీ మళ్ళీ విచ్చల విడిగా ప్లాస్టిక్ అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి దీనికి కారణం మున్సిపాలిటీ అధికారులే కారణమని ఇప్పటికైనా ప్లాస్టిక్ వాడకం పైన అధికారులు ఉక్కు పాదం మోపాలని అన్నారు.

# నిరుపేదలకు సేవలందిస్తాం

### లయన్స్ క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ రామనర్సయ్య



**ప్రజాపక్షం/ తొర్రూరు :** లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు ఆధ్వర్యంలో నిరుపేదలకు సేవలందిస్తామని క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ సూర్నం రామనర్సయ్య అన్నారు. అంతర్జాతీయ పేదరిక నిర్మూలన దినోత్సవం సందర్భంగా తొర్రూరు పట్టణ కేంద్రంలోని నిరుపేద గుడిసెవాసులకు నెల రోజులకు సరిపడా నిత్యావసర సరుకులు, బియ్యం పంపిణీ, పేద మహిళలకు చీరెలు, దుప్పట్లు, టీ షర్టులు, టవల్స్, పెద్దముప్పారంలో దారం కుమారస్వామి ఏర్పాటు చేసిన అమ్మ ఒడి ఆశ్రమంలో వృద్ధులకు పరుపులు, దిండ్లు, వారం సరిపడా కూరగాయలు, నెల రోజులకు సరిపడా నిత్యావసర సరుకులు, 25కిలోల బియ్యం, స్టీల్ ప్లేట్లు, పాఠశాల విద్యార్థులకు నోటు పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదరిక నిర్మూలన కోసం కృషి చేయాలన్న ఉద్దేశ్యంతో ప్రతీ ఏడాది పేదరిక నిర్మూలన దినోత్సవం జరుపుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ ఎవల్యూషన్ చైర్మన్ రేగూరి వెంకన్న, జెర్సీ చిదిరాల నవీన్, క్లబ్ సెక్రటరీ ముదుపు రవీందర్‌రెడ్డి, ట్రెజరర్ వజినపల్లి శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీ బోనగిరి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఫ్రెండ్లీ పోలీస్ విలేకరుల మధ్య క్రికెట్ పోటీ

**ప్రజాపక్షం / వేలేరు :** తెలంగాణ రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలు వేలేరు మండలంలోని పీచర గ్రామంలో గ్రామానికి చెందిన కొంతమంది క్రికెట్ సభ్యుల ఆద్వర్యంలో శనివారం వేలేరు ఎస్సై ఎ సురేష్,మాజీజడ్పిటిసి కీర్తి వెంకటేశ్వర్లు,మల్కిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి,శ్రీధర్‌రెడ్డి,ప్రమోద్ రెడ్డి తదితరుల ఆద్వరంలో ప్రాంరంభం కాగా ఆదివారం వేలేరు పోలీస్‌లకు,వేలేరు మండల విలేకరులకు ఫ్రెండ్లీ పోలీస్,విలేకరుల క్రికెట్ మ్యాచ్‌ను ఎస్సై ఎ సురేష్,విలేకరుల నుండి ఏలూరి కరుణాకర్ సారధ్యంలో నిర్వహించిన క్రికెట్ మ్యాచ్‌లో మొదటి దఫా మ్యాచ్‌ను విలేకరులు విజేతలు కాగా రెండవ దఫా క్రికెట్ మ్యాచ్‌ను పోలీసులు గెలుపొందారు ఈసంధర్భంగా ఎస్సై ఎ సురేష్ మాట్లాడుతూ క్రీడలలో గెలుపు ఓటములు సహజము కనుక క్రీడాకారులు ఇలాంటి వాటి పట్ల సీరియస్‌గా తీసుకోకూడదని క్రీడాకారులు సమయమనం పాటిస్తూ క్రీడలలో పాల్గొనాలని అన్నారు.ఈక్రికెట్ క్రీడాలలో పాల్గొనే అవకాశాన్ని కల్పించిన పీచర క్రికెట్ కమిటీ టీమ్ సభ్యులకు ధన్యవాదాలు తెలుపుతూ రాష్ట్రస్థాయి క్రికెట్ క్రీడలలో పాల్గొనే క్రీడాకారులు సంయమనం పాటిస్తూ క్రీడలలో పాల్గొనాలి సూచిస్తూ క్రీడాకారులు ఆటలు ఆడేవారు కానీ క్రికెట్ కమిటీ నిర్వాహకులు ఎలాంటి అలజడులకు పాల్పడినా చట్టరీత్య చర్యలు తీసుకోబడును అన్నారు.ఈకార్యక్రమంలో వేలేరు మండల పోలీస్ శాఖ సిబ్బంది,వేలేరు మండల విలేకరులు పాల్గొన్నారు.



# స్థానికం
REGIONAL NEWS
కరీంనగర్, మెదక్ ఆదిలాబాద్, నిజామాబాద్

## ఎమ్మెల్యే ఆర్థిక సహాయం అందజేత



**ప్రజాపక్షం/రామడుగు:** మండలంలోని గోపాల్‌రావుపేట గ్రామానికి చెందిన ఎలగందుల ప్రకాష్ కొద్దిరోజుల క్రితం దుబాయ్‌లో గుండెపోటుతో మృతి చెందారు. ఆదివారం ప్రకాష్ మృతదేహం స్వగ్రామానికి చేరుకోవడంతో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు రోదనలు అక్కడున్న వారందరినీ కలిచివేశాయి. విషయం తెలుసుకున్న చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అక్కడికి చేరుకుని మృతుని భార్య తల్లిదండ్రులను ఓదార్చి అంత్యక్రియల కోసం పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం గ్రామంలో ప్రకాష్ అంత్యక్రియలు నిర్వహించారు.

## ఎఐటియుసి నాలుగవ మహాసభ కరపత్రం ఆవిష్కరణ



**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట/వీర్నపల్లి:** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంతో పాటు వీర్నపల్లి మండలంలో ఏఐటీయుసీ జిల్లా 4వ మహాసభ కరపత్రం ఆవిష్కరించారు. ఆదివారం మండల ప్రజా పరిషత్ కార్యాలయం ముందు జిల్లా కార్యదర్శి కడారి రాములు మిడ్ డే మీల్స్ ప్రధాన కార్యదర్శి మీసం లక్ష్మణ్ కరపత్రాన్ని ఎల్లారెడ్డిపేటలో కార్మిక సంఘాలకు పిలుపునిచ్చారు. ఈ నెల 26న వేములవాడ లోని గుమ్మి పుల్లయ్య భవన్‌లో నిర్వహించే సభకు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏఐటీయుసీ ఆవిర్భావం ఐన నాటి నుండి 105 సంవత్సరాలుగా కార్మిక వర్గం కోసం నిరంతరం పోరాటాలు చేస్తోందని, అందులో భాగంగానే రాజన్న సిరిసిల్ల లో ఏఐటీయుసీ ఆధ్వర్యంలో భవన నిర్మాణం, అంగన్వాడీ, ఏవివి ఎంఎం, ఎన్‌హెచ్‌ఎం కాంట్రాక్టు,బెట్ సార్టింగ్, పవర్‌లూం, బీడీ, హమాలీ, సివిల్ సప్లై, మధ్యాహ్న భోజనం, అటెండర్స్, స్వీపర్స్, మున్సిపల్, గ్రామ పంచాయతీ, దేవస్థాన, మిషన్ భగీరథ. ఆటో కార్మికులు, ఉపాధి హామీ, రైతులు, రైతు కూలీల గురించి పోరాటాలు చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఏఐటీయుసీ ప్రధాన కార్యదర్శి కడారి రాములు, అధ్యక్షుడు అజ్జ, వేణు, మధ్యాహ్న భోజనం జిల్లా కన్వీనర్ మీసం లక్ష్మన్, బొద్దు దేవయ్య, సోమారపు లక్ష్మి , బొద్దు నర్సయ్య, కొండ మనేవ్వ, లక్ష్మి , సత్తెవ్వ, రాజవ్వ, బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ధర్మపురికి డిగ్రీ కళాశాల మంజూరు, మిన్నంటిన సంబరాలు



**ప్రజాపక్షం/ధర్మపురి:** జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గ కేంద్రంలో డిగ్రీ కళాశాలను ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ మేరకు విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా జీవో జారీచేశారు.రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు డిగ్రీ కళాశాల మంజూరు కావడం పట్ల విద్యార్థులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తూ మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. రూ.5 కోట్ల నిధులతో ఆధునిక సౌకర్యాలతో భవన నిర్మాణం చేపట్టనున్నారు. కాగా కళాశాల మంజూరు ప్రకటనతో నాయకులు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను కలిసి మిఠాయి తినిపించి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం పట్టణంలోని నంది కూడలి చౌరస్తాలో టపాసులు పేల్చి,మిఠాయి పంచి సంబరాలు చేసుకున్నారు.తమ నాయకులు మంత్రి లక్ష్మణ్ కుమార్ ధర్మపురి అభివృద్ధి పై ఇచ్చిన మాటకు కట్టుబడి డిగ్రీ కళాశాల మంజూరు చేయించారని,ఆయన పట్టుదలతో త్వరలోనే పాలిటెక్నిక్ కళాశాల,బస్ డిపోల మంజూరు కానుందని ప్రకటించారు.

## మద్యం షాపుల నిర్వాహణకు గడువు పొడిగింపు

**ప్రజాపక్షం/ధర్మపురి :** 2025–27 సంవత్సరాల కాలానికి మద్యం దుకాణాల నిర్వహణ కోసం దరఖాస్తుల స్వీకరణకు ఈనెల 23 వరకు గడువు పొడగించినట్లు జగిత్యాల జిల్లా ధర్మపురి ప్రొహిబిషన్ & ఎక్సైజ్ సీఐ ఠాకూర్ మహేందర్ సింగ్ తెలిపారు.జగిత్యాల జిల్లాలో మొత్తం 71 షాపులకు గాను ఆదివారం వరకు 1834 దరఖాస్తులు వచ్చాయని చెప్పారు. నిర్వహణ కోసం ఆసక్తి కలవారు గడువులోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.ఈనెల 27న జిల్లా కేంద్రంలోని విరూపాక్షి గార్డెన్స్ లో కలెక్టర్ చేతులమీదుగా డ్రా పద్ధతిలో ఎంపిక జరుగుతుందని అన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు 3 పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు,ఆధార్ కార్డు,పాన్ కార్డు,సామాజికవర్గం నాకు కేటాయించిన షాపులకు దరఖాస్తు చేసుకునే వారు కుల ధ్రువీకరణ పత్రం, దరఖాస్తు రుసుంగా రూ.3 లక్షల డీడీ లేదా చలాన్ (నాన్ రిఫండబుల్) దరఖాస్తులు స్వీకరణ కౌంటర్ ప్రొహిబిషన్ & ఎక్సైజ్ స్టేషన్ దరూర్ క్యాంప్ జగిత్యాల లో సమర్పించాలని సీఐ మహేందర్ సింగ్ పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు 8712658826 నంబర్ కు కాల్ చేయాలని తెలిపారు.

## లాభాలు కురిపిస్తున్న త్రిమూర్తుల వరిసీడ్



**ప్రజాపక్షం/ముత్తారం :** త్రిమూర్తుల ఆడమగ వరి సీడు సాగు చేస్తున్న రైతులకు అధిక దిగుబడి వస్తుండడంతో రైతులందరూ త్రిమూర్తుల ఆడ మగ సీడ్ పంటలను సాగు చేసేందుకు ఆసక్తి చూపుతున్నారు.పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం అడవి శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన కొంత మంది రైతులు సాగుచేసిన త్రిమూర్తుల ఆడమగ సీడ్ పంటలను ఆదివారం త్రిమూర్తుల సీడ్ ఆర్గనైజర్ అమ్ము దేవేందర్, సబ్ ఆర్గనైజర్ మద్దెల దేవాకర్, త్రిమూర్తుల సీడ్ కంపెనీ ఏజీఎం సంతోష్, పిఓ రాజేందర్, ఫీల్డ్ సూపర్వైజర్ ఆంజనేయులు ఆధ్వర్యంలో పరిశీలించారు. అనంతరం సీడ్ ఆర్గనైజర్ అమ్ము దేవేందర్, సబ్ ఆర్గనైజర్ మద్దెల దేవాకర్ రైతులకు ఎరువుల వాడకంపై తమ పంటలను సాగు చేసిన రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా రైతుల సాగుకు కావాల్సిన సలహాలు,సూచనలు ఇచ్చారు. త్రిమూర్తుల సీడు సాగు చేస్తున్న రైతులు తమ పంటలు వర్షాకాలంలో కానీ, వేసవి కాలంలో త్రిమూర్తుల సీడు సాగు చేయడంతో ఒక ఎకరాకు 10 నుండి 15 వరకు క్వింటాళ్ల వరకు దిగుబడి వస్తుందని అన్నారు.ఈ త్రిమూర్తుల ఆడమగ సీడ్ రైతులకు లాభదాయకం కావడంతో వివిధ గ్రామాల్లోని రైతులందరూ ఇదే సీడు సాగు చేసేందుకు మొగ్గు చూపుతుండడంతో త్రిమూర్తుల సీడ్ ఆర్గనైజర్లు రైతుల వెంటే ఉంటూ రైతుకు లాభం జరిగే విధంగా సలహాలు సూచనలు ఇస్తూ ఇదే సీడును ఇస్తామని రైతులకు భరోసా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో వైస్ చైర్మన్ గట్టు రమేష్ గౌడ్, శ్రీనివాస్, కరుణాకర్, సతీష్, పాంచాల చక్రపాణి, మధుకర్ తో పాటు అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# పిల్లలు ఉన్నత స్థాయికి ఎదగాలి

కలెక్టర్ హైమావతి



**ప్రజాపక్షం/సిద్దిపేట:** మీ జీవితంలో మీరు ఎంచుకున్న రంగంలో శారీరక మానసిక శక్తిని కూడగట్టుకొని ధృడంగా నిలబడి ప్రతిఒక్కరికి రోల్ మోడల్‌గా ఉండాలని బాలసదనం పిల్లలకు కలెక్టర్ హైమావతి తెలిపారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని బాలసదనంలో రేపటి దీపావళీ పండుగను పురస్కరించుకొని పిల్లలకు మిఠాయిలు, పండ్లు పంపిణీ చేశారు. అన్ని రిజిస్టర్లు తనిఖీ చేశారు. తల్లిదండ్రులు లేరని బాధను వారికి తెలియకుండ చూసుకోవాలన్నారు. సిసి కెమెరాలు రిపేర్ చేయించాలన్నారు. పిల్లల ఆరోగ్య విషయంలో శ్రద్ద వహించాలని, పిల్లలకు ఏలాంటి ఇబ్బందులు ఎదురైన వెంటనే పరిష్కారించాలన్నారు. పిల్లలను మీ స్వంత పిల్లలను మాదిరే బాగోగులు చూడాలని, రోజు మెను ప్రకారం అయా సమయానికి భోజనం, టిపిన్ స్నాక్స్ అందించాలని సిబ్బందిని, సూపరింటెండెంట్ ప్రతిభను ఆదేశించారు. పిల్లలతో కలెక్టర్ అప్యాయంగా ముచ్చటించారు. జీవితంలో ఎం సాధించాలని, సదుపాయాలు ఏలా ఉన్నాయని కలెక్టర్ అడగగా పోలీసు, కలెక్టర్, టీచర్ అవుతామని చెప్పారు. సదుపాయాలు బాగానే ఉన్నాయని చెప్పారు. పిల్లలు మంచి క్రమశిక్షణ,మంచి అలవాట్లను అలవర్చుకోవాలన్నారు. రోజు యోగ,ధ్యానం చేయాలన్నారు. శరీరక ఆరోగ్యంతో పాటు మానసికంగా ఆరోగ్యంగా ఉండాలన్నారు. చదువు చెప్పె గురువులు, బాలసదనం సిబ్బంది పెద్దలను గౌరవించాలన్నారు. దేవుడు అంటే భక్తి ఉండాలని, పూజలు చేయాలని సూచించారు. రామాయణ,మహాభారత కథలను చదువాలని, గాయత్రి శ్లోకాలను జపిస్తే నెగటివ్ ఎనర్జీ మనవద్దకు రాదని చెప్పారు. విద్యార్థులు క్రమశిక్షణతో మంచిగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. పిల్లలతో కలసి ప్రార్థన చేసి మధ్యాహ్న భోజనం చేశారు. ఆనంతరం శిశుగృహాను సందర్శించి శిశువులను జాగ్రత్తంగా చూసుకోవాలన్నారు. పండుగ రోజు తన క్యాంపు కార్యాలయానికి పిల్లలను తీసుకరావాలని డిడబ్లుఓ శారదను సూచించారు.

## కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం

ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**ప్రజాపక్షం/చొప్పదండి:** మండలంలోని ఆర్నొకొండ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకురాలు మాజీ ఉప సర్పంచ్ తమ్మడి అనిత శ్రీనివాస్, మాజీ వార్డు సభ్యుడు కుక్కల స్వప్న శ్రీనివాస్‌లతో పాటు పలువురు బిఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి పనులకు , ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చేస్తున్న ప్రజాసేవకు ఆకర్షితులై ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ విజయమే లక్ష్యంగా కష్టపడాలని, కష్టపడిన ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం కల్పిస్తామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## కొనుగోలు కేంద్రంలోనే విక్రయించి మద్దతు ధర పొందాలి



**ప్రజాపక్షం/మల్లాపూర్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమానికి కట్టుబడి ఉందని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ నర్సింగారావు అన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో డీసీఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఏఎంసీ చైర్మన్ అంతడుపుల పుష్పలత నర్సయ్యలతో కలిసి ప్రారంభించారు. రైతులు మొక్కజొన్న ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలోని విక్రయించి మద్దతు ధర పొందాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని నిర్వాహకులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కిసాన్ జిల్లా అధ్యక్షుడు జలపతి రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, నాయకులు నల్ల బాపూరెడ్డి, గడ్డం లక్పతి రెడ్డి, రవీందర్,లక్ష్మి రెడ్డి ,నర్సారెడ్డి ,మల్లయ్య, వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు ఉన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన సింగిల్ విండో చైర్మన్



**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట:** మండల కేంద్రంలోని నారాయణపూర్ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సింగిల్ విండో చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడతూ రైతులందరు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యం విక్రయించాలని, దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు. వారి వెంట మార్కెట్ కమిటీ చైర్మన్ సాబేరా బేగం గౌస్, సెస్ డైరెక్టర్ కృష్ణహరి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాట నర్సయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, సింగిల్ విండో వైస్ చైర్మన్, డైరెక్టర్లు, వివిధ పార్టీల నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# న్యాయస్థానాల పేరుతో రిజర్వేషన్లు ఆపొద్దు

మంత్రి పొన్నం ప్రభాకర్



**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** తెలంగాణ ప్రజల ఆకాంక్ష మేరకు రాజకీయ పార్టీల ఏకాభిప్రాయాన్ని కేంద్రం గమనించి 50 శాతం పరిమితి అని రాజ్యాంగంలో ఎక్కడ లేనప్పటికీ న్యాయస్థానాల పేరుతో ఆపద్దని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఆదివారం ఆయన సిరిసిల్ల జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. రాష్ట్ర ప్రజానీకానికి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.బిసి జెయింట్ యాక్షన్ తెలంగాణ ఐక్య కార్యాచరణ కమిటీ పిలుపుమేరకు అన్ని రాజకీయ పార్టీల మద్దతుతో బంధు పిలుపు విజయవంతం అయ్యిందని అన్నారు. గతంలో 10 శాతం ఈ డబ్ల్యూ ఎస్ గ్యాప్ ఎత్తేసి 10 శాతం ఇచ్చారో ఇప్పుడు కూడా అదే పద్ధతిలో ఇవ్వాలని అన్నారు. తమిళనాడులో వేరే పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ ఇదే పద్ధతిలో ప్రజల ఆకాంక్షను గౌరవించి ఇచ్చిందన్నారు. రాజకీయ పార్టీల ఏకాభిప్రాయాన్ని గౌరవించి కేంద్ర ప్రభుత్వం బీసీలకు తెలంగాణలో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న బండి సంజయ్ కిషన్ రెడ్డిలు దీనిపై చొరవ చూపాలని అన్నారు. ప్రజలు మీ పట్ల రిజర్వేషన్ అమలు చేస్తారనే నమ్మకంతో ఉన్నారని దీనికి జాప్యం జరుగుతే అధికారంలో ఉండి మీరు మోకాలు ఆడ్డీనట్టు శాసనసభలో మద్దతు ఇచ్చి పార్లమెంటులో అడ్డుకుంటున్నట్టు తెలంగాణ ప్రజానీకం అభిప్రాయ పడుతుందన్నారు. ఈయన వెంట సంగీత శ్రీనివాస్, వెలుముల స్వరూప, చొప్పదండి ప్రకాష్, ఆకునూరి బాలరాజు, సుర దేవరాజు, గడ్డం నరసయ్య, బొప్ప దేవయ్య, వెంకటరమణ, మల్లేశం, కాముని వనిత, శ్రీకాంత్ గౌడ్, దేవదాస్ ఉన్నారు.

# కార్మిక వర్గ పోరాటానికి ప్రతీక కామ్రేడ్ లచ్చన్న

సిపిఐ రాష్ట్ర నాయకుడు గుంటి వేణు



**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట:** సిరిసిల్ల రైతాంగ పోరాటానికి ముంబై విప్లవ కార్మిక వర్గ పోరాటానికి ప్రతీక కామ్రేడ్ లచ్చన్న అని సిపిఐ రాష్ట్ర నాయకులు గుంటి వేణు కొనియాడారు. ఎల్లారెడ్డిపేట మండలం హరిదాస్ నగర్ గ్రామానికి చెందిన తాళ్లపల్లి లచ్చన్న గౌడు (75) అనారోగ్యంతో శనివారం తుది శ్వాస విడిచారు. ఈ సందర్భంగా గుంటి వేణు మాట్లాడుతూ సిరిసిల్లా రైతాంగ పోరాటాన్ని ఎంతో ప్రేమించి బాల్యం దశలోనే ముంబైకి వెళ్లి విప్లవ కార్మిక వర్గ నాయకుడిగా ఎంతోమందిని కామ్రేడ్ లచ్చన్న ప్రభావితం చేశాడన్నారు. కామ్రేడ్ లచ్చన్న నిరుపేద గౌడ కుటుంబంలో జన్మించి బతుకుతెరువు కోసం నూనుగు మీసాల వయసులోని ముంబాయికి చేరుకున్నారు అక్కడ చిన్నాచితకా పనులు చేస్తూనే బట్టల మిల్లులో రంగులద్దించే కంపెనీకి అనుబంధంగా ఇండియన్ గమ్ కంపెనీలో కార్మికుడిగా పనిచేశాడు. బొంబాయి బట్టల మిల్లులు మూతపడ్డ తర్వాత ఇలాంటి అనుబంధ పరిశ్రమ ఎన్ని మూతపడ్డా, అటు తన కంపెనీలో యూనియన్ స్థాపించబడుటమే కాకుండా తొలుత ఐఎఫ్‌టియులో తర్వాత ఎఐఎఫ్‌టియు నాయకుడిగా ఎదిగాడు. 1979 కల్లోలిత ప్రాంత ప్రకటన తర్వాత 1979లో సకినాకలోని సత్యా నగర్ లో సిరిసిల్ల బాగోతం అనే సాంస్కృతిక ప్రదర్శన చేయించాడు. ఇది ఎంతోమందిని తెలుగు ప్రజలను ఆకర్షింపజేసి అందరిని ఒక గూటికి చేర్చింది అలాగే ఒరిస్సాకు చెందిన కార్మికులతో ఒక సాంస్కృతిక బృందాన్ని తయారుచేసి దాని చేత ఢిల్లీలో ప్రదర్శింపజేశారు. ఆనాడు అది ఆల్ ఇండియా రేడియోలు ప్రసారమయింది. ఎంతో చెరువతో ముందుచూపుతో 1979లోనే సకినాక పైపు లైను ఆనుకుని ఒక విశాల స్థలంలో కష్టకారి యువజన సంఘటన పేరుతో ఒక కార్యాలయం నిర్మించారు. మూడు తరాలైన చెక్కు చెదరని కార్యాలయం కింద పాఠశాల నడుస్తూ పై అంతస్తులు కార్యాలయం నడుస్తుంది అదొక గ్రంథాలయం గా ఎంతోమందిని చైతన్యం చేస్తుంది. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ముంబై తెలుగువారిని కూడగట్టాడు. కొన్ని సంవత్సరాలుగా ముంబై ని వదిలి తన స్వగ్రామమైన రాజన్న సిరిసిల్ల జిల్లా హరిదాస్ నగర్ గ్రామంలో ఉంటున్నాడు. చెట్టు పైనుండి పడి తీవ్రంగా గాయపడి ఆరు నెలలుగా మంచానికి పరిమితమై ఉంటున్నాడు. అక్టోబర్ 18–2025 (శనివారం) తన స్వగ్రామంలో తుది శ్వాసను విడిచాడు. ఆయన మరణ వార్త తెలియగానే ముంబై నగరంలోని సకినాక కష్టకారి యువ సంఘటన కార్యాలయం ముందున్న ఎర్రజెండాను అవనతం చేసి ఆయనకు ఘనంగా నివాళులర్పించడం జరిగిందని ఆయన తెలిపారు. కామ్రేడ్ లచ్చన్న మృతదేహంపై ప్రజా సంఘాల నాయకులు కళాకారులు ఎర్రజెండాను కప్పి విప్లవ గీతాలు ఆలపించారు విప్లవ జోహార్లు అర్పించారు. అరుణోదయ కళాకారుని విమలక్క సెల్ ఫోన్ ద్వారా విప్లవ సందేశాన్ని అక్కడకు వచ్చిన అందరికీ వినిపించారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం

ప్రారంభించిన ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్



**ప్రజాపక్షం/వేములవాడటౌన్:** వేములవాడ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో లయన్స్ క్లబ్ ఆఫ్ వేములవాడ, లయన్స్ క్లబ్ ఆఫ్ వేములవాడ రాజన్న ఆధ్వర్యంలో సన్రైజ్ హాస్పిటల్స్ కరీంనగర్ సహకారంతో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరాన్ని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన, లయన్స్ క్లబ్ వారు సామాజిక సేవలో ఎల్లప్పుడూ ముందుంటారని, దేశంలో గాని రాష్ట్రంలో గాని ఎప్పుడు ఏ విపత్తు వచ్చినా సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు అవుతారని తెలిపారు. పేద ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలు అందించాలనే కృతనిశ్చయంతో రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని చెప్పారు. ఆనాడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రారంభించిన ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పది లక్షల పరిమితికి పెంచడం పేదలకు మేలు చేసే నిర్ణయమని అన్నారు. వైద్య శిబిరానికి హాజరైన ప్రజలకు వైద్యులు ఉచితంగా పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు అందించారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడంలో లయన్స్ క్లబ్ సభ్యులు, సన్రైజ్ హాస్పిటల్స్ బృందం ముఖ్య పాత్ర పోషించారు. భవిష్యత్తులో కూడా లయన్స్ క్లబ్ వారు మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి సమాజ అభివృద్ధికి కృషి చేయాలని ఆది శ్రీనివాస్ ఆకాంక్షించారు.

## వెలగని వీధి దీపాలు



**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం అడవి శ్రీరాంపూర్ గ్రామంలో తెలుగువాడతోపాటు మరి కొన్ని వీధుల్లో వారం రోజులుగా వీధి దీపాలు వెలగడం లేదు. దాంతో సాయంత్రం పూట ప్రజలు బయటకు వెళ్లాలంటేనే భయపడే పరిస్థితి వచ్చింది. సాయంత్రం ఆరు దాటితే చాలు వీధి దీపాలు లేక చిమ్మ చీకటితో వీధులు ఉండడంతో పాములు, తేళ్లు లాంటి విష పురుగులు బయటికి వస్తున్నాయి. అంతే కాకుండా దీపాలు వెలగకపోవడంతో ఇండ్ల నుండి బయటకు వెళ్లాలంటే గ్రామ ప్రజలు జంకుతున్నారు. వీధి దీపాల సమస్యపై పలుమార్లు గ్రామ కార్యదర్శికి చెప్పినప్పటికీ గ్రామపంచాయతీలో ఇలాంటి నిధులు లేవని, ఇప్పటికే తాను సొంత డబ్బులు ఖర్చు చేయడం జరిగిందని చెప్తున్నారని గ్రామస్తులు వాపోయారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి అడవి శ్రీరాంపూర్ గ్రామంలో వీధి దీపాలు లేని చోట్లలో వీధి దీపాలు ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# విద్యార్థులకు అందుబాటులో ఉన్నత విద్య



**ప్రజాపక్షం/గంగాధర:** గంగాధర మండలానికి డిగ్రీ కళాశాల మంజూరు చేయించి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఈ ప్రాంతంలోని పేద మద్య తరగతి విద్యార్థులకు ఉన్నత విద్యను అందుబాటులోకి తీసుకువచ్చారని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పురుమల్ల మనోహర్ అన్నారు. గంగాధర మండలం చొప్పదండి నియోజకవర్గానికి ముఖ్య కేంద్రంగా ఉందని, నాలుగు మండలాలకు చెందిన 20 గ్రామాల ప్రజలు వివిధ పనుల నిమిత్తం గంగాధర మండలానికి వస్తారని పేర్కొన్నారు. గంగాధర ప్రాంత విద్యార్థులు డిగ్రీ విద్యను అభ్యసించాలంటే 25 కిలోమీటర్ల దూరంలో ఉన్న కరీంనగర్ పట్టణానికి వెళ్లాల్సి వస్తుందని, దీంతో వ్యయ ప్రయాసలు భరించలేక చాలా మంది విద్యార్థులు చదువును మద్యలోనే వదిలేస్తున్నారని పేర్కొన్నారు. గంగాధరలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేసి 20 గ్రామాలకు చెందిన వందలాదిమంది విద్యార్థులకు ఉన్నత విద్యను అందుబాటులోకి వస్తుందని తెలిపారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దుబ్బాసి బుచ్చయ్య, సత్తు కనుకయ్య, రోమాల రమేష్, బూరుగు గంగన్న, వొడ్నాల యగ్నేష్, సాగి అజయ్ రావు, కర్ర విద్యాసాగర్‌రెడ్డి, గుజ్జుల బాపురెడ్డి, పడితపల్లి కిషన్, కర్ర బాపురెడ్డి, వేముల భాస్కర్, దోర్నాల శ్రీనివాస్‌రెడ్డి, వేముల అంజి, గరికంటి కరుణాకర్, దోమకొండ మహేష్, ముచ్చ శంకరయ్య, మంత్రి లత మహేందర్, పడాల రాజన్న. దాతు అంజి, పెంచాల చందు, అట్ల శేఖర్‌రెడ్డి, గంగాధర ప్రవీణ్, గంగినేని నవీన్, లింగయ్య, దానె ఓదెలు, పెద్దల్ల రాజేశం, ఎగుర్ల మల్లేశం, పిట్టల మల్లేశం, పలుమారి సతీష్‌లున్నారు.

## శృంగేరి పీఠాధిపతి జగద్గురు శ్రీ విధుశేఖర భారతికి ఘన స్వాగతం



**ప్రజా పక్షం/ వేములవాడ :** ధర్మ విజయ యాత్రలో భాగంగా వేములవాడ చెక్కపెల్లి బస్ స్టాప్ వద్ద శృంగేరి పీఠాధిపతి జగద్గురు శ్రీ శ్రీ శ్రీ విధుశేఖర భారతి వేములవాడకు విచ్చేశారు. ఈ సందర్భంగా స్వామి వారికి మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యార్, కలెక్టర్ ఎం హరిత, ఎస్పీ మహేష్ బి గితే, ఈఓ రమాదేవి ఘన స్వాగతం పలికారు. శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.


పోలీసు అమరవీరులకు జోహార్లు!
ఘట్‌కేసర్ పోలీస్ స్టేషన్ & సిబ్బంది - రాచకొండ పోలీస్ కమీషనరేట్
VIGNAN'S INSTITUTE OF MANAGEMENT AND TECHNOLOGY FOR WOMEN
Approved by AICTE, New Delhi & Affiliated to JNTUH, Hyderabad.
Kondapur (V), Ghatkesar (M), Medchal - Malkajgiri (D) - 501 301
CSE & ECE
Contact: +91 96529 10002, 96529 10003
E-mail ID: careers@vmtw.in


గణపురం మండల ప్రజలకు
దీపావళి శుభాకాంక్షలు
ప్రజాపక్షం
మీ సేవ


ప్రజాపక్షం దినపత్రికకు 7వ వార్షికోత్సవ మరియు దీపావళి శుభాకాంక్షలు
దీపావళి శుభాకాంక్షలు
పాఠకులకు, పాత్రికేయులకు, యాజమాన్యానికి, సిబ్బందికి "ప్రజాపక్షం" దినపత్రికకు 7వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
గోగులమూడి హరికృష్ణ
సిపిఐ జిల్లా నాయకులు, వెంకటాపురం (నూగూరు), ములుగు జిల్లా.
'ప్రజాపక్షం' వెంకటాపురం రిపోర్టర్


ప్రజాపక్షం దినపత్రికకు 7వ వార్షికోత్సవ మరియు దీపావళి శుభాకాంక్షలు
The centre for creativity, scientific temper and human values
SATYASHODHAK PATASHALA
(Recognised by the Govt. of TG)
Nursery to X Class
English Medium
MAILARAM, SIRIKONDA, Dist: NIZAMABAD. Cell: 94414 22194, 94417 88383
ENGAGING IN VARIOUS CO-CURRICULAR ACTIVITIES TO FOSTER ALL-ROUND DEVELOPMENT.
HAPPY WOMEN'S DAY


ప్రజాపక్షం
లాస్య
ఫ్యాషన్ స్టూడియో
దీపావళి శుభాకాంక్షలు
శాడ చంద్రశేఖర్ రెడ్డి
ప్రజాపక్షం రిపోర్టర్ - వీర్నపల్లి మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లా


నిజాలను నిర్భయంగా రాస్తూ, అనతికాలంలోనే ప్రజా గొంతుకగా, అక్షరమే ఆయుధంగా వెలువడుతున్న ప్రజాపక్షం దినపత్రిక కు
7వ వార్షికోత్సవ, దీపావళి శుభాకాంక్షలు
జాలిగం రమేష్
బి.జె.పి. మండల అధ్యక్షులు, కోహెడ.


నిజాలను నిర్భయంగా రాస్తూ అనతికాలంలోనే ప్రజా గొంతుకగా అక్షరమే ఆయుధంగా వెలువడుతున్న ప్రజాపక్షం దినపత్రిక కు
7వ వార్షికోత్సవ, దీపావళి శుభాకాంక్షలు
వాసరి లింగారావు
కొండపాక మండల కాంగ్రెస్ అధ్యక్షులు


ప్రజాపక్షం దినపత్రికకు
7వ వార్షికోత్సవ శుభాకాంక్షలు..
అంకిరెడ్డి కృష్ణారెడ్డి చండ్రుగొండ.
మాళోత్ భోజ్యా నాయక్ చండ్రుగొండ.
సారేపల్లి శేఖర్ చండ్రుగొండ.
నల్లమోతు రమణ చండ్రుగొండ.
ఫజల్ బక్ష్ చండ్రుగొండ.
చండ్రుగొండ మండల ప్రజలు


ప్రజాపక్షం దినపత్రికకు
7వ వార్షికోత్సవ శుభాకాంక్షలు..
దీపావళి శుభాకాంక్షలు..
వెలగల వెంకటేష్-సాయి సత్య మేఘన
ఎస్.ఆర్. ఫంక్షన్ హాల్, దామరచర్ల, చండ్రుగొండ.


దీపావళి పర్వదినం శుభాకాంక్షలు
సన్ ప్రీత్ సింగ్
p.రవీందర్ రెడ్డి
m.సాయి రమణ
పోలీస్ అమరవీరులకు నివాళి
మాతా కేబుల్ అండ్ బ్రాడ్బ్యాండ్ సర్వీసెస్
ఖానాపూర్
9440027641


ప్రజాపక్షం దిన పత్రికకు 7వ వార్షికోత్సవం సందర్భంగా
బీబీనగర్ మండల ప్రజలకు, ప్రజాపక్షం పాఠకులకు దీపావళి శుభాకాంక్షలు
YADADRI CO-OP. CREDIT SOCIETY LTD.,
Pola Srinivas Chairman
Golanukonda Rambabu Chief Executive Officer
Rate of Interest On Deposits
1. 15 Days to 29 Days 5.00%
2. 30 Day to 45 Days 6.00%
3. 46 Day to 90 Days 7.00%
4. 91 Day to 180 Days 7.50%
5. 181 Day to 1 Year 9.00%
6. Above 1 Year to 2 Years Days 9.50%
7. Above 2 Years to 3 Years Days 10.00%
8. Above 3 Years 9.50%


ప్రజాపక్షం దినపత్రికకు 7వ వార్షికోత్సవ మరియు దీపావళి శుభాకాంక్షలు
ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ప్రజాసమస్యల పరిష్కారమే ఎజెండాగా వెలువడుతున్న 'ప్రజాపక్షం' దినపత్రికకు 7వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
గుర్రంపోడు (డిండి) మండల ప్రజానికానికి దీపావళి శుభాకాంక్షలు
దొంతినేని వెంకటేశ్వరరావు
దొంతినేని నాగేశ్వరరావు


రామాయంపేట & నిజాంపేట మండల అన్ని గ్రామల ప్రజలకు నాయకులకు దీపావళి మరియు సంక్రాంతి శుభాకాంక్షలు
ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా కొనసాగుతున్న ప్రజాపక్షం దినపత్రికకు 7వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
గట్టు ప్రశాంత్ (చిన్న)


ప్రజాపక్షం దినపత్రికకు 7వ వార్షికోత్సవ మరియు దీపావళి శుభాకాంక్షలు
దీపావళి శుభాకాంక్షలు
గుజ్జుల కుమార్
కాంగ్రెస్ పార్టీ నాయకులు


ప్రజాపక్షం దినపత్రికకు 7వ వార్షికోత్సవ మరియు దీపావళి శుభాకాంక్షలు
వరలక్ష్మి
A/C ఫంక్షన్ హాల్
హాల్ బుకింగ్ కొరకు సంప్రదించవలసిన నెం:
9866413900
9063075004
శాంతి నగర్, సిరిసిల్ల.
YAMAHA
HYBRID
FZ-S HYBRID
FZ-X
MT-15 DLX
R-15
YAMAHA VARALAXMI MOTORS
SIRCILLA. Cell: 7396696553 | 9908112550
SALES | SPARE | SERVICE


ప్రజాపక్షం దినపత్రికకు 7వ వార్షికోత్సవ మరియు దీపావళి శుభాకాంక్షలు
Boini Vinod
Aradhya
Photography
PHOTOGRAPHY AND Videography
99898 04374
Birthday Pre Shoot, Candid, Baby Shoot, Cinematic, Pre & Post Wedding, Corporate, Parties & All Functions


ప్రజాపక్షం దినపత్రిక
7వ వార్షికోత్సవ శుభాకాంక్షలు..
జిల్లా ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు
ప్రజల గొంతుకగా పనిచేస్తూ, ప్రభుత్వానికి, ప్రజల మధ్య వారధిగా ప్రజా సమస్యల పరిష్కారమే ఎజెండాగా అక్షరమే ఆయుధంగా వెలువడుతున్న ప్రజాపక్షం దినపత్రికకు 7వ వార్షికోత్సవ శుభాకాంక్షలు...
ప్రజల పత్రికగా మరింతగా ఆదరాభిమానాలు పొందాలని ఆకాంక్షిస్తూ...


ప్రజాపక్షం పాఠకులకు
7వ వార్షికోత్సవ
ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు,
దీపావళి శుభాకాంక్షలు
పత్తిపాక నాగరాజు వర్షిత్










## సామాజిక రుగ్మతలపై ప్రభాత భేరి

### మంత్రి జూపల్లి కృష్ణారావు




**ప్రజాపక్షం/హైదరాబాద్:** సందేశాత్మక రచనలు, ఆట, పాటలతో సమాజం జాగృతమవుతుందని, కవులు, కళాకారులు, సాహితీవేత్తలు సామాజిక రుగ్మతలపై ప్రభాత భేరి మోగించాలని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పిలుపునిచ్చారు. సమాజంలో రుగ్మతలకు విరుగుడుగా సాహిత్యం, కళారూపాల ద్వారా చైతన్యం పెంపొందించే లక్ష్యంతో ఆదివారం రవీంద్రభారతీలో భాషా, సాంస్కృతిక శాఖ, సాంస్కృతిక సారధి ఆద్వర్యంలో ప్రభాత భేరి తెలంగాణ సామాజిక చైతన్య కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రి జూపల్లి కృష్ణారావు ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ... ఆనాటి సాంఘీక దురాచారాల మాదిరిగానే, నేటి ఆధునిక పోకడల మాటున కొత్త సామాజిక రుగ్మతలు సమాజాన్ని పట్టిపీడిస్తున్నాయని, కుటుంబ వ్యవస్థ విచ్ఛినమవుతుందని, ఆస్తి తగాదాలు, ఈర్ష్య ద్వేషాల కారణంగా కుటుంబ సభ్యులనే అంతమొందిచడం, మానవతా విలువలు లోపించడం, పెండ్లిలు, పేరంటాలకు అనవసరపు ఖర్చులు, కార్పోరేట్ విద్య, వైద్యంతో ఆర్థిక భారం, సెల్ ఫోన్లకు బానిసలు కావడం, సోషల్ మీడియాలో మునిగి విలువైన సమయాన్ని వృథా చేసుకోవడం, మాదక ద్రవ్యాలు, ఆన్ లైన్ గేమ్స్, బెట్టింగులకు బానిసలై ఆర్థికంగా నష్టపోవడం, ఆత్మహత్యలకు పాల్పడటం వంటివి ఆధునిక సమాజానికి అత్యంత ప్రమాదకరమైన సంకేతమని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమంలో ప్రజలను చైతన్య పర్చిన ఘనత సాహితీవేత్తలు, కవులు, కళాకారులదేనన్నారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత కూడా సమాజహితానికి కొత్త దారులు దారి చూపేలా తమ సృజనకు పదునుపెట్టాలని సూచించారు. సమాజంలో మార్పు కోసం, గతి తప్పిన జీవన విధానాన్ని గాడిన పెట్టేందుకు కవులు, కళాకారులు, సాహితీవేత్తలు చైతన్యాన్ని, సరైన మార్గదర్శకత్వాన్ని, దశదిశను చూపాల్సిన సమయం ఆసన్నమైందని దిశానిర్దేశం చేశారు. వినూత్నమైన రచనలతో, విభిన్నమైన ప్రదర్శనలతో ఇలాంటి సామాజిక రుగ్మతలపై ఒక కొత్త పోరాటం ప్రారంభించాలని, ప్రభాత భేరి మోగించి, ప్రజలను కార్యోన్ముఖులను చేయాలని పిలుపునిచ్చారు. ప్రొఫెసర్ కోదండరాం, తెలంగాణ సాంస్కృతిక సారధి చైర్ పర్సన్ వెన్నెల గద్దర్, సంగీత నాటక అకాడమీ చైర్ పర్సన్ అలేఖ్య పుంజాలా, ప్రముఖ దర్శకులు నర్సింగరావు, ప్రసిద్ధ సినీ గేయ రచయిత సుద్దాల అశోక్ తేజ, ప్రజా కవి జయరాజ్, భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ ఏనుగు నర్సింహారెడ్డి, సాహిత్య అకాడమీ సంచాలకులు నమోజు బాలాచారి, సాంస్కృతిక సలహా మండలి సభ్యులు కవి యాకుబ్, పల్లె నర్సింహా, నెర్నాల కిషోర్,అంతడపుల నాగరాజు తదితరులు హాజరయ్యారు.

## ఆర్‌టిఎ చెక్‌పోస్టులపై ఎసిబి దాడులు

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా శనివారం అర్ధరాత్రి రోడ్ ట్రాన్స్‌పోర్ట్ అథారిటి (ఆర్‌టిఎ) చెక్‌పోస్టులపై అవినీతి నిరోధక శాఖ (ఎసిబి) అధికారులు ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో లెక్కల్లో చూపని రూ.4,18,880 నగదును ఎసిబి అధికారులు స్వాధీనం చేసుకున్నారు అధికారులు ఉద్దేశపూర్వకంగా తమ విధులను నిర్లక్ష్యం చేస్తున్నారని, ఏజెంట్లు వాహనాలను ఆపడానికి, డ్రైవరు, వాహన యజమానుల నుండి అక్రమ చెల్లింపులు వసూలు చేయడానికి అనుమతిస్తున్నారని దాడుల్లో బయటపడింది. దీంతో ఆర్‌టిఎ అధికారులపై ఎసిబి కేసులు నమోదు చేసింది. వీరందరినై అవసరమైన చర్యలను సిఫార్సు చేస్తూ ప్రభుత్వానికి వివరణాత్మక నివేదికను ఎసిబి అధికారులు అందించనున్నారు. పంపబడుతుంది. ఆర్‌టిఎ అధికారులు ప్రైవేట్ వ్యక్తులను నియమించడం ద్వారా లారీ డ్రైవర్లు, రవాణా వాహనాల క్లీనర్ల నుండి అక్రమ డబ్బు వసూలు చేయడం ద్వారా అవినీతి కార్యకలాపాలకు పాల్పడుతున్నారని, వసూలు చేసిన ఆ డబ్బును ప్రైవేట్ వ్యక్తుల వద్ద ఉంచుతున్నారని విశ్వసనీయ సమాచారం మేరకు తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వివిధ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ అథారిటీ చెక్‌పోస్టులలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. నల్గొండ జిల్లాలోని వాడపల్లి, సూర్యపేట జిల్లాలోని కోదాడ, నారాయణపేట జిల్లాలోని కృష్ణ, అదిలాబాద్ జిల్లాలోని భోరజ్, నిర్మల్ జిల్లాలోని భైంసా, ఆసీఫాబాద్ జిల్లాలోని వాంఖిడి, కామారెడ్డి జిల్లాలోని మద్దునూర్, పెందుర్తి, సంగారెడ్డి జిల్లాలోని జహీరాబాద్, కొత్తగూడెం జిల్లాలోని పాల్వంచ, అశ్వరావ్‌పేట్, ఖమ్మం జిల్లాలోని ముత్తుగూడెం ఆర్‌టిఎ చెక్‌పోస్టులలో ఈ దాడులు జరిగాయి.

**టోల్‌ఫ్రీ నెంబర్1064 కు కాల్ చేయండి :**ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగి లంచం అడిగిన సందర్భంలో, చట్ట ప్రకారం చర్య తీసుకోవడానికి ప్రజలు ఎసిబి టోల్ ఫ్రీ నంబర్‌ను 1064ను సంప్రదించాలని ఎసిబి అదనపు డిజి చారుసిన్హా ప్రజలకు అభ్యర్థించారు. ఎసిబి తెలంగాణను సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లు వాట్సాప్ నెంబర్ 9440446106, ఫేస్‌బుక్ (తెలంగాణ ఎసిబి) ద్వారా సం ప్రదించవచ్చు అని తెలిపారు. బాధితుడు,ఫిర్యాదుదారుడి పేరు, వివరాలు గోప్యంగా ఉంచుతామని స్పష్టం చేశారు.

















# స్థానికం
REGIONAL NEWS
కరీంనగర్, మెదక్ ఆదిలాబాద్, నిజామాబాద్

## సోయాబీన్ కొనుగోలు కేంద్రం కోసం రైతుల ధర్నా



**ప్రజాపక్షం/కమ్మర్‌పల్లి :**మండల కేంద్రంలో సోయా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ఆదివారం మండలంలోని ఉపూర్ గ్రామ రైతులు మహాధర్నా నిర్వహించామన్నారు. 200 మంది రైతులతో హసకొత్తూర్ చౌరస్తా వద్ద ధర్నా నిర్వహించామన్నారు. అకాల వర్షాలతో పంటలు నష్టపోయి మిగిలిన పంటను అష్టకష్టాలు పడి కాపాడుకుంటే కొనుగోలు కేంద్రాలు లేక దళారులకు తక్కువ ధరకు విక్రయించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి వెంటనే సోయా కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని, రైతులు మొక్కజొన్న కొనుగోలుపై ఆంక్షలు ఎత్తివేయాలని వారికి యాసంగి బోనస్ వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఎస్‌ఐ అనిల్‌రెడ్డి రైతులతో మాట్లాడి ఆందోళన విరమింపజేశారు. కార్యక్రమంలో రైతులు ,ఉప్లూర్ రైతులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి బాలమిత్ర అవార్డులకు దరఖాస్తులు

**ప్రజాపక్షం/మంచిర్యాల:**తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నవంబర్ 14న బాలల దినోత్సవం సందర్భంగా 14 సంవత్సరాల లోపు విద్యార్థులకు 33 రంగాలలో ప్రతిభను గుర్తించి రాష్ట్రస్థాయి బాలమిత్ర అవార్డులు ప్రధానం చేయనున్నట్లు బాలల హక్కుల ప్రజా వేదిక రాష్ట్ర అధ్యక్షుడు వలస సుభాష్ చంద్రబోస్ తెలిపారు. విద్యార్థులు వారి నైపుణ్యాన్ని బట్టి దేశభక్తి పాటలు, భరతనాట్యం, గిటార్, కీబోర్డు ప్లేయింగ్, ఫ్లూటు, పర్వతారోహణ, యోగా, చిత్రలేఖనం, కార్టూన్స్, కవిత్వం, జానపద నృత్యం, జానపద పాటలు, మిమిక్రీ, మ్యాజిక్, సైకిలింగ్, వాలీబాల్, కబడ్డీ, కోకో, బ్యాట్మెంటన్, చెస్, ఫుటాబాల్, రన్నింగ్, జాతీయ సమైక్యత శిబిరం, కరాటే, కూచిపూడి, కోలాటం, తబలా, బతుకమ్మ, స్విమ్మింగ్, బాస్కెట్‌బాల్, స్కేటింగ్, టెన్నిస్, ఆర్చరీ వంటి 33 రంగాలలో దరఖాస్తు చేసుకోవచ్చు అని అన్నారు. మెరిట్ సర్టిఫికెట్లు ఆధారంగా ప్రతిభ గల విద్యార్థులకు అవార్డులు ఇవ్వనున్నట్టు ఆయన పేర్కొన్నారు. దరఖాస్తు చేసుకోవడానికి చివరి తేదీ 5.11.2025 సాయంత్రం 5 గంటల వరకు ఉందని, నైపుణ్యం గల విద్యార్థులు వారి మెరిట్ సర్టిఫికెట్లు, బయోడేటా, దరఖాస్తుదారి ఫోటో జతచేసి పోస్టు ద్వారా వలస సుభాష్ చంద్ర బోస్, రాష్ట్ర అధ్యక్షుడు, బాలల హక్కుల ప్రజా వేదిక, ఇంటి నెంబర్ 292, గ్రామము, కూరెల్ల, మండలం, కోహెడ, జిల్లా, సిద్దిపేట, పిన్ నెంబర్ 505 473 కు పంపాలని కోరారు.

## మైనర్లకు మోటర్ బైకులు ఇవ్వడం నేరం..

### పోలీస్ తనిఖీల్లో 10 మోటార్ బైకులు సీజ్ ..



**ప్రజాపక్షం/ఖానాపూర్ :**మైనర్లకు బైక్‌లు ఇస్తే ఆ తప్పు తల్లిదండ్రులదే, మైనర్లు నడిపిన బైక్ ఎవరి పేరు మీద ఉంటుందో వారి పైన కేసు నమోదు అవుతుంది అని ఎస్ఐ రా హుల్ గైక్వాడ్ అన్నారు.పట్టణంలో బస్టాండ్ ఏరియా ప్రాంతంలో స్పెషల్ మైనర్ డ్రైవింగ్‌లో భాగంగా తనిఖీలు నిర్వహించగా పది మంది మైనార్టీ మోటార్ సైకిల్ నడుపుతూ కనబడ్డారని వారి ను ండి పది మోటర్ బైక్‌లు సీజ్ చేసినట్టు ఎస్ఐ తెలిపారు.తను మాట్లాడుతూ తల్లిదండ్రులు పోషకులు ఎవరైనా మైనర్లకు మోటర్ బైకులు ఇస్తే వారిపై కే సులు నమోదు అవుతాయని,పిల్లలు బైకులు నడిపితే చూడడానికి ఈ సమయంలో బాగుంటుంది కానీ వారికి ఏదైన ప్రమాదం జరిగితే దానికి అన్నారు.ఎలాంటి లైసెన్స్ లేకుండా చిన్నపిల్లలు బైకులు నడిపితే వారి తల్లిదండ్రులపైన పోషకుల పైన చట్టపరమైన కేసులు నమోదు అవుతాయని అన్నారు.

## బాసరలో చంద్రమౌళీశ్వర ఆలయ ప్రతిష్ఠ కుంభాభిషేక మహోత్సవం



**ప్రజాపక్షం/బైంసా :**బాసర జ్ఞాన సరస్వతి అమ్మవారి సన్నిధిలో నిన్నటి నుండి శ్రీ లలిత చంద్రమౌళీశ్వర ఆలయ ప్రతిష్ఠ కుంభాభిషేక మహోత్సవం వైభవంగా జరుగుతుంది.శృంగేరి శంకర మఠపీఠాధిపతి జగద్గురు విధుశేఖర భారతి స్వామీజీ,ఆయన శిష్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు జరిగాయి. 12 జ్యోతిర్లింగాలు,స్పటిక లింగ ప్రాణ ప్రతిష్ఠ చేశారు.మహోత్సవంలో ముధోల్ ఎమ్మెల్యే పవార్ ,నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా పాల్గొని పూజలు నిర్వహించారు.అనంతరం జగద్గురు విధిశేఖర భారతి స్వామీజీ ఆశీస్సులు తీసుకున్నారు.కార్యక్రమంలో పెద్ద సంఖ్యంలో భక్తులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబ సభ్యులకు మాజీ మంత్రి హరీశ్ రావు పరామర్శ



**ప్రజాపక్షం/గజ్వేల్:**తాజా మాజీ ఎంపిపి జాలిగామ లతా రమేష్ గౌడ్ మామ గారైన జాలిగామ నర్సాగౌడ్ మజీద్ పల్లిలో అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందాడు. అలాగే తాజా మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షుడు కడపల బాల్ రెడ్డి తండ్రిగారైన కడపల పెంటా రెడ్డిలు గౌరారంలో మృతి చెందగా, ఆదివారం ఇరు కుటుంబాలకు చెందిన బాధితులను మాజీ మంత్రి హరీశ్ రావు పరామర్శించి ఓదార్చారు. ఆయన వెంట ఎమ్మెల్సీ డాక్టర్ వంటేరు యాదవ రెడ్డి, ఎఫ్డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, ప్యాక్స్ చైర్మన్ ఇర్రి రామకృష్ణారెడ్డి, ఆయా మండలాల పార్టీ బాధ్యులు , నేతలు తదితరులు ఉన్నారు.

## ప్రజలకు కలెక్టర్ దీపావళి శుభాకాంక్షలు

**ప్రజాపక్షం/నిజామాబాద్ :**దీపావళి పండగను పురస్కరించుకుని కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. చిన్న, పెద్దా తారతమ్యం లేకుండా ప్రతిఒక్కరూ ఎంతో ఉత్సాహంగా నిర్వహించుకునే దీపావళి పండగను ప్రమాదాలకు ఆస్కారం లేకుండా తగిన జాగ్రత్తలు పాటిస్తూ ఇంటిల్లిపాది ఆనందంగా జరుపుకోవాలని అభిలాషించారు.

## కానిస్టేబుల్‌ను హత్య చేసిన నిందితుడిని కఠినంగా శిక్షించాలి



**ప్రజాపక్షం/అల్లాదుర్గం ;**కేసు విచారణకై పో లీస్ స్టేషన్‌కు తరలిస్తున్న క్రమంలో నిందితుడు కానిస్టేబుల్‌పై కత్తితో దాడి చేసి హత్య చేసి పారిపోవడం,దుర్మార్గమని, ఇలాంటి వ్యక్తిని కఠినంగా శిక్షించాలని అల్లాదుర్గం అ సెంబ్లీ సాధన కమిటీ అధ్యక్షుడు బ్రహ్మం అన్నారు. ఈ సందర్భంగా ఆదివారం మాట్లాడుతూ, నిజాంబాద్ పట్టణంలో శనివారం నాడు ఈ సంఘటన జరగడం దురదృష్టకరమని కానిస్టేబుల్ హత్య చేసిన నిందితుడిని వెం టనే అరెస్టు చేసి కఠినంగా శిక్షిస్తేనే ఇలాంటి సంఘటనలు పునరావృతం కావన్నారు. అదే విధంగా కానిస్టేబుల్ కుటుంబానికి ప్రభుత్వం తగు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. బిజెపి మండల ప్రధాన కార్యదర్శి కాల రాములు, బిజెవైఎం అధ్యక్షుడు నీలి రమేష్, నాయకులు ఉన్నారు.

# రైల్వేస్టేషన్ టాయిలెట్స్‌లో నిలువుదోపిడీ!

- ఇష్టారాజ్యంగా డబ్బులు వసూలు
- ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ప్రయాణికులు
- పట్టించుకోని నిజామాబాద్ రైల్వే అధికారులు





**ప్రజాపక్షం/ఎడపల్లి:**దక్షిణ మధ్య రైల్వే పరిధిలో నిత్యం రద్దీగా ఉండే స్టేషన్‌లో ప్రధానమైంది. నిజామాబాద్ జంక్షన్. ఈ స్టేషన్ మీదుగా నిత్యం పదుల సంఖ్యలో రైళ్లు రాకపోకల సౌకర్యార్థం ప్లాట్‌ఫాంల రైల్వే శాఖ మూత్రశాలలు ఏర్పాటు చేసింది. వీటి నిర్వహణకై ప్రైవేట్ వ్యక్తులకు టెండర్ రూపంలో అప్పచెప్పడం జరిగింది. మూత్రానికి ఒక రూపాయి, మల విసర్జనకు రూ. 3,స్నానానికి రూ. 5 అని ధరలు నిర్ణయిస్తూ ఒక పట్టికను టెండర్ తగ్గించుకున్న వారికి ఇవ్వడం జరిగింది.కానీ... ప్రైవేట్ వ్యక్తులు రైల్వే అధికారులు సూచించిన ధరల పట్టికను కనబడకుండా పక్కన పెట్టి ఇష్టానుసారంగా ప్రయాణికులను నిలువునా దోచుకుంటున్నారని పలువురు ప్రయాణికులు ఈ స్టేషన్‌ను వినియోగించుకుంటున్నారు. ప్రయాణికుల సౌకర్యార్థం ప్లాట్ ఫాంలపై రైల్వే శాఖ మూత్రశాలలు ఏర్పాటు చేసింది. వీటి నిర్వహణకై ప్రైవేట్ వ్యక్తులకు టెండర్ రూపంలో అప్పచెప్పడం జరిగింది. మూత్రానికి ఒక రూపాయి, మల విసర్జనకు రూ. 3, స్నానానికి రూ. 5 అని ధరలు నిర్ణయిస్తూ ఒక పట్టికను టెండర్ తగ్గించుకొన్న వారికి ఇవ్వడం జరిగింది.

కానీ... ప్రైవేట్ వ్యక్తులు రైల్వే అధికారులు సూచించిన ధరల పట్టికను కనబడకుండా పక్కన పెట్టి ఇష్టానుసారంగా ప్రయాణీకులను నిలువునా దోచుకుంటున్నారని పలువురు ప్రయాణీకులు ఆరోపిస్తున్నారు. గతంలో ఈ టాయిలెట్స్‌ను ఇండియన్ రైల్వేస్ డెవప్‌మెంట్ కార్పొరేషన్ నడిపించేది. కానీ ఆ సంస్థకు చెందిన అధికారులు సరిగ్గా పని చేయకపోవడంతో మళ్లీ ప్రైవేట్ వ్యక్తులకు అప్పచెప్పడం జరిగింది. టెండర్ పొందిన వారు నిర్వహణ కోసమని మరొకరికి సబ్ కాంట్రాక్టర్ ను ఇచ్చారు. దీంతో ప్రయాణికులతో సంబంధం లేకుండా మాకు టెండర్‌లో పేర్కొన్న విధంగా డబ్బులు వస్తే చాలన్నట్లుగా రైల్వే అధికారులు వ్యవహరిస్తున్నారనే విమర్శలు విన్పిస్తున్నారు. ఇదే అదనుగా భావించిన ప్రైవేట్ వ్యక్తులు ఒక మాఫియాలా డబ్బులు వసూలు చేస్తున్నారని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు.

వందల కిలో మీటర్ల దూరం ప్రయాణించి వచ్చిన ప్యాసింజర్లు రైల్వే స్టేషన్‌లో టాయిలెట్ వినియోగిస్తే డబ్బులు అధికంగా వసూలు చేయడం ఎంత వరకు సమంజసం అంటూ హైదరాబాద్ నుంచి వచ్చిన ఓ ప్రయాణికుడు ఆవేదన వ్యక్తం చేశారు. నేను షుగర్ పేషెంట్‌ను టాయిలెట్ కోసమని ప్లాట్‌ఫామ్ ఒకటిలో ఉన్న మూత్రశాలకు వచ్చానని, ధరల పట్టికలపై యూరిన్ రూ. 1 అని రాసి ఉంది. కానీ నా నుంచి బలవంతంగా రూ. 10వసూలు చేశారని ఆరోపించారు. మల విసర్జనకు రూ. 3 అని ధరల పట్టికపై రాసి ఉంది. కాని ఆమె నుంచి రూ. 20 బలవంతంగా వసూలు చేశారని తెలిపారు. అయితే టాయిలెట్స్ నుంచి అధికంగా వసూలు చేస్తున్నారని ఇది ఎంత వరకు కరెక్ట్ అని ప్రశ్నించారు. అయితే టాయిలెట్స్ కోసం అధికంగా చెల్లించిన అక్కడున్న వారు సైతం వెంటనే స్పందించి సంబందిత కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని సూచిస్తున్నారు. నిర్ణీత ధరలను ప్రదర్శించి, వాటికి కట్టుబడి ఉండేలా కాంట్రాక్టర్లను ఆదేశించాల్సిన బాధ్యత రైల్వే అధికారులదే రద్దీగా ఉండే నిజామాబాద్ జంక్షన్‌లో ప్రయాణికులను కనీస సౌకర్యం కోరారు. నిర్ణీత ధరలను ప్రదర్శించి, వాటికి కట్టుపడి ఉండేలా కాంట్రాక్టర్లను ఆదేశించారు. రైల్వే అధికారులకే రద్దీగా ఉండే నిజామాబాద్ జంక్షన్‌లో ప్రయాణికులకు క నీస సౌకర్య కోసం కూడా అధికార ధరలు చెల్లించాల్సిన రావడంపై అధికారులు ఎలా స్పందిస్తారో వేచి చూడాల్సింది.

**రైల్వే అధికారులు, కాంట్రాక్టర్ కుమ్మక్కు..?**

రైల్వే స్టేషన్ టాయిలెట్స్ కోసం సదరు కాంట్రాక్టర్ అధిక డబ్బులు వసూలు చేయడంపై ప్రయాణికులు అధికారుల పాత్రపై అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. అధికారులు ముందే అధిక వసూళ్లకు పాల్పడటంపై రైల్వే అధికారులు, కాంట్రాక్టర్ కుమ్మక్కై జనాలను దోచుకుంటున్నారని ప్రయాణీకులు ఆరోపిస్తూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## అక్రమ ఇసుక దందా ఆగదా?

### మంత్రుల ఆదేశాలు ఖాతరు చేయని అధికారపార్టీ నేతలు



**ప్రజాపక్షం/చెన్నూరు:**మంత్రి ఆదేశించినా అధికార పార్టీ నేతల అక్రమ ఇసుక రవాణా ఆగడం లేదని స్థానికంగా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ అక్రమ రవాణా వ్యవహారం ఆదివారం రోజున ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బోరంపల్లి గ్రామ సమీపంలోని గోదావరి నదిలో అక్రమంగా తరలిస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్లను చెన్నూరు ట్రాక్టర్ అసోసియేషన్ యూనియన్ నాయకులు పట్టుకొని మైనింగ్ అధికారులకు అప్పగించారు. నిత్యం గోదావరి నదిలోని ఇసుక క్వారీల వద్ద టిజియం డిసి సిబ్బంది, మైనింగ్ సిబ్బంది సంయుక్తంగా విధులు నిర్వహిస్తున్నా, అక్రమంగా ఇసుక తరలిస్తుండడం అనుమానాలకు తావిస్తోంది. అక్రమ రవాణా ఉదంతంపై మైనింగ్ ఎడి జగన్ మోహన్ రెడ్డికి చరవాణి ద్వారా సమాచారం అందించే ప్రయత్నం చేసినా ఆయన స్పందించలేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇటీవలే అక్రమ ఇసుక వ్యవహారాన్ని సామజిక మాద్యమం ద్వారా బహిర్గతం చేసిన పట్టణానికి చెందిన ముత్యాల రవికుమార్ గౌడ్ అనే వ్యక్తిపై అధికారులు పిర్యాదు చేయగా, ఆదివారం పోలీసులు అతనిని అదుపులోకి తీసుకున్నారు. అయితే అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్లు పట్టుబడడంతో చేసేదేం లేక రవికుమార్ ను విడుదల చేశారు. ఇప్పటికైనా అక్రమ ఇసుక రవాణాకు అడ్డుకట్ట వేసి, మైనింగ్ శాఖా మంత్రి గౌరవాన్ని కాపాడాలని స్థానికులు కోరుతున్నారు. ఈ సంఘటనలో చెన్నూరు ట్రాక్టర్ అసోసియేషన్ యూనియన్ నాయకులు, ముత్యాల రవికుమార్ గౌడ్, మైనింగ్ ఎడి జగన్ మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

## దీపావళి శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్,ఎస్‌పి





**ప్రజాపక్షం/నిర్మల్‌టౌన్ :**దీపావళి పండుగ సందర్భంగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్,జిల్లా ఎస్ డాక్టర్ జి.జానకి షర్మిల ఐపిఎస్ జిల్లా ప్రజలకు ,అధికారులకు,పోలీసు సిబ్బందికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.జిల్లా ఎస్‌పి డాక్టర్ జి.జానకి షర్మిల ఐపిఎస్ మాట్లాడుతూ,ఈ దీపావళి పండుగ ప్రతి ఇం ట్లో వెలుగు, సంతో షం, శాంతి నింపాలని ఆకా ంక్షిస్తున్నామని తెలిపారు. జిల్లా ప్రజలందరికీ భ ద్రతా సూచనలు జారీ చేసినట్లుగా ఆమె పేర్కొన్నా రు.

## భావ ప్రకటనా హక్కు, జీవించే స్వేచ్ఛ కోసం పోరాడుదాం

### సిఎల్‌సి రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు

**ప్రజాపక్షం/నిజామాబాద్;**పౌరహక్కుల సంఘం (సీఎల్‌సీ) ఉమ్మడి జిల్లా 17వ మహాసభ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించారు. మహాసభకు రాష్ట్ర నాయకులు సంఘం అధ్యక్షత వహించగా ముఖ్యవక్తలుగా వచ్చిన పౌర హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు గడ్డం లక్ష్మ ణ్, నారాయణరావులు మాట్లాడుతూ పౌర హక్కుల సంఘం గత ఐదు దశాబ్దాలుగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలోనూ బలమైన పౌర హక్కులుద్యమాన్ని నిర్మిస్తూ ముందుకు సాగుతున్నందన్నారు. కాశ్మీర్ మొదలు కన్యాకుమారి వరకు మణిపూర్ నుండి గుజరాత్ వరకు అన్ని ప్రాంతాల్లోని హక్కులని మారణ హోమానికి వ్యతిరేకంగా కార్యాచరణ కొనసాగిస్తుందన్నారు. కార్మిక కర్షక పోరాటాలకు, కనీస భావప్రకటనా స్వేచ్ఛ, ప్రశ్నించడానికి కూడా ఆస్కారం లేని పరిస్థితులు నిర్బంధం కొనసాగుతున్నందన్నారు. ఈ పరిస్థితులకు వ్యతిరేకంగా ప్రగతిశీల శక్తులు, ప్రజలు ప్రజాస్వామ్యవాదులు గొంతు విప్పాలన్నారు. కార్యక్రమంలో రవీందర్, జలందర్, భాస్కరస్వామి, విజయరామరాజు, ప్రవీన్, కృష్ణ, పాపయ్య, వెంకన్న, రామారావు, సుధాకర్, దాసు, గోదావరి, అమూల్య, సునంద, సంధ్యారాణి, మల్లేష గంగారాం, చంద్రశేఖర్, అశోక్, శివకుమార్ పాల్గొన్నారు.

## చోరీ కేసు ఛేదన

### నిందితుడి నుంచి 17 తులాల బంగారం స్వాధీనం



**ప్రజాపక్షం/కాగజ్‌నగర్ :**గత సంవత్సరం కాగజ్ నగర్ పట్టణంలోని బాలాజీ నగర్‌లో జరిగిన చోరీ కేసును పోలీసులు సంవత్సరం తర్వాత ఎట్టకేలకు ఛేదించారు. ఈ సందర్భంగా పోలీసులు నిందితులను అరెస్టు చేసి, వారి వద్ద నుంచి బంగారు వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. ఆదివారం కాగజ్ నగర్ టౌన్ పోలీస్ స్టే షన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డిఎస్‌పి వహిదుద్దీన్ కేసు వివరాలను వెల్లడించారు. 2024 లో కాగజ్ నగర్ పోలీస్ డివిజన్ పరిధిలో మొత్తం ఐదు చోరీ కేసులు నమోదయ్యాయని, కాగజ్ నగర్,డబ్బా, సిరిపూర్ టౌన్, కౌటాల పోలీస్ స్టేషన్లలో చోరీలు జరిగాయని తెలిపారు. ఈ కేసులపై ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేసి విచారణ ముమ్మరం చేశామని, ప్రధాన నిందితుడు గౌతమ్ బిశ్వాస్ ను అరెస్టు చేసి అతని వద్ద నుంచి సు మారు 17 తులాల బంగారాన్ని స్వా ధీ నం చేసుకున్నట్లు తెలిపారు. మరో నిందితుడు సమీర్ మండల్ ప్రస్తుతం మహారాష్ట్రలో ఒక కేసు సంబంధించిజైలులోఉన్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ , రూరల్ సిఐ కుమార్ స్వామి, టౌన్ ఎస్ఐ , ఎస్ఐ శ్రీకాంత్ పాల్గొన్నారు. నిందితులను పట్టుకున్న ప్రత్యేక బృంద సభ్యులను అధికారులు ప్రత్యేకంగా అభినందించారు.

## సమస్యల వలయంలో గ్రంథాలయాలు




**ప్రజాపక్షం/నేరడిగొండ :**ఒకప్పటి గ్రంథాలయాలు నిరుద్యోగులతో కిటకిటలాడుతూ ఉద్యోగ అన్వేషణలో కీలక భూమిక పోషించిన జిల్లా మండల స్థాయి గ్రంథాలయాలు నేడు కూనరిల్లుతూ సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతున్నాయి.నిరుద్యోగుల పాలిట కనీస వసతులు లేక పాత పుస్తకాలతో పాఠకులు కుస్తీ పడుతున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా పాలకులు మారిన ప్రభుత్వాలు మారిన గ్రంథాలయాల వంక చూడని పరిస్థితి పాఠక ప్రేమికులకు గ్రంథాలయాలలో ఎప్పుడో ఇచ్చిన ఫర్నిచర్ పాత పుస్తకాలు దర్శనం ఇవ్వడం కొత్త పుస్తకాల జాడే లేకుండా పోయింది అని నిరుద్యోగులు అంటున్నారు.నూతన ప్రజా పాలన ప్రభుత్వం నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తున్న తరుణంలో నిరుద్యోగుల్లో ఉద్యోగ అన్వేషణ ఆశలు చిగురించాయి అయితే గ్రంథాలయాలలో చదవడానికి కనీస పుస్తకాలు లేక,పలుచోట్ల పూర్తిస్థాయి భవనాలు లేక,శిథిలమైన పాత రేకుల కుర్చీలపై కూర్చుని చదివే పరిస్థితులు ఇప్పటికీ దాపురించాయి,అని నిరుద్యోగులు ఆవేదన చెందుతున్నారు.అందులో భాగంగా అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న నేరడిగొండ మండలంలోని శాఖ గ్రంథాలయంలో కనీస సౌకర్యాలు లేక ఉన్న అద్దె భవనంలో శిథిలవస్థలో విద్యార్థి నిరుద్యోగులు చదవడం జరుగుతుంది.

**పట్టించుకోని పాలకులు..**

గ్రంథాలయా వ్యవస్థ ఒక ప్రభుత్వ శాఖగా కాకుండా ఒక సంస్థగా భావించడం వల్లవ నాయకులకు పట్టింపు లేకుండా పోయిందన్న దాంట్లో సందేహం లేదు.జిల్లా స్థాయిలో రాజకీయ నామినేటెడ్ చైర్మన్ పదవి ఉండడం వల్ల రాజకీయ పునరవాస కేంద్రాలుగా మారడం ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీకి రాజకీయ నామినేటెడ్ పదవి ని నియమించడం జరుగుతుంది తప్ప కీలకంగా పనిచేసే స్థానిక సిబ్బందిని నియమించడంలో శ్రద్ధ వహించరనే విమర్శలు వినిపిస్తున్నాయి.ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిస్థాయి సిబ్బందిని నియమించి గ్రంథాలయాలలో పూర్తి సౌకర్యాలు కల్పించి పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగులకు పాఠకులకు శాఖ గ్రంథాలయంలో సౌకర్యలు కల్పించాలని కోరుతున్నారు.

## నిర్మల్ వాసవి విద్యా విహార్‌లో ''సూపర్ బ్రెయిన్ యోగా''పై కార్యశాల

### గుంజీళ్లు శిక్ష కాదు,శిక్షణగా మార్చాలి




**ప్రజాపక్షం/నిర్మల్:** జిల్లా కేంద్రంలోని వాసవి విద్యా విహార్‌లో ''సూపర్ బ్రెయిన్ యోగా'' అనే అంశంపై గుంజీళ్ళ అంతర్జాతీయ ప్రచారకులు అందె జీవన్ రావు ఒక కార్యశాలను నిర్వహించారు.ఈ కార్యశాలను నిర్వహించారు.ఈ కార్యశాలలో గుంజీళ్ళ మాస్టారు అందె జీవన్‌రావు సూపర్ బ్రెయిన్ యోగా యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ,దీనిని మెదడును చురుకుదనం చేసే వ్యాయామంగా అంతర్జాతీయంగా సాధన చేస్తున్నారని తెలిపారు.మన దేశంలో గుంజీళ్లు తీయించడాన్ని శిక్షగా పరిగణించడం వలన ఈ పద్ధతి పాఠశాలల నుంచి కనుమరుగైందని ఆయన అన్నారు.అయితే, సూపర్ బ్రెయిన్ యోగా అనేది గుంజీళ్ళకు మెరుగైన విధానమని,క్రమపద్ధతిలో దీనిని చేయడం ద్వారా జ్ఞాపకశక్తి పెరుగుతుందని తాజా పరిశోధనలు తెలియజేస్తున్నామని ఆ పరిశోధన వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.సూపర్ బ్రెయిన్ యోగా చేయడం వలన జ్ఞాపకశక్తి ఏకాగ్రత,మెరుగైన శ్రద్ధ,సమస్యా పరిష్కారం,అభ్యసనం,గుర్తుంచుకోవడం,సృజనాత్మకత,మానసిక పెరుగుదల,మానసిక సమతుల్యత మొదలైనవి పెంపొందిసమస్యలు,ఆందోళనల నుండి ఉపశమనం కలుగుతుందని జీవన్ రావు తెలిపారు.యోగా ప్రాముఖ్యత పెరుగుతున్న తరుణంలో సూపర్ బ్రెయిన్ యోగా వలన విద్యార్థులకు మేలు జరుగుతుందని అన్నారు.కావున గుంజీళ్లు తీయడాన్ని శిక్షగా కాకుండా శిక్షణగా పరిగణించాలని ఆయన కోరారు.బహుళ ప్రయోజనాలున్న సూపర్ బ్రెయిన్ యోగాను పాఠశాల శిక్షణలో భాగంగా అమలు చేయడం ద్వారా విద్యార్థి లోకం సమగ్రాభివృద్ధికి దోహదపడవచ్చునని అందె జీవన్ రావు అభిప్రాయపడ్డారు.కార్యక్రమంలో భాగంగా విద్యార్థినులచే 14 రౌండ్లు సూపర్ బ్రెయిన్ యోగా చేయించారు.తాను జాతీయ,అంతర్జాతీయ సదస్సులలో సమర్పించిన పరిశోధనా పత్రాల ప్రతులను పాఠశాల కరస్పాండెంట్లు పోతారెడ్డి,మోహన్ రెడ్డిలకు ఆయన అందజేశారు.ఈ కార్యక్రమంలో వేల్పుల రాయ్,ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు అందె జీవన్ రావును శాలువాతో ఘనంగా సన్మానించారు.

## వ్యవసాయ కళాశాల ఏర్పాటు: ఎమ్మెల్యే




**ప్రజాపక్షం/నందిపేట్:** నిజామాబాద్ జిల్లాకు మంజూరైన వ్య వసాయ కళాశాలను ప్ర భుత్వం నందిపేట్ మం డలం లోని లక్కంపల్లి సె జ్‌లో ఏ ర్పాటు చేయాలని ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి కాంగ్రెస్ పెద్దల ను కోరారు. ఇక్కడ 200 ఎకరాలకు పైగా అనువైన ప్రభుత్వ స్థలం ఉ ందని గుర్తించాలని చుట్టుపక్కల బోధన్, బైంసా, ఆర్మూర్, నిజామాబా ద్ నియోజకవర్గాలున్నాయని ఈ ప్రాంతాలు పచ్చని పంటలతో కళకళలాడుతాయని ఎమ్మెల్యే అన్నారు. అన్ని ప్రాంతాల నుంచి డబుల్ రో డ్డు ఉందని, గుత్ప ఎత్తిపోతల నీళ్ళు పారుతాయని లక్కంపల్లి సెజ్‌లో వృధాగా సాగుభూమి ఉందని గుర్తించాలన్నారు. మహేశ్ కుమార్ గౌ డ్, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, కాంగ్రెస్ పెద్దల సహకారంతో ప్రభుత్వాన్ని మెప్పిస్తానని రాకేష్‌రెడ్డి చెప్పారు. ఈ కళాశాలను ఆర్మూర్‌కు కేటాయించాలని కోరారు. ఈ ప్రాంతంలో పసుపు, సజ్జ, సోయ, వరి, చెరుకు పంటలే కాకుండా కూరగాయలు పండిస్తారని, నీటికొరత లేదని రవాణా సౌకర్యం, కూలీల కొరత లేదని ఈ అంశాలు దృష్టిలో ఉంచుకొని ఆర్మూర్ నియోజకవర్గానికి కేటాయించాలని కోరారు.

# మద్యం దుకాణాల దరఖాస్తుల గడువు పెంపు

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 2,620 మద్యం షాపులకు 89,344 దరఖాస్తులు వచ్చినట్లు ఎక్సైజ్ శాఖ అధికారులు ఆదివారం అధికారికంగా వెల్లడించారు. ఈ నెల 23వ తేదీ వరకు దరఖాస్తుల స్వీకరణకు గడువు పెంచుతున్నట్లు ఎక్సైజ్ శాఖ శాఖ వెల్లడించింది. మద్యం షాపులకు నిర్వహణకు సంబంధించి శనివారం వరకు దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ముగిసింది. దరఖాస్తుల స్వీకరణ ఆఖరు రోజు ఓబిసి జెఎసి బిసి రిజర్వేషన్ల కోసం బంద్ పిలుపునివ్వడంతో గడువు పెంపుదల చేసినట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ విషయాన్ని పరిగణలోకి తీసుకున్న ప్రొహిబిషన్ ఎక్సైజ్ కమిషనర్ సి.హరికిరణ్ దరఖాస్తు గడువును ఈనెల 23వరకు పెంచుతున్నట్లు పేర్కొన్నారు. 27వ తేదీన లాటరీ పద్ధతిలో నిర్వాహకుల ఎంపిక జరుగుతుందని తెలిపారు. హైదరాబాద్ నగర పరిధిలోని 615 మద్యం షాపులకు 31,534 దరఖాస్తులు వచ్చినట్లు వెల్లడించారు. హైదరాబాద్ డివిజన్ పరిధిలో 80 షాపులు 2,960 దరఖాస్తులు, సికింద్రాబాద్ డివిజన్ 99 షాపులకు 2,787 దరఖాస్తులు, మల్కాజ్గిరి డివిజన్ 88 షాపులకు 4,879 దరఖాస్తులు, మేడ్చల్ డివిజన్ 114 షాపులకు 5,203 దరఖాస్తులు, సరూర్ నగర్ డివిజన్ 134 షాపులకు 7,595 దరఖాస్తులు శంషాబాద్ డివిజన్ 100 షాపులకు దరఖాస్తులు 8,110 వచ్చాయి. ఖమ్మం డివిజన్ 122 షాపులకు 4,094 దరఖాస్తులు, నల్గొండ డివిజన్ 155 షాపులకు 4,620 దరఖాస్తులు, సంగారెడ్డి డివిజన్ 101 షాపులకు 4,190 దరఖాస్తులు పడ్డాయి.





















































Printed & Published on behalf of M/s Navachethana Vignana Samithi by its president **Palla Venkat Reddy,** Printed at M/s Navachethana Vignana Samithi, 12-1-493/VA, Giriprasad Bhavan, Bandlaguda (Nagole), GSI Post Hyderabad-500068, Telangana State, Published at Baddam Yella Reddy Bhavan, Ganesh Nagar, KARIMNAGAR 505001 Telangana State. RNI TELTEL /2018/76746, **Editor : Makkena Subbarao,** E-mail : editorprajapaksham@gmail.com

# చీకటిని పారద్రోలి... వెలుగును వెదజల్లి...

దీపావళి ప్రత్యేకం



**జగతిని ఆవహించిన చీకట్లను పారద్రోలి వెలుగు వెల్లువను దీపావళి ప్రసాదిస్తుంది. చీకటి అజ్ఞానానికి, వెలుగు విజ్ఞానానికి చిహ్నాలు. అజ్ఞానమనే అంధకారాన్ని పటాపంచలు చేసి జ్ఞానమనే కాంతి దివ్వెలను వెలిగించే వెలుగుల పండగ దీపావళి.**



దీపావళిని దీపాల పండగ అని కూడా అంటారు. జగతిని ఆవహించిన చీకటిని పారద్రోలి వెలుగును వెదజల్లే ఈ పండగకు మనదేశంలో ఎంతో ప్రాధాన్యత ఉంది. దేశంలోని అన్ని ప్రాంతాలవారు జరుపుకునే పండగలలో ఇదొకటి. ఇతర దేశాలలోని ప్రవాసులు కూడా దీపావళిని చేసుకుంటారు. ఈ పండగను హిందువులు, జైనులు, సిక్కులు, బౌద్ధులు తమ సంప్రదాయాలప్రకారం జరుపుకోవడం విశేషం. అత్యుత్సాహంగా అన్ని వయస్సులవారు, మతాలవారు జరుపుకునే పండగ దీపావళి. ఈ పండుగరోజు పల్లెల నుంచి నగరాల వరకు పిల్లలు మొదలు పెద్దల వరకు దీపకాంతుల్లో దేదీప్యమానంగా వెలుగుతుంటారు. దీపావళి అంటే దీపాల వరుస అనేది అందరికీ తెలిసినదే. భారతీయ సంస్కృతిలో దీపాలు జ్ఞానానికి, ప్రకాశానికి సంకేతాలు. దీపాలంకరణ ద్వారా ఈరోజున మానవులు తమలోని వెలుగును బయటకు ప్రసరింపచేస్తున్నారు. దీపావళి పండగలో అనేక కర్తవ్యాలు కనిపిస్తాయి. అయితే వాటన్నింటిలో అంతస్సూత్రం మాత్రం మానవత్వం వెలుగును నలుదిశల ప్రసరింపచేయటమే. మన పండగల అన్నింటివెనుక ఆధ్యాత్మికతత్వం, ఆరోగ్యం, సమైక్యత తదితర అంశాలు ఎన్నో ఇమిడివుంటాయి. అయితే దీపావళి వైశిష్ట్యం ఎంతో ప్రత్యేకమైంది. ఇతర పండగల్లో దేవి లేదా దేవతారాధన ప్రధానంగా వుంటుంది. దీపావళి రోజున కూడా మహాలక్ష్మిని ఆరాధించినప్పటికి బాణాసంచా పేల్చటానికి అధిక ప్రాధాన్యత ఇస్తారు. దీపావళికి ముందు రోజైన నరకచతుర్ధశి, దీపావళి నాడు చీకటి పడేసరికి ఇంటిముంగిట్లో ప్రమిదలు, దీపాలు బారులుతీరి కనువిందు చేస్తాయి. ఆబాలగోపాలం ఆనందోత్సాహాలతో కాల్చే బాణాసంచా మంచి సందడి తీసుకువస్తుంది. బాగా బాణాసంచా కాల్చటం వల్ల వెలువడే పొగకు దోమలు, ఇతర క్రిములు నశిస్తాయి. దీపావళినాడు గ్రామసీమలు ఇత్తడి, మట్టి ప్రమిదలు వెలిగించిన దీపాలతో, పట్టణాలు, నగరాలు, కొవ్వొత్తులు, విద్యుత్ దీపాలతో నూతన శోభను సంతరించుకుంటాయి. దేశమంతా జరుపుతారు కాబట్టి ఈ పండగను దేశ సమైక్యోత్సవమని అనవచ్చు. ఈ పండగను దక్షిణ భారతదేశంలో మూడురోజులు, ఉత్తర భారతదేశంలో ఐదురోజులు జరుపుకుంటారు. దక్షిణ భారత దేశంలో ఆశ్వీయుజ బహుళ చతుర్దశినాడు నరక చతుర్దశి, అమావాస్యనాడు దీపావళి, కార్తీక శుద్ధ పాఢ్యమినాడు బలి పాడ్యమిగా జరుపుకుంటారు. ఉత్తర భారతంలో ధనత్రయోదశి, నరక చతుర్దశి, దీపావళి అమావాస్య, బలి పాడ్యమి, యమ ద్వితీయ అని ఐదురోజులు చేస్తారు. వ్రత గ్రంథాలలో ఎలా వున్నా దీపావళి పండగతో చాలా కథలు ముడిపడ్డాయి.

వాటిలో ముఖ్యమైనది నరకాసుర వధ. లోక కంటకుడైన నరకాసురుడిని శ్రీకృష్ణుడు సత్యభామా సమేతుడై ఆశ్వీయుజ కృష్ణ చతుర్దశినాటి రాత్రి వధించాడు. కనుక నరక చతుర్దశి పండగ జరుపు కుంటారు. వామనావతారమై వచ్చిన విష్ణువు బలి చక్రవర్తిని పాతాళానికి తొక్కివేసిన రోజుగాను, విక్రమార్క చక్రవర్తి పట్టాభిషేకం జరిగిన రోజు గాను దీపావళిని జరుపుకుంటారు. రావణవధ అనంతరం శ్రీరామచంద్రుడు అయోధ్యకు సతీ సమేతంగా ఏతెంచిన శుభదినంగా ఉత్తరాదివారు దీపావళిని జరుపుకుంటారు. ఇందులో బలి చక్రవర్తి కథ మినహా మిగతావి మత గ్రంథాలలో చోటుచేసుకోలేదు.జైన్ సాంప్రదాయంలో దీపావళికి అత్యంత ప్రాధాన్యత వున్నది. జైన మత ప్రబోధకుడైన వర్ధమాన మహావీరుడు ఆశ్వయుజ అమావాస్యనాడు నిర్యాణం చెందారని, జ్ఞానజ్యోతి ఆరిపోయిందని ఒక భౌతికమైన జ్యోతిని వెలి గించాలని ఆ సమయంలో ఆయన శిష్యులైన 18 మంది రాజులు ఆజ్ఞాపించటంతో జ్యోతిని వెలి గించి అందరూ నమస్కరించారు. ఆ శుభదినమే దీపావళిగా మారిందని జైనుల నమ్మకం. జైనులు దీపావళి పండగను నాలుగు రోజులపాటు జరుపు కుంటారు. నాలుగవరోజైన కార్తీక శుద్ధ పాఢ్యమిని వీరు నూతనసంవత్సరాదిగా పరిగణిస్తారు.

## వివిధ రాష్ట్రాల్లో దీపావళి

చింతలనూ, చీకట్లను పారద్రోలి ప్రతి ఇంట కాంతులతో ఆనందజ్యోతులను నింపివేసే దీపావళి పండగను మనదేశంలోని వివిధ రాష్ట్రాలలో వివిధ పద్ధతులలో జరుపుకుంటారు. ఈ పండగను ఉత్తర భారతదేశంలో ఐదు రోజులు, దక్షిణ భారతదేశంలో మూడు రోజులు జరుపుకుంటారు. ఉత్తర భారతదేశంలో దీపావళిని మిలాప్, భారత్ మిలాప్ అని పిలుస్తారు. జైనులు మహావీరుని విముక్తిదినంగా, సిక్కులు మొగల్ చక్రవర్తి చెరనుంచి తమ గురువు హర గోవింద్‌సింగ్ విముక్తి పొందిన శుభదినంగా దీపావళి పండగను జరుపుకుంటారు. దీపావళి రోజున జూదమాడటం మన దేశంలో ఒక సాంప్రదాయంగా వస్తోంది. ఈ రోజున ఆ ద్యూత ఫలితాలనుబట్టి సంవత్సర మంతా లాభనష్టాలను బేరీజు వేసుకునే పద్ధతి ఏర్పడింది. ద్యూతక్రీడ ఎంతమాత్రం మంచిది కాకపోయినా, సప్త వ్యసనాలలో ఒకటిగా పేరుపడి నప్పటికీ మనదేశంలోని చాలా ప్రాంతాలలో దీపావళినాడు తప్పకుండా జూదం ఆడతారు. రాక్షస రాజు రావణుడిని ఓడించిన తర్వాత శ్రీరాముడు అయోధ్యకు తిరిగి వచ్చిన సందర్భాన్ని గుర్తుచేసుకుంటూ ఉత్తరప్రదేశ్‌లో దీపావళి జరుపుకుంటారు. శ్రీరాముడు, సీతా మాతను స్వాగతించడానికి నాటి ప్రజలు నూనెదీపాలను వెలిగించారట. ఆ దీపాలను తమ ఇళ్లు, వీధుల చుట్టూ అలంకరించారట. తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ పటాసులు కాల్చి, తీపి వంటకాలు ఆరగిస్తూ కుటుంబసభ్యులతో ఆనందంగా గడిపారట. అందుకే నేటికీ దీపావళినాడు ఉత్తరాదిన అందరూ పరస్పరం స్వీట్లు పంచు కుంటారు. రాముడు తిరిగి వచ్చిన సంతోషంతో ప్రజలు బాణాసంచా కాల్చారు. అదే సంప్రదాయం ఉత్తరభారత్‌లోని పంజాబ్, హర్యానా, బీహర్ తదితర రాష్ట్రాలలో ఇప్పటికీ కొనసాగుతోంది.

పశ్చిమ భారతదేశంలో ముఖ్యంగా మహారాష్ట్ర, గుజరాత్‌లలో దీపావళిని ఎంతోఘనంగా, ఉత్సాహంగా జరుపుకుంటారు. సంపద, శ్రేయస్సులకు దేవతగా భావించే లక్ష్మీదేవిని పూజిస్తారు. దీపాల పండగను పురస్కరించుకుని తమ ఇళ్ల ముంగిట వివిధ రంగులతో అలంకరిస్తూ ముగ్గులు వేస్తారు. అనేక సంప్రదాయ వంటలను తయారు చేసి ఆరగిస్తారు. తీపి వంటకాలను తమ స్నేహితులకు, బంధువులకు పంచిపెడతారు. దక్షిణ భారతదేశంలో దీపావళినాడు తమ ఇళ్లలో నూనె దీపాలను వెలిగించి, గణేశుడు, లక్ష్మీదేవికి పూజలు చేస్తారు. అనేక రకాల వంటకాలను తయారు చేస్తారు. కుటుంబ సభ్యులు, బంధువుల మధ్య ఆనందంగా దీపావళి వేడుకలు చేసు కుంటారు. ఇక మన రాష్ట్రంలో దీపావళి పర్వదినం సం దర్భంగా ధనలక్ష్మి, కేదారీశ్వర స్వామి, సత్యనారాయణ స్వా మి పూజలు చేస్తారు. ఇళ్లు, వాణిజ్య, వ్యాపారసంస్థల ముం దు దీపాలను వెలిగిస్తారు. సాయంత్రం పిల్లపెద్దా అనే వయో భేదం లేకుండా అంతా బాణాసంచా కాలుస్తారు. కర్నాటకలో దీపావళిని ఆనందో త్సాహలతో జరుపుకుంటారు. మై సూర్, తుంకూర్, మాండ్యా, శివమొగ్గ జిల్లాలో కుంతీదేవిని పూజిస్తారు. గుణవంతుడైనపుత్రుడు కలగాలని ఈ సందర్భం గా ప్రార్థిస్తారు. తమిళనాడు రాష్ట్ర ప్రజలకు నరకచతుర్దశి ప్ర ధానపండగ. ఈ సందర్భంగా తమ ఇష్టదైవాలను పూజిస్తారు. కొత్తగా పెళ్లైనవారు పెద్దల ఆశీర్వాదాలు తీసు కుంటారు. ఇంకా ఒరిస్సా, మధ్యప్రదేశ్, కేరళతో పాటు అనేక రాష్ట్రాల్లో దీపావళిని జరుపుకుంటారు.



## ప్రపంచమంతా దీపావళి వెలుగులు

దీపావళి ఒక్క భారతీయుల పండగే కాదు ప్రపంచమంతటిని వెలుగులతో నింపేసేదే ఈ పండగ. ప్రతిదేశంలోనూ దీపావళిని జరుపుకునే పద్ధతి వెనుక వేర్వేరు కథలుండొచ్చు. కానీ, అందరి జీవితాల్లోనూ సంతోషం, ఉల్లాసం, ప్రకాశం విరజిమ్మటంలో దీని ఉద్దేశంమాత్రం అంతటా ఒక్కటే. చీకటి నుంచి వెలుగులోకి ప్రయాణించాలని, ప్రపంచంలోని ప్రతి ప్రాణి కోరుకుంటుంది. అందువల్ల ప్రపంచంలోని అన్ని ప్రాంతాలలోనూ దీపావళిని ఏదో ఒకరూపంలో జరుపుకుంటారు. ఆసియా ఖండంలోని అనేక దేశాలలో దీపావళిని మన దేశంలో వలేనే జరుపు కుంటారు. సుమత్రా, జావా, మారిషస్, నేపాల్ లలో ఈ పండగను దీపావళి అనే పిలుస్తారు. మారిషస్‌లోని మహిళలు మనదేశంలో వలేనే దీపాలవరుసలతో ఇళ్లను అలంకరిస్తారు. రకరకాల పిండివంటలు తయారుచేస్తారు. నేపాల్‌లో ఈ పండగను రాజకీయపరంగా ఐదు రోజులపాటు జరుపుకుంటారు. మలేషియాలోనూ పూర్తిగా మనదేశంలోని పద్ధతులను అనుసరించే ఈ పండగను ఆనందోత్సాహలతో జరుపుకుంటారు. ఇక్కడివారు దీపాలు వెలిగించి అలంకరించటంతో పాటు టపాకాయలూ కాలుస్తారు. ఇరాన్‌లో దీపావళిని మార్చి నెలలో మూడురోజులపాటు జరుపుకుంటారు. చెట్ల ఆకులతో ప్రమిదలను తయారుచేసి, వాటిలో మందులు కూరతారు. వీటిని నోటితో ఊదిఆర్పటం అశుభంగా భావిస్తారు. ఈ పండగ రోజు ఇళ్లకు అతిథులను ఆహ్వానిస్తారు. ఇంగ్లాండ్‌లో దీపావళిని 'గార్డ్‌ఫాక్స్‌డే'గా జరుపుకుంటారు. ఈ సందర్భంగా టపాకాయలు మోతలతో పాటు నృత్యగీత సంగీతాతో పరిసరాలను పరవశింపచేస్తారు. రష్యాలోని క్రెమ్లిన్ భవనాన్ని అత్యంత శోభాయమానంగా అలంకరిస్తారు. పగటిపూట సైనిక వందనం చేస్తారు. రాత్రి వేళ టపాకాయలు కాలుస్తారు.

అమెరికాలో ఎలక్ట్రానిక్ బాణాసంచాల పందాలుగా దీపావళిని జరుపుకుంటారు. ఇజ్రాయిల్ వారి స్వాతంత్ర్య సమరయోధుడు మెకాబ్సిన్ జ్ఞాపకార్థంగా 'హమాకా' అనే పేరుతో దీపావళిని జరుపుకుంటారు. ఈ రోజున మెకాబ్సిన్ జన్మస్థలమైన మోడెన్ గ్రామం నుంచి కాగడాలను చేతబట్టి పరుగుపందెంలో పాల్గొంటారు. థాయి లాండ్‌లో ఈ పండగను ''క్రాథాంగ్' పేరుతో జరుపుకుంటారు. ఈ పండగ సందర్భంగా అక్కడి ప్రజలంతా అరటిఆకులతో పొట్లాలు తయారుచేసి వాటిలో ఒకనాణెం, ఒక కొవ్వొత్తి వుంచి లేదా దీపాలు వెలిగించి అగరుబత్తిని పెట్టి నీటిలో వదిలేస్తారు. ఈ విధంగాచేస్తే జలదేవత ప్రసన్నం అవుతుందని అక్కడివారి విశ్వాసం. శ్రీలంకలో దీపావళిని జాతీయ పర్వదినంగా జరుపుకుంటారు. ఆ రోజున అక్కడి గృహాలన్నీ దీపాలు, విద్యుద్దీపాల కాంతులతో వెలిగిపోతాయి. రాత్రివేళ తెల్లని ఏనుగులను బంగారు ఆభరణాలతో అలంకరించి ఊరేగిస్తారు. చైనాలో ఈ పండగను దాదాపు మనదేశంలో వనే జరుపుకుంటారు. ఈ రంగుల పండగకు స్వాగతం పలికేందుకు చైనీయులు తమ ఇళ్లు, వాకిళ్లను శుభ్రం చేసుకుంటారు. రంగురంగుల కాగితాలతో ఇళ్లను అలంకరిస్తారు. ఇంటిగుమ్మానికి రెండువైపులా లాభం, మంగళం, శుభం వంటి పదాలనురాస్తారు. వ్యాపారులు ధనలక్ష్మిని ఆహ్వానించి కొత్త ఖాతాలను ప్రారంభిస్తారు. జపాన్‌లో తార్‌నాగోచీ అనే పేరుతో మూడురోజులపాటు ఆనందోత్సాహలతో దీపావళిని జరుపుకుంటారు. తమ పూర్వీకులకు దీపాలు చూపేందుకే జపనీయులు దీపావళిని జరుపుకుంటారు. మైన్మార్‌లో ''తంగజు''అనే పేరుతో దీపావళి పండగను జరుపుకుంటారు. బౌద్ధులకు ఇది చాలాముఖ్యమైన పండగ. ఈ దేశస్థులు బుద్ధుని జ్ఞాపకార్థం దీపోత్సవాన్ని జరుపు కుంటారు. గౌతమబుద్ధుడు ఈ రోజున అవతరించాడని మైన్మార్‌వాసుల నమ్మకం. ప్రతి సంవత్సరం నవంబరు మాసంలో వచ్చే ఈ పండగను ఆ దేశప్రజలు ఉత్సాహంగా జరుపుకుంటారు. దక్షిణాఫ్రికా, మారిషస్, జర్మని తదితరదేశాలలో కూడా దీపావళి పండగను వారివారి సాంప్రదాయాల ప్రకారం జరుపుకుంటారు. ఆయా ప్రాంతాల ప్రజలు వారి వారి సాంప్రదాయాలు, పద్ధతుల ప్రకారం దీపావళి పండగను జరుపుకున్నా అందరి ఆకాంక్ష మాత్రం అందరి జీవితాల్లోనూ, సంతోషం, ఉల్లాసం, ప్రకాశం విరజిమ్మాలని. భారత దేశంలో భిన్నత్వంలో ఏకత్వాన్ని చాటిచెప్పే పండగ దీపావళి అనడంలో సందేహం లేదు.




## 'దీపావళి'

జయయానికి హారతులే దీపావళి విజయానికి
అభినందనలే దీపావళి !

శుభములిచ్చే మంగళహారతులు
సర్వదా శుభకరములు
పతులు శ్రీపతులు, లక్ష్మి పతులు
దీవెనలు కురిపించంగ శ్రీ మంతులు!

జయించాలి చెడుపై మంచి
విజయం చేకూరాలి మంచికి
మంచికి మంచిమనిషికి
జయము లే జయములు!

వెలుగై వెలిగినప్పుడు
అపజయము లేరుగనప్పుడు
అజేయుడవై నిలిచినప్పుడు
విజయాలే విజయాలు !

**పట్లొళ్ళ బక్కారెడ్డి , 9705315250**


















# జాతీయం
NATIONAL & GENERAL NEWS

## 'జెఇఇ' మెయిన్స్ షెడ్యూల్ విడుదల

**న్యూఢిల్లీ :** జెఇఇ మెయిన్ పరీక్షకు లక్షలాది మంది విద్యార్థులు సన్నద్ధమవుతోన్న ఎన్‌టిఎ ఆదివారం షెడ్యూల్ విడుదల చేసింది. ఈ కంప్యూటర్ ఆధారిత పరీక్ష(సిబిటి)ను రెండు సెషన్లలో నిర్వహించనున్నారు. జనవరి 21 నుంచి 30 మధ్య తేదీల్లో జెఇఇ మెయిన్ (సెషన్ 1), ఏప్రిల్ 1 నుంచి 10వ తేదీల మధ్య సెషన్ 2 పరీక్షలు నిర్వహించనున్నట్లు ఓ ప్రకటనలో వెల్లడించింది. అయితే, ఈ పరీక్షలు జరిగే కచ్చితమైన తేదీలను తర్వాత ప్రకటించనున్నట్లు అధికారులు తెలిపారు. జెఇఇ మెయిన్ సెషన్–1 పరీక్షకు ఈ నెల నుంచే ఆన్‌లైన్ దరఖాస్తులు వెబ్‌సైట్‌లో అందుబాటులోకి వస్తాయని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్‌డిఎ) పేర్కొంది. సెషన్–2 పరీక్షకు జనవరి ఆఖరి వారం నుంచి దరఖాస్తులు స్వీకరించనున్నారు. దేశ వ్యాప్తంగా జరిగే ఈ పరీక్షకు ఎగ్జామ్ సిటీల సంఖ్యపెంచేందుకు కృషిచేస్తున్నామని, కాగా జెఇఇ (మెయిన్) 2026 పరీక్షను సజావుగా నిర్వహించడంలో భాగంగా అర్హత కలిగిన అభ్యర్థులంతా ఈ పరీక్షకు దరఖాస్తు చేసుకునే ముందే అవసరమైన డాక్యుమెంట్‌లను అప్‌డేట్ చేసుకోవాలని ఎన్‌టిఎ ఇటీవల కోరిన విషయం తెలిసిందే. తద్వారా దరఖాస్తుల ప్రక్రియ, తదుపరి దశల్లో ఎదురయ్యే ఇబ్బందులు తలెత్తకుండా ఉంటాయని పేర్కొంది.

## పౌర వివాదాల్లో అమలు కాని 8.82 లక్షల తీర్పులు

### మెజిస్ట్రేటు– జడ్జి బాధ్యత వహించాలి
### సుప్రీం కోర్టు ఆందోళన

**న్యూఢిల్లీ:** పౌర వివాదాలకు సంబంధించి దేశవ్యాప్తంగా వివిధ న్యాయస్థానాలు ఇచ్చిన 8.82 లక్షల తీర్పులను అమలు చేయకపోవడంపట్ల భారత న్యాయస్థానం తీవ్ర ఆందోళన వ్యక్తం చేసిం ది. ఈ పరిస్థితి చాలా అసంతృప్తి కలిగిస్తోందని, సర్వోన్నత న్యాయస్థానాన్ని తీవ్ర నిరాశకు గురిచేస్తోందని, ఇది ప్రమాదకరమైన పరిస్థితి అని ఆందోళన వ్యక్తం చేసింది. తమ తమ పరిధులలో ఉన్న సివిల్ కోర్టులలో పిటిషన్లపై ఇచ్చిన తీర్పులను అమలు చేసేవిధంగా చూడాలని వివిధ రాష్ట్రాల హైకోర్టులకు మార్చి ఆరో తేదీన సుప్రీంకోర్టు ఇచ్చిన ఉత్తర్వుల అమలు ఏ విధంగా ఉందో సమీక్షించిన సందర్భంగా జస్టిస్ జె.బి.పార్థీవాలా, జస్టిస్ పంకజ్ మిథల్‌లతో కూడిన ధర్మాసనం పైవిధంగా స్పందించింది. ఈ తీర్పులు గనుక దాదాపు మూడు లేదా నాలుగు సంవత్సరాలపాటు అమలు కాకుండా అపరిష్కృతంగా ఉండిపోవడం అంటే తీర్పు ప్రయోజనాన్ని ఓడించినట్లే కాగలదని ఆవేదన వ్యక్తం చేసింది. ఈ ఏడాది మార్చి ఆరో తేదీ నాటికి తీర్పులు వచ్చిన తర్వాత కూడా మూడు నాలుగేళ్ళుగా డిక్రీలు అమలు కాలేదని పేర్కొంది.

పౌర వివాదాల్లో తమకు అనుకూలంగా



తీర్పులు పొందినవారు వాటిని అమలు చేయాలని కోరుతూ పిటిషన్లు దాఖలు చేశారు. తాము ఇచ్చిన ఆదేశాలు అమలు కాకపోతే అందుకు సంబంధిత న్యాయమూర్తి లేదా మెజిస్ట్రేట్ బాధ్యత వహించాలని కూడా న్యాయస్థానం స్పష్టం చేసింది. ఇక అన్ని హైకోర్టులూ చాలా జాగ్రత్తగా కిందిస్థాయిలో ఉన్న జిల్లా న్యాయవ్యవస్థలు సమర్థవంతంగా, శరవేగంగా తమ తీర్పులను అమలు చేస్తున్నాయో లేదో కనిపెట్టుకుని ఉండాలని మరోసారి సుప్రీంకోర్టు ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది. తమ పరిధిలో ఉన్న కింది కోర్టులు ఎంతవరకూ తీర్పులను అమలు చేశా యో చెప్పాలని కోరితే, దురదృష్టవశాత్తూ కర్ణాటక హైకోర్టు అందుకు సంబంధించిన గణాంకాలను సమకూర్చలేకపోయింది'' అని ధర్మాసనం ఆవేదన వ్యక్తం చేసింది. మరోసారి కర్ణాటక హైకోర్టుకు ఈ విషయం గుర్తు చేయాలని, గడచిన ఆరునెలల్లో పరిష్కరించిన కేసుల తీర్పుల అమలుకు సంబంధించిన సత్వరం డేటాను పంపమని చెప్పాలని భారత న్యాయస్థానం రిజిస్ట్రీకి ధర్మాసనం ఆదేశించింది. ఈ కేసును వచ్చే ఏడాది ఏప్రిల్ 10వ తేదీ నాటికి ధర్మాసనం వాయిదా వేసింది.

''మాకు లభించిన గణాంకాలు చాలా నిరాశపరచేవిగా ఉన్నాయి, ఆందోళన కలిగించేవిగా ఉన్నాయి, దేశవ్యాప్తంగా పౌర వివాదాలకు సంబంధించి లక్షలసంఖ్యలో ఇచ్చిన తీర్పులు అమలు కాకుండా మూలనపడి ఉండటం ప్రమాదకరమైన పరిస్థితి, ఈనాటివరకూ చూస్తే దేశవ్యాప్తంగా పరిష్కారమైన 8,82,578 పిటిషలపై తీర్పులు అమలు కాలేదు'' అని ధర్మాసనం పేర్కొంది. ఈ ఏడాది మార్చి ఆరో తేదీ నుండి ఈనాటి వరకూ మొత్తం 3,38,685 పిటిషన్లు పరిష్కారమయ్యాయి. ధర్మాసనం ఈనెల 16వ తేదీన ఇచ్చిన ఉత్తర్వులో, ''మా ప్రధాన తీర్పులో పరిశీలన ప్రకారం, డిక్రీలు జారీ చేసిన తర్వాత వాటిని అమలు చేయడానికి అనేక సంవత్సరాలు సమయం పడుతోంది, అలాంటప్పుడు ఈ తీర్పులు ఇచ్చీ ఇక లాభం ఏముంటుంది?, చివరికిది న్యాయస్థానానికి, న్యాయానికీ అవహేళనగా మారింది'' అని ధర్మాసనం ఆందోళన వ్యక్తం చేసింది.

## ఢిల్లీలో వాయు కాలుష్యం తీవ్రతరం

### అనేక ప్రాంతాల్లో 400 మార్క్‌ను దాటిన ఎక్యూఐ – కేంద్ర కాలుష్య నియంత్రణ బోర్డు ఆందోళన

**న్యూఢిల్లీ :** దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం రోజు రోజుకు తీవ్రమవుతోంది. దీపావళికి ముందు స్థానికంగా వాయు నాణ్యత సూచీ (ఎక్యూఐ) దిగజారడంతో అనేక ప్రాంతాల్లో ఇది 400 మార్క్‌ను దాటింది. ఇది అత్యంత తీవ్రమైన కాలుష్య కేటగిరిలోకి వస్తుంది. పండగ వేళ రాజధానిలో వాయు నాణ్యత భారీగా పడిపోవడంతో కేంద్ర కాలుష్య నియంత్రణ బోర్డు (సిపిసిబి) ఆందోళన వ్యక్తం చేసింది. అక్షరధామ్ ప్రాంతంలో వాయు నాణ్యత 426గా నమోదు అయ్యింది. ఈ సీజన్‌లో నగరంలో ఇదే అత్యధిక కాలుష్య స్థాయి అని సిపిసిబి వెల్లడించింది. ఆనంద్ విహార్ ప్రాంతం 418 ఏక్యూఐతో తర్వాతి స్థానంలో ఉంది. పెరుగుతున్న కాలుష్య స్థాయిలను అరికట్టడానికి ఇండియా గేట్ వద్ద వాటర్ స్ప్రింక్లర్లను మోహరించినట్లు కాలుష్య నియంత్రణ బోర్డు అధికారులు పేర్కొన్నారు. ఆదివారం ఉదయం ఈ ప్రాంతంలో వాయు నాణ్యత 269గా నమోదైనట్లు తెలిపారు. రాజధానిలోని 38 వాయు పర్యవేక్షణ కేంద్రాలలో తొమ్మిది ఇప్పటికే అత్యంత పేలవమైన కేటగిరిలోకి వచ్చినట్లు తెలిపారు. ఆనంద్ విహార్‌లో (389), వజీర్‌పూర్ (351), జహంగీర్‌పురి (310), ద్వారక (310) ఏక్యూఐలతో అత్యంత ప్రభావిత ప్రాంతాలుగా



ఉన్నాయి. శీతాకాలం సమీపిస్తుండడం, నగరంలో వాహన ఉద్గారాలు పెరగడం వల్ల కాలుష్యం పెరుగుదల తీవ్రమైనట్లు కాలుష్య నియంత్రణ అధికారులు పేర్కొన్నారు. నగరంలోని పలు ప్రాంతాల్లో కాలుష్య స్థాయులు తీవ్రమైన జోన్‌లోకి ప్రవేశిస్తున్నందున నియంత్రణ చర్యలను ముమ్మరం చేస్తున్నామన్నారు. మరోవైపు దీపావళి పండగ నేపథ్యంలో పెద్ద మొత్తంలో టపాసులు కాల్చడం, పొరుగు రాష్ట్రాల్లో పంట వ్యర్థాల దహనం వల్ల దేశరాజధానిలో వాయు నాణ్యత మరింత క్షీణించే అవకాశం ఉన్నట్లు ఎయిర్ క్వాలిటీ ముందస్తు హెచ్చరిక వ్యవస్థ అంచనా వేసింది. ఇది మరింత క్షీణించకుండా నిరోధించేందుకు జిఆర్‌ఎపి–1 నిబంధనలను వెంటనే అమలు చేయాలని, ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించింది.

## కేంద్ర మంత్రి గిరిరాజ్ సింగ్ వివాదాస్పద వ్యాఖ్యలు



**పాట్నా :** కేంద్ర మంత్రి గిరిరాజ్ సింగ్ మరోసారి వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. బిహార్‌లోని అర్వాల్ జిల్లాలో శనివారం జరిగిన బహిరంగ ర్యాలీలో ప్రసంగిస్తూ 'నమక్ హరామ్‌ల' (ద్రోహుల) ఓట్లు తనకు అవసరం లేదని పేర్కొన్నారు. బెగుసరాయ్‌కు చెందిన బిజెపి ఎంపి మాట్లాడుతూ 'ఒకసారి నేను ఒక 'మౌల్వీ' (మతాచార్యుడు)ని ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డ్ ఉందా అని అడిగాను. ఆయన దానికి అనుకూలంగా సమాధానం ఇచ్చారు. అలాంటి కార్డులు హిందూ ముస్లిం ఆధారంగా పంపిణీ చేయబడ్డాయా అని అడిగాను. ఆయన దానికి విరుద్ధంగా సమాధానం ఇచ్చారు. 'నాకు ఓటు వేశారా అని నేను అడిగినప్పుడు, ఆయన దానికి అనుకూలంగా సమాధానం ఇచ్చారు, కానీ ఖుదా (దేవుడు)పై ప్రమాణం చేయమని అడిగినప్పుడు, వేయలేదని బదులిచ్చారు. ముస్లింలు అన్ని కేంద్ర పథకాల ప్రయోజనాలను పొందుతారు కానీ మాకు ఓటు వేయరు... అలాంటి వారిని 'నమక్ హరామ్' అంటారు. నాకు 'నమక్ హరామ్' ఓట్లు వద్దు అని నేను మౌల్వీ సహబ్‌తో చెప్పాను' అని ఆయన అన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తనను దుర్భాషలాడారా అని ముస్లిం మతాధికారిని అడిగా, దానికి ఆయన ప్రతికూలంగా సమాధానం ఇచ్చారని బిజెపి నాయకుడు అన్నారు. బిహార్ సమగ్రాభివృద్ధికి ఎన్‌డిఎ ప్రభుత్వం చాలా మౌలిక సదుపాయాలు కల్పించిందని సింగ్ అన్నారు. కాగా, గిరిరాజ్‌సింగ్ వ్యాఖ్యలపై ఆర్‌జెడి రాష్ట్ర శాఖ ప్రతినిధి మృత్యుంజయ్ తివారీ పిటిఐతో మాట్లాడుతూ బిజెపి నాయకులు హిందూ–ముస్లిం తప్ప మరేమీ చెప్పలేరనేది అందరికీ తెలిసిన వాస్తవమేనన్నారు. పెరుగుతున్న నిరుద్యోగం, ధరల పెరుగుదల, మెరుగైన విద్య, వైద్య సౌకర్యాల గురించి వారు మాట్లాడరని, వారితో అభివృద్ధి గురించి మాట్లాడినప్పుడల్లా, వారు హిందూ–ముస్లిం సమస్యలపై చర్చలు ప్రారంభిస్తారని, ప్రధాన సమస్యల నుండి ప్రజల దృష్టిని మళ్లించడానికే ఎప్పుడూ ప్రయత్నిస్తుంటారని ఆరోపించారు.

## మహారాష్ట్రలో 96 లక్షల నకిలీ ఓటర్లు

### ఓటర్ల జాబితాను సరిదిద్దకుండా 'స్థానిక' సంస్థల ఎన్నికలను ఎలా నిర్వహిస్తారు : రాజ్ థాక్రే

**ముంబయి :** మహారాష్ట్ర ఓటర్ల జాబితాలో 96 లక్షల నకిలీ ఓటర్లు చేరారని ఎంఎన్‌ఎస్ చీఫ్ రాజ్ థాకరే ఆరోపించారు. ఓటర్ల జాబితాను శుభ్రపరచకుండా స్థానిక సంస్థల ఎన్నికలను ఎలా నిర్వహిస్తారని ఎన్నికల సంఘాన్ని ప్రశ్నించారు. శనివారం రాజ్ థాక్రే మహారాష్ట్ర నవనిర్మాణ్ సేన (ఎంఎన్‌ఎస్) బూత్‌స్థాయి ఏజెంట్లను ఉద్దేశించి మాట్లాడుతూ ఓటర్ల జాబితాలో రిగ్గింగ్ ద్వారా ఎన్నికలు జరిగితే, అది ఓటర్లకు జరిగే అతిపెద్ద అవమానమన్నారు. నకిలీ ఓటర్లను కనుగొనడానికి ఓటర్ల జాబితాను ధృవీకరించాలని ఆయన తన పార్టీ కార్యకర్తలను కోరారు. శివసేన (యుబిటి), కాంగ్రెస్, ఎన్‌సిపి (ఎస్‌పి), ఎంఎన్‌ఎస్ సహా వివిధ ప్రతిపక్ష పార్టీలు ఇటీవల రాష్ట్ర ఎన్నికల కమిషనర్, ప్రధాన ఎన్నికల అధికారిని కలిసి, వివిధ చిరునామాలు, అసెంబ్లీ విభాగాలలో ఓటర్ల జాబితాలో నకిలీ పేర్లు ఉన్నాయని పేర్కొన్నారు. జనవరి 31, 2026 నాటికి పూర్తి కానున్న గ్రామీణ, పట్టణ సంస్థ ఎన్నికలకు ముందు ఓటర్ల జాబితాలో 'సవరణ', 'అసాధారణతలను' తొలగించాలని ప్రతిపక్షాలు పిలుపునిచ్చాయి. ఏ రాజకీయ పార్టీ కూడా ఓటర్ల జాబితాను తారుమారు చేయలేదని, ఓటర్ల జాబితాలలో దిద్దుబాట్లు, నవీకరణలను సురక్షితంగా నిర్వహిస్తున్నామని మహారాష్ట్ర రాష్ట్ర ఎన్నికల సంఘం పేర్కొన్న విషయం విదితమే. 'ప్రాంతీయ పార్టీలను అంతం చేయడానికి ప్రయత్నం జరుగుతోంది. రాబోయే ఎన్నికల కోసం మహారాష్ట్రలో ఓటర్ల జాబితాలో 96 లక్షల నకిలీ ఓటర్లు నమోదు అయినట్లు నాకు తెలిసింది. రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల సమయంలో కూడా ఇలాగే చేశారు' అని థాక్రే పేర్కొన్నారు. ముంబయిలో 8 నుండి 10 లక్షల నకిలీ ఓటర్లు, థానే, పుణె, నాసిక్‌లలో 8 నుండి 8.5 లక్షల నకిలీ ఓటర్లు చేర్చబడ్డారని ఆయన పేర్కొన్నారు. 'వారు ప్రతి గ్రామం, నగరంలో ఇలాగే చేశారు. దేశంలో



ఇలాగే ఎన్నికలు జరుగుతాయా? ఇలాగే ఎన్నికలు జరిగితే, అది మహారాష్ట్ర, దేశంలోని ఓటర్లను అవమానించడమే' అని ఆయన అన్నారు. ప్రతిపక్షాలు ఎన్నికల కమిషన్‌ను తిట్టినప్పుడు అధికార పార్టీలు కలత చెందుతాయని, అది వారిని బాధపెడుతుందని థాక్రే ఎద్దేవా చేశారు. ఎన్నికల కమిషన్ ఓటర్ల జాబితాను శుభ్రపరిచే ముందు స్థానిక సంస్థల ఎన్నికలను ఎలా నిర్వహిస్తుందో చూపించాలని, ఎన్నికలు శాంతియుతంగా జరగాలంటే, ముందుగా ఓటర్ల జాబితాను శుభ్రం చేయాలని ఆయన హెచ్చరించారు. నకిలీ ఓటర్లను చేర్చడం ద్వారా ఎన్నికల్లో పోటీ చేయాలనుకుంటోందని నేరుగా బిజెపి పేరు ప్రస్తావించకుండా ఆరోపించారు. ఓటేసినా వేయకపోయినా మ్యాచ్ ఫిక్సింగ్ జరుగుతోందని, ఇది ఎటువంటి ప్రజాస్వామ్యమని ఆయన ప్రశ్నించారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఎంఎన్‌ఎస్‌కు దారుణ ఫలితాలు రావడంపై స్పందించిన ఆయన, ఓటింగ్ ప్రక్రియే రాజీపడితే తమకు ఎమ్మెల్యేలు, ఎంపిలు ఎలా ఉంటారన్నారు. ఆ ఎన్నికల్లో అధికార పార్టీ ఎలా గెలిచిందో అందరికీ తెలుసని చెప్పారు. ముంబయి విమానాశ్రయం కార్యకలాపాలను త్వరలో నవీ ముంబయి విమానాశ్రయానికి మారుస్తారని ఆయన పేర్కొన్నారు. కొన్ని రోజుల్లో, సరుకును కూడా వాధవన్ పోర్టుకు (పొరుగున ఉన్న పాల్ఘర్ జిల్లాలో రానుంది) తరలిస్తారని, నవీ ముంబయి విమానాశ్రయం చుట్టూ ఉన్న భూమిని, ఓడరేవును అదానీ గ్రూపుకు ఇస్తారని రాజ్ థాక్రే ఆరోపించారు. మరాఠీ ప్రజల సమాధిపై నిర్మించిన అభివృద్ధిని తాను సహించనన్నారు.

## బిహార్ బరిలో ఎంఐఎం

### 25 మంది అభ్యర్థులతో జాబితా విడుదల

**పాట్నా :** బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో అసదుద్దీన్ ఒవైసీ నేతృత్వంలోని ఎంఐఎం పార్టీ ఆదివారం 25 మంది అభ్యర్థులను ప్రకటించింది. వీరిలో ఇద్దరు ముస్లింలు కానివారు ఉన్నారు. అయితే 100 సీట్లలో పోటీ చేస్తామని ప్రతిజ్ఞ చేసిన విషయం తెలిసిందే. ఎంఐఎం రాష్ట్ర అధ్యక్షుడు, పార్టీ ఏకైక ఎమ్మెల్యే అయిన అఖ్తరుల్ ఇమాన్‌కు మరోసారి అవకాశం కల్పించింది. బీహార్ ఎన్నికలకు తమ పార్టీ అభ్యర్థుల జాబితాను ప్రకటించడానికి సంతోషంగా ఉన్నామని, పార్టీ జాతీయ నాయకత్వంతో సంప్రదించి ఎంఐఎం బిహార్ యూనిట్ అభ్యర్థులను ఖరారు చేసిందని పార్టీ ఆదివారం ఎక్స్‌లో పేర్కొంది. బిహార్‌లోని అత్యంత బలహీనమైన, అత్యంత నిర్లక్ష్యం చేయబడిన వారికి న్యాయం చేసే గొంతుగా తాము ఉంటాని వెల్లడించింది. ఇమాన్‌ను అమౌర్ నుండి తిరిగి ఎంపిక చేసింది. కాగా, ఎంఐఎం పోటీ చేసే సీట్లలో ఎక్కువ భాగం ఊహించిన విధంగా రాష్ట్రంలో వరదలకు గురయ్యే ఈశాన్య ప్రాంతమైన సీమాంచల్ ప్రాంతంలోనే ఉంటాయి. ఇక్కడ ముస్లిం జనాభా అధిక శాతం ఉంది. అంతేకాకుండా, గయ దక్షిణ మధ్య జిల్లాలోని రిజర్వ్ సీటు అయిన సికంద్రా నుండి మనోజ్ కుమార్ దాస్‌ను పార్టీ నిలబెట్టింది. కేంద్ర మంత్రి జితన్ రామ్ మాంఝీ హిందూస్థానీ అవామ్ మోర్చా (హెచ్‌ఎఎం)కు చెందిన సిట్టింగ్ ఎమ్మెల్యే ప్రఫుల్ కుమార్ మాంఝీ ఈ స్థానం నుండి వరుసగా రెండవసారి గెలవాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. నేపాల్ సరిహద్దులో ఉన్న తూర్పు చంపారన్ నియోజకవర్గంలో, పక్కనే ఉన్న మధుబన్ నుండి హ్యాట్రిక్ సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్న మాజీ మంత్రి, బిజెపి ఎమ్మెల్యే రాణా రంధీర్ సింగ్ సోదరుడు రాణా రంధీత్ సింగ్‌కు పార్టీ టికెట్ ఇచ్చింది. ఢాకా నుండి సిట్టింగ్ ఎమ్మెల్యే పవన్ కుమార్ జైస్వాల్‌ను బిజెపి బరిలోకి దింపింది. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఎంఐఎం 19 సీట్లలో పోటీ చేసి, వాటిలో ఐదు స్థానాలను గెలుచుకుంది, కానీ దాని నలుగురు ఎమ్మెల్యేలు తరువాత ఆర్‌జెడిలో చేరారు. అయితే ఈసారి ఎన్నికల్లో ఇండియా కూటమిలో భాగస్వామిగా ఉండి పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నామని పేర్కొంటూ ఆర్‌జెడి అధ్యక్షుడు లాలూ ప్రసాద్, ఆయన కుమారుడు, తేజస్వి యాదవ్‌లకు లేఖలు రాసింది. కానీ ఆ పార్టీ నుంచి ఎటువంటి స్పందన రాలేదు.

## విమర్శల స్వీకరణకు సిద్ధమే

### కొంతమంది అతి చేస్తున్నారు..: డికె శివకుమార్

**బెంగళూరు :** బెంగళూరు రహదారుల దుస్థితి, ట్రాఫిక్ సమస్యలపై కొంతకాలంగా కర్ణాటక సర్కారుపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. బయోకాన్ చైర్ పర్సన్ కిరణ్ మజుందార్ షా, ఇన్ఫోసిస్ మాజీ సిఎఫ్ఒ మోహన్‌దాస్ వంటి ప్రముఖులు ఈ సమస్యలను లేవనెత్తారు. ఈ వ్యవహారంపై డిప్యూటీ సిఎం డికె శివకుమార్ మరోసారి స్పందించారు. విమర్శలు స్వీకరించేందుకు తాను సిద్ధమేనని, కానీ.. కొంతమంది అతి చేస్తున్నారని వ్యాఖ్యానించారు. అటువంటి వాటికి తాను భయపడనని చెప్పారు. నగర జనాభా 1.40 కోట్లు. స్థానికంగా 1.23 కోట్ల వాహనాలు రిజిస్టర్ అయ్యాయి. రోజుకు కొత్తగా మూడు వేల వాహనాలు రిజిస్టర్ అవుతున్నాయని రవాణాశాఖ మంత్రి చెబుతున్నారు. ఉపాధి, విద్య, ఇతర పనుల కోసం 70 లక్షల మంది బెంగళూరుకు వస్తుంటారు. నగర జనాభా పెరుగుతోంది. ఆయా సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ప్రజలు కాంగ్రెస్ సర్కారుకు ఒక అవకాశం ఇచ్చారు. మేం సేవ చేయాలనుకుంటున్నాం అని ఓ కార్యక్రమంలో శివకుమార్ తెలిపారు. ఇక్కడ వ్యాపారాలు ప్రారంభించిన కొంతమంది నేడు ఉన్నత స్థాయికి ఎదిగారు. అయితే.. వారు తమ మూలాలను మర్చిపో



యారు. ట్వీట్‌ల ద్వారా విమర్శలు చేస్తున్నారు. నేను విమర్శలను స్వాగతిస్తున్నాను. ఈ విషయంలో ఎటువంటి సమస్య లేదు. ఎందుకంటే.. అవి ప్రజాస్వామ్య విలువలను పెంచుతాయి. కానీ.. ఈ ముసుగులో కొందరు అతి చేస్తున్నారు. ఇటువంటి విషయాలు నన్ను ఇబ్బంది పెట్టవు. ప్రజలు మాకు ఒక అవకాశం ఇచ్చారు. మేం వారికి సేవ చేయాలనుకుంటున్నాం అని డికె వ్యాఖ్యానించారు. రోడ్లపై గుంతల సమస్యను వాట్సప్ ద్వారా అధికారుల దృష్టికి తీసుకొచ్చేందుకు పౌరులకు అవకాశం కల్పించినట్లు డిప్యూటీ సిఎం గుర్తుచేశారు. దేశంలో ఎక్కడా ప్రజలకు ఇలాంటి అవకాశం లేదన్నారు. ఈ వ్యవహారంపై రాష్ట్ర హోంశాఖ మంత్రి జి.పరమేశ్వర సైతం స్పందించారు. సమస్యలపై బహిరంగ ప్రకటనలు, మీడియా ముందు మాట్లాడటం వంటివి చేయకుండా.. సిఎం, లేదా బెంగళూరు ఇన్‌ఛార్జి మంత్రి దృష్టికి తీసుకురావాలని సూచించారు. సంబంధిత ప్రకటనలు నగరంపై ఎలాంటి ప్రభావం చూపుతాయో ఆలోచించాలన్నారు.

## ఆర్థిక నిఘా ప్యానెల్‌ను పునరుద్ధరించిన ఇసి

**న్యూఢిల్లీ :** బిహార్ ఎన్నికలకు ముందు ఓటర్లను ప్రభావితం చేయడానికి డబ్బు, మద్యం, మాదక ద్రవ్యాల వాడకాన్ని అరికట్టడానికి ఎన్నికల కమిషన్ ఆరు సంవత్సరాల విరామం తర్వాత ఆర్థిక నిఘా ప్యానెల్‌ను తిరిగి పునరుద్ధరించింది. ఎన్నికలు జరగనున్న బిహార్‌లో ఓటర్లను ప్రలోభాలను నిరోధించడానికి, కేంద్ర పోలీసుదళాల వ్యూహాన్ని మెరుగుపరచడానికి 2019 తర్వాత మొదటిసారిగా ఎన్నికల నిఘాపై బహుళవిభాగ కమిటీ (ఎండిసిఇఐ) శుక్రవారం సమావేశమైంది. ఈ కమిటీ 2014లో లోక్‌సభ ఎన్నికలు జరగడానికి ముందు ఏర్పడింది. 2014–2019 మధ్య ఎన్నికలకు ముందు కమిటీ సమావేశమైంది. కానీ ఆ తర్వాత అధికారికంగా బేటీ కాలేదని అధికారులు తెలిపారు. ధనబలాన్ని తనిఖీ చేయడానికి. వ్యూహరచన చేయడానికి ఏజెన్సీ, భద్రతా దళాల అధిపతులు సమావేశమవుతున్నారని చెప్పారు. శుక్రవారం జరిగిన సమావేశంలో ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్‌కుమార్, ఎన్నికల కమిషనర్లు ఎస్ఎస్. సంధు, వివేక్‌జోషి పాల్గొన్నారు. ఈ కమిటీలో 17 విభాగాలు ఉన్నాయి. సెంట్రల్‌బోర్డ్ ఆఫ్ డైరెక్ట్ టాక్సెస్, సెంట్రల్‌బోర్డ్ ఆఫ్ ఇన్డైరెక్ట్ టాక్సెస్ అండ్ కస్టమ్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్, రెవెన్యూ ఇంటెలిజెన్స్ విభాగం, సెంట్రల్ ఎకనామిక్ ఇంటెలిజెన్స్ బ్యూరో, ఫైనాన్షియల్ ఇంటెలిజెన్స్




యూనిట్ ఇండియా, రిజర్వ్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్, నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో, రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్, సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీఫోర్స్, బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్, సెంట్రల్ రిజర్వ్ పోలీస్‌ఫోర్స్, సశస్త్ర సీమా బల్, బ్యూరో ఆఫ్ సివిల్ ఏవియేషన్ సెక్యూరిటీ, ఎయిర్‌పోర్టర్స్ అథారిటీ ఆఫ్ ఇండియా, పోస్ట్‌డిపార్ట్‌మెంట్ ఉన్నాయి. ఎన్నికల్లో ప్రలోభాల ప్రభావాలను ఎదుర్కోవడానికి సమగ్ర రోడ్‌మ్యాప్‌ను రూపొందించడానికి ఈసమావేశం జరిగింది. వివిధ ఏజెన్సీలు తమసన్నాహాలు, తీసుకున్న చర్యలు, ప్రలోభాల రహిత ఎన్నికలను నిర్ధారించడానికి తీసుకోవలసిన ప్రతిపాదిత చర్యల గురించి కమిషన్‌కు వివరించాయి. ఎన్నికలను దెబ్బతీయడానికి డబ్బు, ఇతర ప్రలోభాల వినియోగాన్ని అరికట్టడానికి విస్తృత శ్రేణి అంశాలపై చర్చించినట్లు ఇసి తెలిపింది. సమర్థవంతమైన చర్య కోసం చట్ట అమలు సంస్థల మధ్య ఆర్థిక నేరాలపై సహకారం, నిఘా భాగస్వామ్యం ఉండాలని కమిషన్ అధికారులు ఆదేశించారు.

## మనదేశ బ్యాంకులను విదేశీ సంస్థలకు ఇవ్వడం అపాయం

**న్యూఢిల్లీ:**భారతీయ బ్యాంకులను విదేశీ సంస్థలు సేకరించడానికి క్రమానుగత అనుమతులు ఇవ్వడం తెలివితక్కువ పని అని కాంగ్రెస్‌పార్టీ విమర్శించింది. ఇది గణనీయమైన ప్రమాదాన్ని, అపాయం తెచ్చిపెడతాయని కాంగ్రెస్‌పార్టీ హెచ్చరించింది. ఆ పార్టీ కమ్యూనికేషన్స్ విభాగం ప్రధాన కార్యదర్శి జైరామ్ రమేశ్ ఈ మేరకు ఎక్స్ వేదికగా ఆదివారం ఒక పోస్టింగ్ పెట్టారు. విదేశీ బ్యాంకులను జాతీయాకరణ చేయవద్దని 1969 జులైనెలలో నాటి ప్రధానమంత్రి ఇందిరాగాంధీని జనసంఘ్ (ఈనాటి బిజెపి) విమర్శించిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. మనదేశంలో ఉన్న ఆర్‌బిఎల్ బ్యాంకులో 60శాతం మెజారిటీ వాటాను అంటే దాదాపు రూ.26,853 కోట్లు సేకరణకు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లో రెండవ అతిపెద్ద ఎమిరేట్స్ ఎన్‌బిడి బ్యాంకు ఆసక్తి చూపించిన తర్వాత



జైరామ్ రమేశ్ పైవిధంగా స్పందించారు. ధనం విలువపరంగా చూస్తే ఇది చాలా పెద్ద ఒప్పందమని హెచ్చరించారు. ''నిజానికి ఒక భారతీయ ప్రభుత్వరంగ బ్యాంకును పూర్తిస్థాయిలో మొదటిసారి ప్రైవేటీకరణ చేసే ప్రక్రియ ఈ ఆర్థిక సంవత్సరంలోనే పూర్తవుతుందని అంచనావేస్తున్నారు, భారత ప్రభుత్వం స్థాపించిన ఐడిబిఐ బ్యాంకును ఈ విధంగా మొదటిసారి పూర్తిస్థాయిలో ప్రైవేటీకరణ చేస్తున్నారు'' అని విమర్శించారు.

## పంజాబ్‌లో 241 వ్యవసాయ వ్యర్థాల ఘటనలు నమోదు

**చండీగఢ్ :** పంజాబ్, హర్యానాలో అక్టోబర్, నవంబర్ మాసాలలో వరి పంట కోసిన తర్వాత పంట వ్యర్థాలను తగలబెట్టడం వల్ల ఢిల్లీలో వాయు కాలుష్యం పెరగడానికి కారణమని పలువురు చెబుతున్న విషయం విదితమే. అయినా వరి పంట వ్యర్థాలను రైతులు తగులబెడుతూనే ఉన్నారు. ఈ సీజన్‌లో ఇప్పటివరకు పంజాబ్‌లో 241 పంట వ్యర్థాలను తగలబెట్టిన ఘటనలు నమోదయ్యాయి. వీటిలో అత్యధికంగా టర్న్ టరణ్ జిల్లాలో 88 ఘటనలు చోటు చేసుకున్నాయని అధికారిక గణాంకాల ద్వారా వెల్లడయింది. రబీ పంట గోధుమ– వరి కోత తర్వాత చాలా తక్కువ సమయం ఉన్నందున కొంతమంది రైతులు పంట వ్యర్థాలను త్వరగా తొలగించడానికి తమ పొలాల్లో నిప్పంటించారు. పంజాబ్ కాలుష్య నియంత్రణ మండలి డేటా ప్రకారం సెప్టెంబర్ 15 నుండి అక్టోబర్ 18 వరకు పంజాబ్‌లో 241 పంట వ్యర్థాలను తగలబెట్టిన ఘటనలు నమోదయ్యాయి. అక్టోబర్ 11న 116 ఘటనలు రికార్డు కాగా, 18 నాటికి 125 పెరిగాయి. టర్న్ టరణ్ అత్యధికంగా 88, అమృత్‌సర్ 80, ఫిరోజ్‌పూర్ 16, పాటియాలాలో 11 ఘటనలు సంభవించాయని గణాంకాలు తెలియజేస్తున్నాయి. నవంబర్ 30 వరకు వ్యవసాయ వ్యర్థాల దగ్ధం నమోదు ప్రక్రియ కొనసాగుతుంది. ఇప్పటివరకు 113కేసుల్లో పర్యావరణ పరిహారంగా రూ.5.60 లక్షల జరిమానాలు విధించారు. అందులో రూ.4.15 లక్షలు వసూలు అయ్యాయి. టర్న్ టరణ్‌లో50, అమృత్‌సర్‌లో 37 మొత్తంగా



132 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారు. భారతీయ న్యాయ సంహిత సెక్షన్ 223 (ప్రభుత్వ సేవకుడు సక్రమంగా ప్రకటించిన ఆదేశాన్ని ఉల్లంఘించడం) కింద కేసులు పెట్టారు. రాష్ట్ర అధికారులు పంట అవశేషాలను తగలబెట్టిన రైతుల భూమి రికార్డులలో 87 రెడ్ ఎంట్రీలను గుర్తించారు. ఇది గరిష్టంగా టర్న్ టరణ్, అమృత్‌సర్‌లలో ఉన్నాయి. రైతులు తమ వ్యవసాయ భూమిని తాకట్టు పెట్టి రుణాలు పొందకుండా లేదా దానిని విక్రయించకుండా రెడ్ ఎంట్రీ నిషేధిస్తుంది. మొక్కల దహనం వల్ల కలిగే దుష్ప్రభావాలను, పంట అవశేషాల నిర్వహణ యంత్రాల ప్రయోజనాలను హైలైట్ చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం విస్తృత ప్రచారాన్ని ప్రారంభించినప్పటికీ వ్యవసాయ అగ్నిప్రమాదాలు జరుగుతున్నాయి. పంజాబ్‌లో 2024లో మొత్తం 10,909 వ్యవసాయ అగ్నిప్రమాదాలు నమోదయ్యాయి. 2023లో 36,663 నమోదయ్యాయి. 70 శాతం తగ్గుదల కనిపించింది. రాష్ట్రంలో 2022లో 49,922 వ్యవసాయ అగ్నిప్రమాదాలు, 2021లో 71,304, 2020లో 76,590, 2019లో 55,210, 2018లో 50,590 నమోదయ్యాయి. వీటిలో సంగ్రూర్, మాన్సా, బటిండా, అమృత్‌సర్‌లలో పెద్ద సంఖ్యలో ఉన్నాయి.

# క్రీడ



# తొలి వన్డే ఆసీస్‌దే

## 7 వికెట్ల తేడాతో గెలుపు

వర్షం అంతరాయం నడుమ సాగిన తొలి వన్డేలో ఆస్ట్రేలియా అలవోక విజయం సాధించింది. స్వదేశంలో బౌలర్లు రెచ్చిపోవడంతో.. టీమిండియాకు స్వల్ప స్కోర్‌కే కట్టడి చేసిన ఆసీస్.. వికెట్ల తేడాతో గెలుపొందింది. డక్‌వర్త్ లూయిస్ ప్రకారం నిర్దేశించిన 131 పరుగుల ఛేదనలో కెప్టెన్ మిచెల్ మార్ష్ (46 నాటౌట్).. వికెట్ కీపర్ జోష్ ఫిలిప్పే(37)లు రాణించారు. ఫిలిప్పే ఔటైనా మ్యాట్ రెన్‌షా(21 నాటౌట్) దూకుడుగా ఆడడంతో.. 21.1 ఓవర్లోనే లక్ష్యాన్ని చేరుకుంది. ఈ విజయంతో మూడువన్డేల సిరీస్‌లో 1–0తో ఆధిక్యంలోకి దూసుకెళ్లింది కంగారూ టీమ్.
భారీ అంచనాలతో ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లిన భారత జట్టుకు షాక్. తొలి వన్డేలో ఆల్‌రౌండ్ షోతో అదరగొట్టిన ఆసీస్ భారీ విజయం సాధించింది. డక్‌వర్త్ లూయిస్ ప్రకారం 26 ఓవర్లకు కుదించిన మ్యాచ్‌లో టీమిండియాను కట్టడి చేసిన కంగారూ జట్టు.. అనంతరం లక్ష్యాన్ని అలవోకగా ఊదిపడేసింది. కెప్టెన్ మిచెల్ మార్ష్ (46 నాటౌట్).. వికెట్ కీపర్ జోష్ ఫిలిప్పే(37)లు ధనాధన్ ఆడగా.. కుర్రాడు మ్యాట్ రెన్‌షా( 21 నాటౌట్) దంచేయగా 7 వికెట్ల తేడాతో భారత్‌ను ఓడించింది.
పెర్త్‌లోని ఆప్టస్ మైదానంలో జరుగుతున్న తొలి వన్డేలో భారత్ 136 రన్స్ చేయగా.. డక్‌వర్త్ లూయిస్ ప్రకారం ఆస్ట్రేలియా లక్ష్యాన్ని 26 ఓవర్లలో 131గా నిర్ణించారు. స్వల్ప ఛేదనలో బరిలోకి దిగిన ఆతిథ్య జట్టుకు ఆదిలోనే షాకిచ్చాడు అర్ష్‌దీప్ సింగ్. రెండో ఓవర్లోనే డేంజరస్ ఓపెనర్ ట్రావిస్ హెడ్‌ను (8) ఔట్ చేశాడు. ఆఫ్‌సైడ్‌లో బౌండరీకి యత్నించిన హెడ్ బౌండరీ వద్ద హర్షిత్ రానా చేతికి చిక్కాడు. దాంతో. 10 పరుగులకే ఆసీస్ తొలి వికెట్ పడింది. అనంతరం కెప్టెన్ మిచెల్ మార్ష్(46 నాటౌట్), మాథ్యూ షార్ట్(8) ఇన్నింగ్స్ నిర్మించి జట్టు స్కోర్ 40 దాటించారు. అయితే.. స్పిన్నర్‌ను రంగంలోకి దింపిన శుభ్‌మన్ గిల్ వ్యూహం ఫలించింది. కట్ షాట్ ఆడిన షార్ట్.. థర్డ్ మ్యాన్‌లో రోహిత్ చేతికి సులువైన క్యాచ్ ఇచ్చాడు. దాంతో.. 44 వద్ద కంగారూ టీమ్ రెండో వికెట్ కోల్పోయింది. వెంటనే మరో వికెట్ తీసి కంగారూలను ఒత్తిడిలో పడేయాలనుకున్న భారత కెప్టెన్ వ్యూహం పారలేదు. మార్ష్ జతగా.. ఫిలిప్పే బౌండరీలతో చెలరేగాడు. దాంతో.. ఆసీస్ స్కోర్‌బోర్డు పరుగులు తీసింది. మూడో వికెట్‌కు హాఫ్ సెంచరీ భాగస్వామ్యం నెలకొల్పిన ఈ ద్వయాన్ని సుందర్ విడదీశాడు. అప్పటికీ ఆస్ట్రేలియా పటిష్ట స్థితిలోనే ఉంది. ఆ తర్వాత వచ్చిన మ్యాట్ రెన్‌షా (0) సైతం దంచేయగా.. 21.1 ఓవర్లోనే ఆసీస్ విజయం సాధించింది.

**రాహుల్, అక్షర్ ఆదుకోగా..**

తొలి వన్డేలో భారత్ ఇన్నింగ్స్ తడబడుతూ మొదలైంది. ఆరంభంలోనే రోహిత్ శర్మ(8)ను ఔట్ చేసి ఆసీస్‌కు బ్రేకిచ్చాడు హేజిల్‌వుడ్ క్రీజులో కుదురుకునేలా కనిపించిన విరాట్ కోహ్లి(0)ని మిచెల్ స్టార్క్ డకౌట్‌గా వెనక్కి పంపాడు. ఆ తర్వాత.. కెప్టెన్ శుభ్‌మన్ గిల్(10) శ్రేయాస్ అయ్యార్(11)లు సైతం ఎక్కువ సేపు నిలవలేదు. 45కే నాలుగు వికెట్లు పడిన దశలో కేఎల్ రాహుల్(38), అక్షర్ పటేల్(31) ఆపద్బాదంవుల పాత్ర పోషించారు. కంగారూ పేస్ దళాన్ని దీటుగా ఎదుర్కొన్న అక్షర్‌ను కుహ్నేమాన్ ఔట్ చేయగా.. మరింత కష్టాల్లో పడింది టీమిండియా. అయితే.. వాషింగ్టన్ సుందర్(10), నితిశ్ కుమార్ (19 నాటౌట్)ల జతగా జట్టు స్కోర్ 120 దాటించాడు రాహుల్. టెయిలెండర్లు విఫలమవ్వడంతో 26 ఓవర్లలో భారత్ 9 వికెట్లు కోల్పోయి 131 రన్స్ కొట్టింది.




## సెమీస్‌కు ఇంగ్లాండ్

మహిళల వన్డే వరల్డ్ కప్‌లో భారత జట్టు పరాజయాల పరంపర కొనసాగుతోంది. సెమీస్ రేసులో ముందంజ వేయాలంటే గెలిచి తీరాల్సిన మ్యాచ్‌లో టీమిండియా పోరాడి ఓడింది. ఉత్కంఠ పోరులో స్మృతి మంధాన(88), కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ (70), దీప్తి శర్మ(650)లు అర్ధ శతకాలతో మెరిసినా జట్టును గట్టెక్కించలేకపోయారు. చివరి ఓవర్లలో అద్భుతంగా బౌలింగ్ చేసిన ఇంగ్లండ 4 పరుగుల తేడాతో గెలుపొందింది. వరుసగా నాలుగు విజయాలతో నాట్ సీవర్ బ్రంట్ సేన సెమీస్‌కు దూసుకెళ్లింది. సొంతగడ్డపై జరుగుతున్న ప్రపంచ కప్‌లో చెలరేగిపోవాల్సిన భారత జట్టు నిరాశపరుస్తోంది. దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియా చేతిలో చివరిదాకా పోరాడి ఓడిన టీమిండియా.. ఇంగ్లాండ్‌పైనా గెలుపుదిశగా సాగింది. స్మృతి మంధాన(88), కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్(20)లు సెంచరీ భాగస్వామ్యంతో విజయానికి దారులు వేయగా.. లోయర్ ఆర్డర్ వైఫల్యంతో మ్యాచ్ చేజారింది. డెత్ ఓవర్లలో గొప్పగా బౌలింగ్ చేసిన ఇంగ్లాండ్ నాలుగో విజయంతో సెమీస్ బెర్తు ఖాయం చేసుకుంది. చివరి సెమీస్ స్థానం కోసం న్యూజిలాండ్ భారత్, పాకిస్థాన్ మధ్య పోటీ నెలకొంది.

**లైఫ్ లభించినా..** భారీ ఛేదనలో భారత జట్టుకు ఆదిలోనే షాక్ తగిలింది. రెండో ఓవర్లోనే లైఫ్ లభించినా ఓపెనర్ ప్రతీకా రావల్(6) సద్వినియోగం చేసుకోలేకపోయింది. పేసర్ లారెన్ బెల్ ఓవర్లో బౌండరీ బాదిన తను.. చివరి బంతికి షాట్‌కు యత్నించగా వికెట్ కీపర్ అమీ జోన్స్ చక్కని క్యాంచ్ అందుకుంది. దాంతో.. 13 పరుగుల వద్ద టీమిండియా మొదటి వికెట్ కోల్పోయింది. ఆ తర్వాత వచ్చిన హర్లీన్ డియోల్ (24) లారెన్ బెల్ వేసిన 7వ ఓవర్లో రెండు బౌండరీలు బాది ఊపు తెచ్చింది. అనంతరం ఇంగ్లండ కెప్టెన్ నాట్ సీవర్ బ్రంట్ బౌలింగ్‌లోనూ బౌండరీ బాదింది. పవర్ ప్లే చివరి ఓవర్లో రెండో ఫోర్లతో జోరు చూపించిన తను.. చివరి బంతికి ఎల్బీగా ఔటయ్యింది. క్రీజులోకి వచ్చిన కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ (70), స్మృతి మంధాన(68 నాటౌట్)తో కలిసి సాధికారిక ఇన్నింగ్స్ ఆడింది. ఇంగ్లాండ్ లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్లు ఎకిల్‌స్టోన్, చార్లీ డీన్‌లను దీటుగా ఎదుర్కొన్న ఈ ద్వయం అర్ధ శతకాలతో జట్టు స్కోర్ 150 దాటించింది. హాఫ్ సెంచరీ తర్వాత జోరు పెంచిన కౌర్.. బ్రంట్ ఓవర్లో వెనుదిరగడంతో 167 వద్ద మూడో వికెట్ పడింది. క్రాంప్స్‌తో ఇబ్బంది పడిన మంధాన దీప్తి శర్మ(50)తో మరో విలువైన రన్స్ జోడించింది. కానీ, రన్‌రేటు పెరిగిపోతుండగా.. భారీ షాట్లు ఆడే క్రమంలో బ్రంట్ ఓవర్లో మంధాన, రిచా ఘోష్ వికెట్ ఇచ్చేశారు. దీప్తి కూడా పేలవ షాట్‌తో వికెట్ ఇచ్చేయగా.. 12 బంతుల్లో 23 పరుగులు అవసరమయ్యాయి. 49వ ఓవర్లో 9, చివరి ఓవర్లోనూ.. 9 రన్స్ మాత్రమే రావడంతో టీమిండియా నాలుగు పరుగుల తేడాతో ఓడిపోయింది.

# ఫోకస్

# ఆరోగ్యం



## జాగ్రత్తలతో ఎముకల బలహీనతకు చెక్!

(నేడు ప్రపంచ ఆస్టియోఫోరెసిస్ దినం)

'ఆస్టియోఫోరెసిస్' అనబడే వ్యాధిని బోలు ఎముకల వ్యాధిగా వ్యవహరిస్తారు. సాధారణంగా ముసలితనంలో ఎముకలు మెత్తబడడం, పెలుసుగా మారడాన్ని ఆస్టియోఫోరెసిస్ వ్యాధిగా అర్థం చేసుకోవాలి. ప్రపంచ జనాభాలో 50 ఏళ్ళకు పైబడిన ప్రతి ముగ్గురు మహిళల్లో ఒక్కరు (అనగా 33.33 శాతం), ప్రతి ఐదుగురు పురుషుల్లో ఒక్కరు (అనగా 20 శాతం) ఆస్టియోఫోరెసిస్ అనబడే ఎముకల బలహీనత వ్యాధితో బాధ పడడం జరుగుతున్నది. ఆస్టియోఫోరెసిస్ వ్యాధి బారిన పడిన వ్యక్తులకు అతి చిన్న దెబ్బ తగిలినా ఎముకలు విరిగిపోయే దుస్థితి వస్తుంది. ఇలాంటి వయోవృద్ధుల ఎముకలు విరిగితే ప్రాణ భయం, తీవ్ర నొప్పి, ఇతరులపై ఆధారపడే జీవితం, అంగవైకల్యాలతో పాటు దీర్ఘకాల వైద్యం అవసరం అవుతాయి.

**ఎముకల ఆరోగ్య ప్రధాన సూత్రాలు:**

ప్రతి దినం క్రమం తప్పకుండా ఎముకల పటిష్టతకు సంబంధించిన వ్యాయామాలు చేయడం మరిచిపోవద్దు. బరువులు ఎత్తడం, కండరాల పటిష్టతకు సంబంధించిన వ్యాయామాలు నిపుణుల సూచనల మేరకు చేయాలి. ఎముకల పటిష్టతకు ఉపకరించే కాల్షియం, విటమిన్ డి, ప్రోటీన్లు అధికంగా ఉన్న ఆహారం తీసుకోవాలి. ప్రతి రోజు ఉదయం సూర్యరశ్మి ఉన్న ప్రదేశంలో ఉండడంతో విటమిన్‌డి మెండుగా దొరుకుతుంది. శరీర బరువును అదుపు చేయడం, పొగ త్రాగడాన్ని నిరోధించడం, ఆల్కహాల్ అతి సేవనాన్ని తగ్గించడం, చెడు అలవాట్లకు దూరంగా ఉండడం చేయాలి. బోలు ఎముకల వ్యాధితో బాధపడుతున్న కుటుంబ సభ్యుల చరిత్ర, ఇతర వ్యాధులకు సంబంధించిన మందులు వాడడంతో కూడా కొన్ని సమయాల్లో ఆస్టియోఫోరెసిస్ రావచ్చని తెలుసుకోవాలి. ఆస్టియోఫోరెసిస్‌ను అదుపు చేయడం, వైద్యం అందించడం, జీవనశైలిలో మార్పులు చేసుకోవడం, తరుచుగా పరీక్షలు చేసుకోవడం లాంటి చర్యలు సత్వరమే తీసుకోవాలి. ఆస్టియోఫోరెసిస్‌ను అదుపు చేయడానికి ఆహార నియమాలు పాటించడం, స్థూలకాయం రాకుండా చూసుకోవడం, వ్యాధిగ్రస్థులు తగు చికిత్సలు చేయించడం ఉత్తమ మార్గాలని గమనించాలి.
మిలియన్ల వయోవృద్ధులు బాధ పడుతున్న ఆస్టియోఫోరెసిస్ వ్యాధి తగు జాగ్రత్తలతో నివారించదగినదని నమ్మాలి. ఈ వ్యాధి బారిన పడిన కుటుంబ పెద్దలు దీర్ఘకాలిక చికిత్సలు తీసుకోవలసి రావడంతో కుటుంబం ఆర్థిక సామాజికంగా చిద్రమై పోతుందని గుర్తుంచుకోవాలి.
1990తో పోల్చితే 2050 నాటికి ఎముకల బలహీనతలతో జరిగే ఫ్రాక్చర్లు పురుషుల్లో 310 శాతం, స్త్రీల్లో 240 శాతం పెరుగవచ్చని అంచనా. పట్టణీకరణ పెరగడం, వృద్ధుల జనాభా పెరగడంతో ఆస్టియోఫోరెసిస్ తీవ్రత అధికం అవుతుంది. ఆస్టియోఫోరెసిస్ వ్యాధిగ్రస్థుల్లో 60 శాతం వరకు సహాయకులు అవసరం కావడం, 20 శాతం దీర్ఘకాలిక వైద్యం తీసుకోవలసిరావడం జరుగుతుంది. ఆస్టియోఫోరెసిస్ వ్యాధి పట్ల లోతైన అవగాహన కలిగి ఎముకల పటిష్టతకు గట్టి పునాదులు వేసి, ఎముకలు విరిగి పోకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు. ఎముకల పటుత్వంతో కూడిన ఆరోగ్యమే కుటుంబ సౌభాగ్యమని భావించి నవ్య జీవనశైలితో నవ్వులను పంచుతూ, నాణ్యమైన జీవితాన్ని కడదాకా ఆశ్వాదిద్దాం.

### పిల్లల్లో ఎముకలు, కీళ్ల రుగ్మతల కట్టడికి జీవనశైలి మార్పులు



నేటి డిజిటల్ యుగంలో పిల్లలు, కౌమార యువతలో అతి సాధారణంగా మస్కులోస్కెలిటల్ అనారోగ్య సమస్యలు వేధిస్తున్నాయి. రుమటాయిడ్ ఆర్థరైటిస్, ఎముకలు విరగడం, టెండినిటిస్, తుంటి అభివృద్ధి క్షీణత, మస్కులార్ డిస్ట్రోఫీ, ఆస్టియోపారోసిస్ లాంటి రుగ్మతలు పిల్లల్లో కూడా కనిపించడం ఒక ప్రమాదకర హెచ్చరికగా తీసుకోవాలి. స్థూలకాయ సమస్యలు ఉన్న పిల్లల్లో ఈ రుగ్మతలు మరింత పెరగడం గమనించారు. ప్రతి వెయ్యిమంది పిల్లల్లో ఒక్కరికి ఎముకలు, కీళ్ల సమస్యలు ఉండటం గమనించారు. మస్తిలోస్కెలిటల్ సమస్యలతో బాధపడుతున్న పిల్లలకు జీవితకాల శాపంగా ఈ రుగ్మతలు మారుతున్నాయి. సరైన సమయంలో చికిత్స అందించని పక్షంలో జీవితాంతం వాటితో బలవంతపు సంసారం చేయాల్సి వస్తుంది. శిశువులు, పిల్లలు, టీనేజ్ యువత బోన్, జాయింట్ ఇన్ఫెక్షన్ సమస్యలను ఎదుర్కొంటున్నారు. ఈ రుగ్మతలు ఉన్న వారిలో 52 శాతం ఆర్థరైటిస్, 44 శాతం ఆస్టిసోమైలిటిస్, 16 శాతం సూక్ష్మ జీవులతో సంక్రమించే సమస్యలు, 13 శాతం ఇతర అనారోగ్య సమస్యలు ఉన్నట్లు తేలింది. జువెనైల్ ఇడియోపథిక్ ఆర్థరైటిస్ సమస్య పిల్లలను అధికంగా వేధిస్తోంది. ఈ సమస్యతో ఎముకలు, కీళ్ల అభివృద్ధి కుంటుపడుతున్నది. దీని వల్ల వాపులు, కంటి సమస్యలు కూడా రావడం జరగవచ్చు. ఇలాంటి ప్రమాదకర అనారోగ్య సమస్యల పట్ల ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రతి ఏట 19 అక్టోబర్ రోజు ప్రపంచ పిల్లల ఎముకలు, కీళ్ల దినం (వరల్ పెడియాట్రిక్ బోన్ అండ్ జాయింట్ డే) పాటించడం 2012 నుంచి ఆనవాయితీగా మారింది. పిల్లల్లో ఎముకలు, కీళ్ల సంబంధిత రుగ్మతలను నివారించడానికి లేదా తగ్గించడానికి సరైన పోషకాహారం, ప్రతి రోజు శారీరక వ్యాయామం, కూల్‌డ్రింక్స్ మానేయడం, ప్రోటీన్ ఆధారిత ఆహారాన్ని తీసుకోవడం, విటమిన్ డి, కెలను అదనంగా ఇవ్వడం, శరీర బరువును నియంత్రించడం లాంటి సరైన జీవనశైలి చర్యలను తీసుకోవాలి.

ఈ శీర్షికన ఇచ్చిన సమాచారం కేవలం పాఠకుల అవగాహన కోసం మాత్రమే. ఆరోగ్య సమస్యలకు వైద్యులను సంప్రదించడం తప్పనిసరి

# రీల్



## కే-ర్యాంప్ సినిమాపై కక్ష కట్టారు

గ్రాస్లో రాజేష్ దండం

కిరణ్ అబ్బవరం హీరోగా నటించిన 'కేర్యాంప్' మూవీ విజయవంతమైన నేపథ్యంలో చిత్ర యూనిట్ హైదరాబాద్‌లో సక్సెస్ మీట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హీరో కిరణ్ అబ్బవరం మాట్లాడుతూ.. మేము ఊహించినదానికంటే ఎక్కువ రెస్పాన్స్ వచ్చింది. షో బై షో కలెక్షన్స్ పెరుగుతున్నాయి. కాంపిటేషన్‌లో ఇంతమంచి కలెక్షన్స్ రావడం మామూలు విషయం కాదు. పండక్కి మంచి ఎంటర్ టైన్ మెంట్ ఇవ్వాలి, చిన్న మెసేజ్ ఇవ్వాలి, ఒక వైబ్ మూవీలో ఉండాలని చేసిన ప్రయత్నమిది. నిర్మాత రాజేశ్ దండ మాట్లాడుతూ మా 'కేర్యాంప్' సినిమాను కేవలం నవ్వించడం కోసమే తీశామని మేము చెబుతూ వస్తున్నాం. ఇలాంటి సినిమాలో లాజిక్స్ వెతకకూడదు. మీడియా వాళ్లు మా సినిమాకు రేటింగ్స్ తక్కువగా ఇచ్చారు. అయితే నేనేం బాధపడటం లేదు. అది వాళ్ల వ్యక్తిగత అభిప్రాయం. కానీ కొందరు కావాలనే మా మూవీపై పక్షపాతం చూపిస్తున్నారు. ట్విట్టర్ రివ్యూస్‌లో ఫుల్ రివ్యూ కు మధ్యలో గంటలు గంటలు గ్యాప్ ఇస్తారు. రేటింగ్ సాయంత్రం వరకు ఇస్తారు. కానీ మా సినిమాకు మాత్రం ఏం అన్నా పడతారు, చిన్న ప్రొడ్యూసర్ కదా అనుకున్నట్లు ఉన్నారు. కానీ ఈ దీపావళికి రిలీజైన మూవీస్ లో ఏ సినిమా కలెక్షన్స్ ఎలా ఉన్నాయో చూసి నిజాలు తెలుసుకోవాలి. హైదరాబాద్‌లో చాలా థియేటర్స్ లో షోస్ ఫుల్ అవుతున్నాయి. అలాగే వైజాగ్, ఈస్ట్‌లో మంచి కలెక్షన్స్ ఉన్నాయి. షోకు, షోకు కలెక్షన్స్ పెరుగుతున్నాయి. ఆ కలెక్షన్స్ అన్నీ నేనే చెప్పుకుంటే డప్పు కొట్టినట్లు ఉంటుంది.
డైరెక్టర్ జైన్స్ నాని మాట్లాడుతూ ఇందాక మా ప్రొడ్యూసర్ అన్నట్లు రివ్యూస్‌లో వచ్చిన విశ్లేషణ చూసి నేనూ బాధపడ్డాను. ఒక కొత్త దర్శకుడిగా నిరాశచెందా. శ్రీరాములు థియేటర్‌లో సినిమా చూస్తుంటే ప్రేక్షకులు ఫస్టాఫ్ ను బాగా ఎంజాయ్ చేశారు. సెకండాఫ్ లో సెంటిమెంట్ కు కనెక్ట్ అవుతున్నారు. ఫోన్స్ పక్కనపెట్టి సినిమా చూస్తున్నారు. ప్రేక్షకుల దగ్గర నుంచి మా సినిమాకు వస్తున్న రెస్పాన్స్‌కు రివ్యూస్‌కు సంబంధం లేదు. మీడియా మిత్రులు కూడా చాలా మంది సినిమా చూస్తూ నవ్వుకున్నామని చెప్పారు. కిరణ్ సినిమాను భుజాల మీద వేసుకుని మోశారు అని అన్నారు.
హీరోయిన్ యుక్తి తరేజా మాట్లాడుతూ మా మూవీపై ప్రేక్షకులు చూపిస్తున్న ఆదరణకు థ్యాంక్స్. నేను థియేటర్ కు వెళ్లి సినిమా చూశాను. మూవీ చూస్తున్న ఆడియెన్స్ ను చాలా మంచి రెస్పాన్స్ వస్తోంది. సోషల్ మీడియా ద్వారా నాకు కంగ్రాట్స్ చెబుతూ మెసేజ్ లు పంపుతున్నారు. ఇంతమంచి సక్సెస్ ఇచ్చి సపోర్ట్ చేస్తున్న అందరికీ థ్యాంక్స్. అన్నారు. నటుడు వీకే నరేష్ కూడా మాట్లాడారు.

## అది ఆత్మీయులున్న షూటింగ్ సెట్

'మన శంకర వర ప్రసాదు గారు' సెట్‌లో చిరంజీవిని కలిసిన వి.యన్.ఆదిత్య మీసాల పిల్ల పాట సూపర్ హిట్టు అవ్వడమే కాదు, ఆ పిల్ల, నయనతార కూడా ఆ రోజు షూటింగులో ఉండడం, మా సినిమా 'బాస్' షూటింగు విశేషాలు తలుచుకుని నవ్వుకోవడం, మా రాబోయే సినిమా 'ఫణి' కథానాయిక కేథరిన్ కూడా సెట్లో ఉండడంతో ఒకటే నవ్వులు, మిత్రులు, దర్శకులు అనిల్ రావిపూడి, నిర్మాత సాహు గారపాటి గార్ల అభిమానం, హాస్పిటాలిటీ బ్రహ్మాండం.. సినిమాటోగ్రాఫర్ సమీర్ రెడ్డి గారు, ఆపరేటివ్ కెమెరామన్ బాబు, కోడైరెక్టర్ శ్రీను గారితో సహా ఎక్కువమంది ఆత్మీయులున్న అరుదైన షూటింగ్ సెట్ అది.. సినిమా సంక్రాంతి విన్నరే ఖాయంగా.. ఆల్ దబెస్ట్ 'మన శంకర వర ప్రసాదు' గారికి అని ఆదిత్య తెలిపారు.






## డిసెంబర్ 25న 'శంబాల' విడుదల

యంగ్ అండ్ వెర్సటైల్ హీరో ఆది సాయి కుమార్ నటించిన సూపర్ నేచురల్ థ్రిల్లర్ 'శంబాల: ఎ మిస్టికల్ వరల్డ్. ఈ సినిమాకు సంబంధించి ఓ స్పెషల్ పోస్టర్‌తో సినిమా విడుదల తేదీని కూడా ప్రకటించారు. ఈ మూవీ డిసెంబర్ 25న క్రిస్మస్ సందర్భంగా తెరపైకి రానుంది. క్రిస్మస్ సెలవుల్లో బాక్సాఫీస్ రేసులో ప్రధాన పోటీదారులలో ఒకటిగా 'శంబాల' నిలుస్తోంది. పోస్టర్‌లో కనిపించిన ఓ కుక్క, వెనకాల పొగతో ఏర్పడిన ఓ ఆకారం ఇవన్నీ చూస్తుంటే మూవీపై మరింత క్యూరియాసిటీ పెరిగేలా ఉంది.షైనింగ్ పిక్చర్స్ బ్యానర్‌పై యుగంధర్ ముని దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రంలో అర్చన అయ్యర్, స్వాసిక, రవివర్మ, మధునందన్, శివ కార్తీక్ తదితరులు ముఖ్య పాత్రలను పోషించారు. దీని కథాంశం, కంటెంట్ పాన్‌ఇండియన్ స్థాయికి తగ్గట్టుగానే ఉంటాయని, అందుకే క్రిస్మస్ సీజన్‌లో డిసెంబర్ 25న మూవీని విడుదల చేసేందుకు సిద్ధమవుతున్నామని నిర్మాత యుగంధర్ ముని తెలిపారు.

## అట్లీ-రణ్వీర్ సింగ్ కాంబినేషన్ చిత్రం

రికార్డు బ్రేకర్ సినిమాలైన్ జవాన్, బిగిల్, మెర్సల్‌తో ప్రసిద్ధి చెందిన బ్లాక్‌బస్టర్ దర్శకుడు అట్లీ, చింగ్స్ దేశి చైనీస్ యొక్క ధమాకేదార్ చిత్రం 'ఏజెంట్ చింగ్ దాడి'తో పేలుడు ప్రకటనలలో తన మొదటి డెబ్యూని చేస్తున్నాడు. చింగ్స్ మాస్కాట్, సెన్సేషనల్ రాణ్వీర్ సింగ్‌తో ఇప్పుడు సూపర్‌స్టార్లు శ్రీలీల, బాబీ డియోలు చేరారు. ఈ భారీ చిత్రం అట్లీ శైలిలో, ఎన్నడూ చూడని విజువల్ ఎఫెక్ట్స్, థ్రిల్లింగ్ యాక్షన్‌తో వస్తోంది. అద్భుతమైన క్రూ ఏకం అయి స్పెక్టాకిల్‌ను సృష్టించారు. దర్శకుడు అట్లీ మాట్లాడుతూ... నాకు ప్రేమే రహస్య పదార్థం. చింగ్స్ భారత దేశం ఇంతవరకు చూడనిది చూడాలని కోరుకుంది. అందుకే నేను నా మొదటి ప్రకటనకు అవును అని చెప్పాను. రాణ్వీర్ ఉన్మాదం, బాబీ సర్ మ్యాజిక్, శ్రీలీల తాజాతనం మేము ఇదంతా చాలా హృదయపూర్వకంగా చేసాము. ఇప్పుడు ప్రేక్షకులు దానిని చూడాలి. కొత్త చింగ్స్ దేశి చైనీస్ ప్రకటన నిజంగానే ప్రకటన సినిమా మధ్య ఉన్న రేఖను తుడిచి పెట్టింది. ఇది 8 నిమిషాల గూస్‌బంప్ అనుభవం, డ్రామా, కామెడీ, యాక్షన్, సంగీతం, మసాలాతో నిండినది. ఈ ప్రకటన శ్రీలీలతో గ్లామర్ కోట్‌ను పెంచి, లార్డ్ బాబీతో వేడిని పెంచింది! యానిమల్, ది బాడ్స్ ఆఫ్ బాలీవుడ్‌లో బ్లాక్‌బస్టర్ కమ్ బ్యాక్‌ల తర్వాత, బాబీ డీఓల్ తన స్వాగ్‌ను మళ్లీ చింగ్స్ యూనివర్స్‌కు తీసుకువచ్చాడు. టాటా కన్స్యూమర్ ప్రాడకట్స్ అధ్యక్షురాలు దీపికా భాన్ మాట్లాడుతూ... చింగ్స్‌లో ప్రతి ప్రాజెక్ట్ ఒక బ్లాక్‌బస్టర్ అయి ఉండాలని మేము ఎల్లప్పుడూ నమ్ముతున్నాము. బోల్డ్ ఫ్లేవర్‌ఫుల్‌గా. రాణ్వీర్ చింగ్ యాక్షన్‌లో తిరిగి వచ్చాడు. ఉత్తేజం అందరి సమయంలో అత్యధికం. ఐదు చిత్రాల తర్వాత, అతని ఎనర్జీ ఇంకా ఇంటి పైకప్పును ఊపేస్తోంది. ఇది మా అతిపెద్ద, అతి బోల్డ్ దేశి చైనీస్ ప్రాజెక్ట్. మసాలా, డ్రామా, ప్యూర్ ఎంటర్‌టైన్‌మెంట్‌తో పేలుతోంది. ఇది ఖచ్చితంగా అగ్‌లగా దే!



## 'డ్యూడ్' సక్సెస్ మీట్



యూత్ సెన్సేషన్ ప్రదీప్ రంగనాథన్ లేటెస్ట్ దీపావళి బ్లాస్ట్ డ్యూడ్. ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ నిర్మించిన ఈ చిత్రంతో కీర్తిశ్వరన్ డైరెక్టర్‌గా పరిచయం అయ్యారు. మమిత బైజు నటించగా, శరత్ కుమార్ కీలక పాత్ర పోషించారు. అక్టోబర్ 17న విడుదలైన ఈ చిత్రం అద్భుతమైన రెస్పాన్స్‌తో బ్లాక్ బస్టర్ సక్సెస్ అందుకొని హౌస్ ఫుల్‌గా రన్ అవుతోంది. ఈ సందర్భంగా డ్యూడ సక్సెస్ మీట్ నిర్వహించారు.ఈ సందర్భంగా హీరో ప్రదీప్ రంగనాథన్ మాట్లాడుతూ డ్రాగన్ కంటే నాలుగైదు రెట్లు ఎక్కువ కలెక్షన్స్ డ్యూడ చేసిందని మా నిర్మాతలు చెప్తుంటే చాలా ఆనందంగా అనిపించింది. దీనికి కారణం మా నిర్మాతలు మైత్రి మూవీ మేకర్స్. తెలుగులో అద్భుతంగా రిలీజ్ చేశారు. తమిళనాడులో కూడా నా గత సినిమాలు కంటే ఎక్కువ రెస్పాన్స్ కలెక్షన్స్ 'డ్యూడ్' సినిమాకి వస్తున్నాయి. సినిమాని ఆడియన్స్ చాలా ఎంజాయ్ చేస్తున్నారు. థియేటర్స్ లో ప్రేక్షకుల ఆనందం చూస్తుంటే చాలా జాయ్ ఫుల్ గా ఉంది. అన్నారు. నిర్మాత నవీన్ యర్నేని మాట్లాడుతూ ఫస్ట్ డే వరల్డ్ 22 కోట్ల గ్రాస్ కలెక్ట్ చేసింది. అన్ని చోట్ల నుంచి అద్భుతమైన నెంబర్స్ వస్తున్నాయి. ఇది దివాళి బిగ్ విన్నర్. కీర్తి అద్భుతమైన కథ రాసుకొని అద్భుతంగా చేశాడు. అందరూ ఫ్యామిలీతో కలిసి థియేటర్స్‌లో సినిమా చూడండి. తప్పకుండా చాలా ఎంజాయ్ చేస్తారు.నిర్మాత వై రవిశంకర్ మాట్లాడుతూ. ప్రతి సీన్‌కి ఆడియన్స్ చాలా ఎంజాయ్ చేస్తున్నారు. జెన్జీకాన్సెప్ట్‌లో ఫ్యామిలీ ఎమోషన్స్ బ్లెండ చేసి ఒక కొత్త జోనర్ ఫీలింగ్ ని క్రియేట్ చేసింది. పెళ్లి సీన్, బూమ్ బూమ్ సాంగ్, హీరో క్యారెక్టర్, శరత్ కుమార్ కాక్టరైజేషన్, ఇంటర్వెల్, అద్భుతమైన సెకండ్ అన్నిటికీ ఆడియన్స్ హై ఫీల్ అవుతున్నారు. సినిమాలో 20 ఎక్స్ట్రార్డినరీ బ్లాక్స్ ఉన్నాయి. అని చెప్పారు. మైత్రి డిస్ట్రిబ్యూటర్ శశిధర్ రెడ్డి మాట్లాడుతూ. 'డ్యూడ్'కి అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. తెలుగులో పెద్ద బ్లాక్ బస్టర్ హిట్ అయింది. ప్రదీప్ ని తెలుగు ఆడియన్స్‌లో ఎంతగానో వోన్ చేసుకున్నారు. ఎగ్జిబిటర్స్ డిస్ట్రిబ్యూటర్స్ చాలా హ్యాపీగా ఉన్నారు. ఈ సినిమాకు చాలా పెద్ద రన్ ఉండబోతుంది. సెకండ్ షో నుంచి సినిమాకి రిపీట్ ఆడియన్స్ ఉన్నారు. అని తెలిపారు.

## 'డోంట్ ట్రబుల్ ది ట్రబుల్' షూటింగ్ ప్రారంభం



షోయింగ్ బిజినెస్ బ్యానర్ పై 'ప్రేమలు' చిత్రాన్ని డిస్ట్రిబ్యూట్ చేసి భారీ విజయాన్ని సాధించి అభిరుచి గల నిర్మాతగా ఎస్ఎస్ కార్తికేయ మంచి పేరు సంపాదించుకున్నారు. భారతదేశం గర్వించదగ్గ చిత్రమైన 'బాహుబలి' ఫ్రాంచైజీ ని నిర్మించిన అర్కా మీడియా వరక్స్, షోయింగ్ బిజినెస్ సంస్థలు కలిసి ప్రతిష్టాత్మక ప్రాజెక్టు 'డోంట్ ట్రబుల్ ది ట్రబుల్' తో నిర్మాణంలోకి వస్తున్నట్లు ప్రకటించారు. విలక్షణ నటుడు ఫాహద్ ఫాజిల్ ఈ చిత్రంలో ప్రధాన పాత్రను పోషిస్తున్నారు. 'డోంట్ ట్రబుల్ ది ట్రబుల్' అనే థ్రిల్లింగ్ ఫాంటసీ ఎంటర్‌టైనర్ మూవీతో నూతన దర్శకుడు శశాంక్ యేలేటి తెరపై తన సత్తాను చాటుకోబోతున్నారు. ప్యాషనేట్ ప్రొడ్యూసర్స్ శోభు యార్లగడ్డ, ప్రసాద్ దేవినేని ఈ క్రేజీ ప్రాజెక్ట్, కంటెంట్‌తో కూడిన చిత్రాన్ని నిర్మించడానికి ఎస్ఎస్ కార్తికేయతో చేతులు కలిపారు. సినిమా షూటింగ్‌ను ప్రారంభించారు. ఫాహద్ ఫాజిల్ షూటింగ్‌లో జాయిన్ అయ్యారు. ఈ ఫస్ట్ షెడ్యూల్ నవంబర్ 8 వరకు కొనసాగుతుందని, ఇందులోని ప్రధాన సన్నివేశాలను చిత్రీకరించనున్నామనీ మేకర్స్ తెలిపారు. ఈ మూవీని 2026 ద్వితీయార్థంలో గ్రాండ్ రిలీజ్ చేయడానికి టీమ్ ప్లాన్ చేస్తోంది. 'డోంట్ ట్రబుల్ ది ట్రబుల్' నుంచి గతంలో రిలీజ్ చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్ అందరి దృష్టిని ఆకర్షించింది. ఈ పోస్టర్‌లో మంత్రదండం, పిల్లాడు, ఫాహద్ లుక్ చూస్తుంటే ఫాంటసీ ఎంటర్‌టైనర్‌గా అందర్నీ ఆకట్టుకోనున్నట్టుగా అనిపిస్తుంది. ఈ చిత్రానికి కాల భైరవ సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రానికి దర్శకత్వం: శశాంక్ యేలేటి, నిర్మాతలు: శోభు యార్లగడ్డ, ప్రసాద్ దేవినేని, ఎస్ఎస్ కార్తికేయ, సంగీతం: కాల భైరవ.


ప్రజాపక్షం దినపత్రికకు 7వ వార్షికోత్సవ మరియు దీపావళి శుభాకాంక్షలు
శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు,
దీపావళి మరియు 'ప్రజాపక్షం' దినపత్రికకు 7వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
శేరిలింగంపల్లి సర్కిల్-20,
శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయం.


పోలీసు అమర వీరులకు జోహార్లు
I.P.S.
I.P.S.
I.P.S.
దేశ సమగ్రతకు సమాజ శ్రేయస్సుకు త్యాగాల బాటలో నడిచి
కార్యనిర్వహణలో అసువులు బాసిన పోలీస్ అమరవీరులకు జోహార్లు.
వనస్థలిపురం పోలీసులు & సిబ్బంది
కేతావత్ రమేష్ నాయక్
కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు
ఎల్‌బి నగర్ నియోజకవర్గం


ప్రజాపక్షం దినపత్రికకు
7వ వార్షికోత్సవ శుభాకాంక్షలు.
దీపావళి
శుభాకాంక్షలు..
బిజెపి జిల్లా కార్యదర్శి
బిజెపి మండల అధ్యక్షులు


పోలీస్ అమరవీరులకు జోహార్లు
విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీసులను
స్మరిస్తూ, అమరవీరులకు జోహార్లు
కుషాయిగూడ పోలీస్ స్టేషన్
అధికారులు, మరియు సిబ్బంది
HEALTH ADDA, HOSPITAL
ECIL 'X' ROAD, MEDCHAL DIST


ప్రజాపక్షం దినపత్రికకు 7వ వార్షికోత్సవ
మరియు దీపావళి శుభాకాంక్షలు
Happy Diwali
V.S. BOSE
President
HPCL కమిటీ సభ్యులు
HPCL CONTRACT WORKERS (AITUC)
CHARLAPALLY, MEDCHAL MALKAJGIRI DIST.


ప్రజాపక్షం వార్షికోత్సవం మరియు
దీపావళి శుభాకాంక్షలతో...
కోదాటి ప్రభాకర్ రావు
కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకులు
గోపాల్‌పూర్, ఎల్కతుర్తి, హనుమకొండ జిల్లా.


ప్రజాపక్షం వార్షికోత్సవం మరియు
దీపావళి శుభాకాంక్షలతో...
చల్ల రాజు
సబ్‌ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్, వెంకటాపూర్


పోలీసు అమరవీరులకు
నివాళులు
శ్రీ సునీల్ దత్ IPS గారు
పోలీస్ కమిషనర్, ఖమ్మంజిల్లా
21 అక్టోబర్
సంపెటి ఉపేందర్ గౌడ్ ఖమ్మం



పోలీసు అమరవీరులకు
నివాళులు
శ్రీ సునీల్ దత్ IPS గారు
పోలీస్ కమిషనర్, ఖమ్మంజిల్లా
21 అక్టోబర్
కొండాలి గోవిందరావు
కాంగ్రెస్ నాయకులు, నేలకొండపల్లి మం॥, ఖమ్మం జిల్లా.


ప్రజాపక్షం దినపత్రికకు 7వ వార్షికోత్సవ మరియు దీపావళి శుభాకాంక్షలు
Cell : 9908822844,8008887030
9346927338
శ్రీరామ హాస్పిటల్
సూపర్ బజార్ రోడ్, హుజూరాబాద్.
డా॥ శ్రీకర్ మోడెపు, M.D.
జనరల్ ఫిజిషియన్ & డయాబెటాలజిస్ట్
Regd. No. 02658
24 గం॥ల వైద్య సేవలు అందించబడును


పోలీసు అమర వీరులకు జోహార్లు
I.P.S.
I.P.S.
I.P.S.
దేశ సమగ్రతకు సమాజ శ్రేయస్సుకు త్యాగాల బాటలో నడిచి
కార్యనిర్వహణలో అసువులు బాసిన పోలీస్ అమరవీరులకు జోహార్లు.
వనస్థలిపురం పోలీసులు & సిబ్బంది
NEW PUNARJANMA
REHABILITATION CENTRE FOR
ALCOHOL ABUSE, DRUG ADDICTION
Sri Srinivasa Colony, Road No.9, Sahebnagar Kalan,
Vanasthalipuram, Hyderabd - 500 070
Cell: 9908290782, 9885691444, 8142470396.


పోలీసు అమర వీరులకు జోహార్లు
I.P.S.
I.P.S.
I.P.S.
దేశ సమగ్రతకు సమాజ శ్రేయస్సుకు త్యాగాల బాటలో నడిచి
కార్యనిర్వహణలో అసువులు బాసిన పోలీస్ అమరవీరులకు జోహార్లు.
వనస్థలిపురం పోలీసులు & సిబ్బంది
NEW JOURNEY
REHABILITATION CENTRE FOR
ALCOHOL ABUSE, DRUG ADDICTION
BN REDDY NAGAR, BABAIAH COMPLEX,
OPP. MORE SUPER MARKET.
Prop: Reddy Venkat Reddy - Cell: 9866617414


ప్రజాపక్షం
నిత్యం సరికొత్త వార్తలతో పేదల పక్షాన నిలుస్తున్న
ప్రజాపక్షం దిన పత్రికకు 7వ వార్షికోత్సవ మరియు
రాజన్న సిరిసిల్ల నియోజకవర్గ ప్రజలకు, నాయకులకు, అధికారులకు...
దీపావళి
శుభాకాంక్షలు
గుండారపు కృష్ణారెడ్డి
సింగిల్ విండో చైర్మన్ - ఎల్లారెడ్డిపేట, రాజన్న సిరిసిల్ల.


నిజాలను నిర్భయంగా రాస్తూ
అనతికాలంలోనే ప్రజా గొంతుకగా
అక్షరమే ఆయుధంగా వెలువడుతున్న
ప్రజాపక్షం దినపత్రికకు
7వ వార్షికోత్సవ,
దీపావళి శుభాకాంక్షలు
కోడెల మల్లేశం
రవీంద్రనగర్, విశ్వనాథ్‌పల్లి
బి.ఆర్.ఎస్. గ్రామ కమిటీ అధ్యక్షులు


ప్రజాపక్షం దినపత్రికకు 7వ వార్షికోత్సవ మరియు దీపావళి శుభాకాంక్షలు
ప్రో: గుండగాని సూర్యప్రకాశ్
శ్రీ మహాదేవ్
Ladies Corner & Gift Articles
1 గ్రామ్ గోల్డ్ జ్యూయలరీ
మెయిన్ రోడ్ తుంగతుర్తి


పోలీసు అమరవీరులకు జోహార్లు !
సమాజ సంక్షేమం కోసం ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం
విధి నిర్వహణలో ప్రాణాలకు పణంగా పెట్టి
అమరులైన పోలీస్ అమరవీరులకు జో హార్లు..
మేడిపల్లి పోలీస్ స్టేషన్ & సిబ్బంది రాచకొండ పోలీస్ కమిషనరేట్
PCR
Builders & Developers
Email: pcrbuilders.in@gmail.com
Ph: 70366 66566, 99080 40992
Office Address: 1-2-86, Street No. 2, Kakatiya Nagar,
Habsiguda, Hyderabad - 500013
PC REDDY
MANAGING PARTNER
BRS Party Senior Leader


పోలీసు అమరవీరులకు జోహార్లు !
సమాజ సంక్షేమం కోసం ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం
విధి నిర్వహణలో ప్రాణాలకు పణంగా పెట్టి
అమరులైన పోలీస్ అమరవీరులకు జో హార్లు..
మేడిపల్లి పోలీస్ స్టేషన్ & సిబ్బంది రాచకొండ పోలీస్ కమిషనరేట్
AAI BHAVANI JEWELLERS
916 BIS Halmark Gold, Silver
Ornaments, Pearls
Cell: 9052670102
RAJURAM CHOUDHARY
Proprietor
Jetta malaiah Complex, Sai Ram Colony, Uppal Depot, Hyd - 92


పోలీస్ అమరవీరులకు జోహార్లు
విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీసులను
స్మరిస్తూ, అమరవీరులకు జోహార్లు
కుషాయిగూడ పోలీస్ స్టేషన్
అధికారులు, మరియు సిబ్బంది
FURNITUR TOWN
KUSHAIGUDA, MEDCHAL DIST